02-01Pg1fB.qxd:02-01Pg1fB.qxd 01/01/01 8:48 AM Page 1


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-1-2025 గురువారం సంపుటి: 30 సంచిక: 335 పేజీలు: 12 వెల: 6.50



2-1pg2exHMNWJQE.qxd:2-1pg2exHMNWJQE.qxd 01/01/01 9:41 AM Page 1





ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహాకుంభ్ కోసం సాధువులు వస్తున్న దృశ్యం

# కొత్త యేడాది అంకితం

>> యోజన పథకాన్ని 69,515 కోట్లకు పెంచామని వివరించారు. ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీకి రూ.800 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. సాంకేతికతను ఉపయోగించి త్వరితగతిన రైతుల పంటలకు పంటబీమా చెల్లింపు విధానానికి ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ తోడ్పడనుందని కేంద్ర మంత్రి అశ్వినీవైష్ణవ్ సమగ్రంగా వివరించారు. కొత్తఏడాది ప్రారంభం అయిన తొలిరోజు భేటీ అయిన కేంద్రకేబినెట్‌ను రైతులకు అంకితం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజనకింద దేశవ్యాప్తంగా నాలుగు కోట్లమంది రైతులు లబ్ధిపొందుతున్నారని మంత్రి ఈసందర్భంగా గుర్తుచేసారు. అలాగే 50 కిలోల బస్తా డిఎపిని రూ.1350కే రైతులకు ప్రభుత్వం అందచేయ నున్నదని అన్నారు. ఈ డిఎపి ఎరువులపై అదనపు భారం కేంద్రమే భరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. డిఎపి ఎరువుల సబ్సిడీకి అదనంగా 3850 కోట్లు కేటాయించామన్నారు. ఇక పిఎం ఫసల్‌బీమాలో భారీ స్థాయిలో టెక్నాలజీ వినియోగానికి కూడా నిధులు కేటాయించింది. క్లెయిమ్ సెటిల్‌మెంట్ వివరాలకోసం కొత్త ఫండ్‌ను ఏర్పాటుచేసింది. ఫండ్‌ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ (ఫియట్)పేరిట రూ.824.77 కోట్లు కేటాయించింది. ఎస్‌టెక్, విండ్స్ పేరిట పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలకు, టెక్నాలజీ వినియోగంపైనా ఈనిధులు వెచ్చిస్తారు. ప్రస్తుతం ఎపి, అస్సాం, హర్యానా, ఉత్తరప్రదేశ్; ఎంపి, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఈ యెస్‌టెక్ వ్యవస్థను అమయలుచేస్తున్నాయి. ఇతర రాష్ట్రాలు కూడా ఈ టెక్నాలజీ వ్యవస్థనే అనుకరిస్తున్నాయి. యెస్‌టెక్, క్రాప్ కటింగ్‌ప్రయోగాలు సంబంధిత అంశాలను ఇపుడు క్రమేపీ తొలగిపోతాయి. యెస్‌టెక్ క్లెయిమ్ అంచనా, సెటిల్‌మెంట్‌లు 2023-24కు కూడా జరిగినట్లు కేంద్రం ప్రకటించింది. మధ్యప్రదేశ్ అయితే నూరుశాతం టెక్నాలజీ ఆధారిత దిగుబడులను రాబట్టింది.

# ఇక పిఎం కిసాన్ నిధి
## ఒక్కోరైతుకు రూ.10వేలు

**న్యూఢిల్లీ, జనవరి 1:** దేశవ్యాప్తంగా అమలుచేస్తున్నప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌యోజనకు కొత్తసంవత్సరంలో మోడీ మరికొన్ని జవసత్వాలు చేకూరుస్తున్నారు. పిఎం కిసాన్ సమ్మాన్ నిధికింద అన్నదాతలకు ఇప్పటివరకూ ఆరువేల రూపాయలు పెట్టుబడి సాయం అందిస్తున్నారు. రూ.2వేల చొప్పునమూడు విడతల్లో అందుతున్న ఈసాయం ఇకపై పదివేల రూపాయలు నేరుగా వారి ఖాతాల్లోనే జమచేయనున్నట్లు ప్రధానిమోడీ తన సోషల్‌మీడియా 'ఎక్స్'ఖాతాలో వివరించారు. రైతులను ఆదుకునేందుకు ఈ నిధిని పెంచామన్నారు. దీనివల్ల దేశంలో పదికోట్లమందికిపైగా సన్న, చిన్నకారు రైతులకు మేలు జరుగుతుంది. కొత్తసంవత్సరం ప్రారంభంలోప్రధాని స్వయంగా ఈ నిర్ణయాన్నిప్రకటించడంతో రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. రైతులకు పంటసాయం కింద విశిష్ట ప్రయోజనం అందిస్తున్న ఈపథకం కింద ఇప్పటివరకూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 18 వాయిదాలు చెల్లించింది. కొత్త సంవత్సరం ఫిబ్రవరిలో 19వ వాయిదా జమచేయాలని కూడా కేంద్రం కసరత్తులు ముమ్మరం చేసింది. అయితే ఈమొత్తం జమచేసేందుకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ త్వరలో ప్రవేశపెట్టే 2025-26 బడ్జెట్‌లోప్రకటించాల్సిన అవసరం ఉంది. ఈదిశగా బడ్జెట్‌లోకూడా ఈ పిఎం కిసాన్‌కు నిధులు కేటాయించేవిధంగా మోడీ సర్కారు ప్రయత్నాలుచేస్తున్నట్లు సమాచారం.

# ఫిల్మ్‌హబ్‌గా అమరావతి

>> ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా పనితీరు మార్చుకుని ముందుకెళ్లాలని సిఎం చంద్రబాబు సూచించారు. జగన్ నవరత్నాలు అంటూ ఇచ్చిన హామీల్లో సిపిఎస్ రద్దు, మద్యపాన నిషేధం, రూ.3వేల ఫించన్ అమలు చేయలేదని చంద్రబాబు మండిపడ్డారు. జగన్ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేదని కాని తాము 1వ తేదీనే ఇస్తున్నామని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీని అమలు చేస్తూనే జగన్ విధ్వాంసాన్ని సరిచేస్తూ, ఆర్థిక కష్టాలు అధిగమిస్తున్నామన్నారు. కీలక పదవులు కూడా జగన్ ఒకే సామాజికవర్గానికి ఇచ్చాడని విమర్శించారు. ఇప్పుడు రాష్ట్రం నుంచి ఉన్న కేంద్రమంత్రి ఒబిసి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు బిసి, సిఎస్, డిజిపి, టిటిడి ఇఒ ఇలా అన్ని కీలక పదవుల్లో బిసిలున్నారని వెల్లడించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు వచ్చినా బిసిలకే అగ్రతాంబూలం ఉంటోందని స్పష్టం చేశారు.

# ఆరు నెలల్లో ఏంచేసానంటే..

>> ల్యేగా పిఠాపురం సమగ్రాభివృద్ధి కోసం పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. అలాగే పిఠాపురం నియోజకవర్గ ప్రజల అవసరాన్ని గుర్తించి ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని.. అందుకు అవసరైన సిబ్బంది, మౌలిక సదుపాయాల కోసం రూ. 39.75 కోట్ల వ్యయానికి ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. అలాగే సామాన్యులకు అందుబాటులో ఉండేలా, శ్రీవారి ఆశీస్సులతో తక్కువ ఖర్చుతో పెళ్లిళ్లు జరిపించేందుకు వీలుగా రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో టిటిడి కళ్యాణ మండపం మంజూరు చేసినట్లు తెలిపారు. గొల్లప్రోలులో తాగునీటి సమస్య పరిష్కారం కోసం పైప్ లైన్, మోటార్ల మరమ్మత్తుల కోసం రూ. 72 లక్షల విలువైన పనులు చేపట్టామని.. విద్యార్థులకు చదువుతో పాటుగా, క్రీడలలో ఆసక్తి పెంచేందుకు నియోజకవర్గంలోని 32 పాఠశాలలకు క్రీడా సామాగ్రి కిట్లను సిఎస్ఆర్ నిధులతో అందించామన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేలా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కోసం సివిల్ అసిస్టెంట్ సర్జన్, మెడికల్ ఆఫీసర్, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఒక జనరల్ డ్యూటీ అటెండర్‌ను నియమించినట్లు వెల్లడించారు. అలాగే నూతన ఎక్స్‌రేయూనిట్ ఏర్పాటుచేశామని.. పిఠాపురం ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ కళాశాలలో ఆర్వో ప్లాంట్ మరమ్మత్తులు చేయించి తాగునీటి సౌకర్యం కల్పించినట్లు వివరించారు.ఇక ఎన్నో ఏళ్లుగా పెద్ద సమస్యగా మారిన గొల్లప్రోలు డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా.. డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేలా చర్యలు మొదలు పెట్టామని పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. గొల్లప్రోలు ప్రాథమికోన్నత పాఠశాల కోసం రూ. 4 లక్షల సిఎస్ఆర్ నిధులతో పైప్ లైన్ ద్వారా నూతన ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. గొల్లప్రోలు ఎంపిపి పాఠశాలలో 1.75 లక్షల సిఎస్ఆర్ నిధులతో పెండింగ్ పనులు పూర్తిచేశామని.. చేబ్రోలు సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో రూ. 2 లక్షల దిళీళి నిధులతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు పవన్ కల్యాణ్ వివరించారు.ప్రభుత్వ పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా గత ఆరున్నర నెలల కాలంలో జరిగిన కార్యక్రమాలు, అభివృద్ధి పనుల వివరాలు తెలియజేశానన్న డిప్యూటీ సిఎం.. భవిష్యత్తులో కూడా మీ ప్రేమ, మద్దతు ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు.

# మావోయిస్టు కీలక నేత తారక్క లొంగుబాటు

**గడ్చిరోలి(మహారాష్ట్ర), జనవరి 1:** మావోయిస్టు పార్టీకేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ భార్య విమలచంద్ర సిదాం అలియాస్ తారక్క మహారాష్ట్ర సిఎం ఎదుట బుధవారం లొంగిపోయింది. ప్రస్తుతం ఆమె మావోయిస్టుపార్టీ స్పెషల్‌జోనల్ కమిటీ సభ్యురాలిగా ఉన్నారు. పెదపల్లి జిల్లాకేంద్రానికి చెందిన మల్లోజుల కోటేశ్వరరావు,మల్లోజుల వేణుగోపాల్ అన్నదమ్ములు కాగా కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీ మావోయిస్టుపార్టీ సెంట్రల్‌కమిటీ సభ్యుడిగా పనిచేసారు. ఆయన పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు వదిలాడు. ప్రస్తుతం వేణుగోపాల్ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. తారక్క అలియాస్ విమల 1983లో పీపుల్స్‌వార్‌లోచేరారు. ప్రస్తుతం ఆమెపై నాలుగు రాష్ట్రాల్లో 170కి పైగా కేసులు నమోదయినట్లు పోలీసులు చెపుతున్నారు. రూ.కోటి వరకూ ఆమెపై రివార్డు కూడా ఉంది.

గడ్చిరోలిలో జరిగిన కార్యక్రమంలో తారక్క మరో 11 మంది మావోలతోకలిసి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ ఎదుట లొంగిపోయారు. రూ.1.03 కోట్ల రివార్డును సిఎం వారికి పంపిణీచేసారు. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన సి60 కమాండోలు అధికారులను కూడా సత్కరించారు. మావోయిస్టుల లొంగుబాటునేపథ్యంలో త్వరలోనే మహారాష్ట్ర నక్సల్స్‌నుంచి విముక్తిపొందుతుందని ఆశాభావం వ్యక్తంచేసారు.

గడ్చిరోలిజిల్లాలో మావోయిస్టుకార్యకలాపాలను పోలీసులు దాదాపుగా నిర్మూలించారన్నారు. ఉత్తర గడ్చిరోలి జిల్లాలో నక్సల్స్ కార్యకలాపాలను పోలీసులు మొత్తం కట్టడిచేసారని గడ్చిరోలి ప్రస్తుతం మావోయిస్టు కార్యకలాపాలకు దూరంగాఉందన్నారు. త్వరలోనే దక్షిణ గడ్చిరోలి నక్సల్స్‌నుంచి విముక్తి పొందుతుందన్నారు. రాజ్యాంగ సంస్థలద్వారానే తమకు న్యాయం జరుగుతుందని మావోయిస్టులు ఇపుడు విశ్వసిస్తున్నారని సీఎం ఫడ్నవిస్ అన్నారు.



బుధవారం వెంకటేశ్వరస్వామివారి చిత్రపటాన్ని సిఎం చంద్రబాబుకు వేదపండితులు అందిస్తున్న దృశ్యం

## నూతన సంవత్సరం సందర్భంగా సిఎం చంద్రబాబుకు
# టిటిడి వేదపండితులు ఆశీస్సులు

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరం సందర్భంగా టిటిడి అర్చకుల ఆశీర్వాదం పొందారు సీఎం చంద్రబాబు. సిఎం చంద్రబాబును ఉండవల్లిలోని ఆయన నివాసగృహానికి వెళ్లి టిటిడి వేదపండితులు వేదఆశీర్వచనం అందజేశారు.ఆయురారోగ్యాలతో సిఎం చంద్రబాబు కలకాలం ప్రజా సేవలో ముందుకు సాగాలని వేదపండితులు ఆయనకు ఆశీస్సులు అందించారు. రాష్ట్రం చంద్రబాబు పాలనలో సుభిక్షంగా ఉండాలని వారు ఆయనకు తమ ఆశీస్సుల సందర్భంలో ఆకాంక్షను వ్యక్తం చేసారు. అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేసారు.తిరుమల పవిత్రను కాపాడే రీతిలో ప్రభుత్వం టిటిడికి ప్రభుత్వానికి సహకరిస్తుందని చంద్రబాబు తెలిపారు.స్వామి దర్శనానికి,సేవకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగుకుండా చర్యలు తీసుకోవాలన్నారు.భక్తుల కోసం మరిన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ శ్యామలారావు పాల్గొన్నారు. సిఎం చంద్రబాబుకు టిటిడి క్యాలెండర్, డైరీ, శ్రీవారి చిత్రపటాన్ని టిటిడి ఇఒ అందజేశారు.

# నేటినుంచే 'ఫార్ముల' విచారణ
## తొలుత బిఎల్‌ఎన్ రెడ్డి, రేపు అర్వింద్ కుమార్ హాజరు, 7న ఇడి ఎదుటకు కెటిఆర్

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసు కేసుపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) గురువారం నుంచి విచారణ ప్రారంభించనుంది. మొదటి రోజు విచారణకు హెచ్ఎండిఎ విశ్రాంత అధికారి బిఎల్ఎన్ రెడ్డి హాజరుకానుండగా మూడవ తేదీ నాడు సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్ హాజరు కానున్నారు. ఈ నెల ఏడవ తేదీన మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత కెటిఆర్ హాజరవాల్సి వుంది. ఫార్ములా ఈ కార్ రేసులో 55 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులు ప్రైవేటు సంస్థకు బదిలీ అవడం, ఇందులో 45 కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీ రూపంలో వెళ్లడంతో దీనిపై ఎసిబి మొదట కేసు నమోదు చేయగా అనంతరం రంగంలో దిగిన ఈడీ అధికారులు ఇందులో మనీలాండరింగ్, ఫెమా సెక్షన్ల కింద నేరుగా కేసు నమోదు చేసి విచారణ చేబట్టింది.

రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫార్ములా ఈ కార్ రేసు కేసుపై ఓవైపు ఎసిబి విచారణ సాగుతుండగానే ఇడి దర్యాప్తు గురువారం నుంచి ప్రారంభం అవ నుండడంతో ఈ అంశం కొత్త మలుపులు తిరిగే వీలుంది. మొదట దీనిపై ఎసిబి అధికారులు కేసు నమోదు చేయడం తెలిసిందే. ఇందులో నిందితులుగా కెటిఆర్, అర్వి ంద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలను ఎసిబి చేర్చింది. వీరిపై అవి నీతి నిరోధక చట్టంలోని 13 (1) (ఎ), 13 (2), బిఎన్ఎస్ సెక్షన్ 409, 120 బి సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. ఇక ఈ కేసులో ఈ కేసులో నాటి మంత్రి కెటిఆర్‌పై ఎసిబి తీవ్రమైన అభియోగాలు మోపింది. కేబినెట్‌తో పాటు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా 55 కోట్ల రూపాయలను చెల్లించడం. ఇందులో 45 కోట్ల రూపాయలను విదేశీ సంస్థకు విదేశీ కరెన్సీ రూపంలో చెల్లించడం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని ఎసిబి అభియోగాలు మోపింది. దీనివల్ల హెచ్ఎండిఎకు మరో ఎనిమిది కోట్ల రూపాయలు నష్టంవాటిల్లిందని ఎసిబి వెల్లడించింది. ఈ కేసులో హెచ్ఎండిఎ నాటి బా స్‌గా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్, విశ్రాంత ఈఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డిలు రూల్ బుక్‌ను అమలు చేయకుండా కెటిఆర్ చెప్పినదానికి గుడ్డిగా సంతకం పెట్టారని ఎసిబి అభియోగాలు మోపింది. ఈ కేసులో ఫిర్యాదిదారుగా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ దానకిషోర్ వాంగ్మూలా న్ని నమోదు చేయడంతో పాటు దీనిపై అప్పట్లో జరిగిన లావాదేవీల రికార్డులను జప్తు చేశారు. ఓవైపు ఎసిబివిచారణ సాగుతుండగానే గత నెల 28వ తేదీన ఇడి రంగంలో దిగి కెటిఆర్. అర్వింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలకు నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని కోరడం సంచలనం రేపింది. దీనిపై విచారణకు దిగిన ఈడీ అధికారులు ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించిన కేసులో హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో గల ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు నుంచి బ్రిటన్‌లోని ప్రైవేటు సంస్థకు జరిగిన 45 కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ బదిలీ అడ్డగోలుగా జరిగిందని తేల్చారు. ఇదంతా మనీలాండరింగ్, ఫెమా ఉల్లంఘటన చట్టం కిందకు వస్తుందని ఈడీ ని ర్ధారించి దీనిపై కెటిఆర్, అర్వింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలకు నోటీసులు ఇచ్చింది. ఆర్‌బిఐ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన విదేశీ కరెన్సీ చెల్లింపులు కచ్చితంగా పిఎంఎల్ఎ ఫెమా ఉల్లంఘన కిందకు వస్తుందని ఇడి భావిస్తోంది.

## రాజధానికి గుర్తింపు

>> ఏపీ రాజధాని అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం ప్రస్తుతం రూ.30,000 కోట్లకు పైగా విలువైన పనుల కోసం టెండర్లు పిలిచే దిశగా చర్యలు తీసుకుంటోంది. రాజధాని నిర్మాణంలో అంతర్జాతీ సంస్థల భాగస్వామ్యాన్ని పెంచుతామని చంద్రబాబు స్పష్టం చేసారు. ఇక సాధారణ అంశాలపై ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ 2024 చరిత్ర తిరుగరాసిన సంవత్సరమన్నారు.

## సిఎం చంద్రబాబు భేటీ

>> రాష్ట్రంలో శాంతి భద్రతల అంశాన్ని వారు చర్చించినట్లు చెబుతున్నారు.పోలవరం ప్రాజెక్ట అంశంకూడా ఇరువురిమధ్య ప్రస్తావనకు వచ్చిందంటున్నారు.ప్రాజెక్టునిర్మాణానికి విడుదలైన నిధులు, అంచనా అంశాలు సిఎం వివరించారు.

# సామన్యునికే పెద్దపీట!

>>మదిలో ఉంది. ప్రతి భక్తుడు గోవిందుని దర్శనానంతరం తిరుగుప్రయాణంలో సంతోషంగా వెళ్లాలనే ఆకాంక్షతో అధికారులు కసరత్తు చేపట్టారు. రానున్న కొంతకాలంలో సాధారణ సర్వదర్శనమ్ భక్తులకేగాక టైమ్‌స్లాట్ సర్వదర్శనం భక్తులకు స్వామి దర్శనమ్ రెండుగంటల్లోపే చేయించాలని బలమైన నిర్ణయంతో ఉన్నారు. ఆలయంలోపల గంటకు సరాసరి 4,500మంది భక్తులకు ఆనందనిలయుడ్ని మహాలఘులో దర్శించుకునే వెసలుబాటు ఉంది.

**రెండుగంటల్లోపే స్వామి దర్శనమ్!:**

కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని క్షణకాలం దర్శనం కోసం దేశవిదేశాలనుండి రోజువారీగా తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపయింది.రోజూ లక్షమందివరకు భక్తులు వస్తున్నారు. వీరిలో దాదాపు 30వేలమందివరకు సాధారణ సర్వదర్శనమ్‌లోనే స్వామివారిని దర్శనం చేసుకొంటున్నారు.ఈ నేపథ్యంలో రోజువారీగా 80వేలమంది వరకు మాత్రమే భక్తులకు తిరుమలేశుని దర్శనమ్ చేయించే అవకాశం కలుగుతోంది. మిగిలిన మరో 30-40వేలమందిభక్తులు వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనో, ఆరుబయటే నిరీక్షణ తప్పడం లేదు. రెట్టింపవుతున్న భక్తులకు సకాలంలో ,తక్కువ సమయంలో ఆ దేవుని దర్శనమ్ చేయించాలనే మంచి ఆలోచనతో ఏఐ పనితీరు అమలుచేసే దిశగా అడుగులు వేస్తున్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లలోనికి అనుమతించిన భక్తులకు వీలైనంత వరకు 2-3గంటల్లోనే దర్శనమ్ ముగించేలా చూడటం ఇప్పుడు అధికారుల ముందున్న పెద్ద సవాల్. ఈనెలలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలు పూర్తయిన తరువాత ఏఐ పనితీరుపై వేగవంతం చేసి అమలుచేసేందుకు సంసిద్ధులవుతున్నారు.

# పేర్ని జయసుధ విచారణ

>> ట్టారు. ఆ క్రమంలో దస్త్రాల్లో ఉన్న బియ్యం బస్తాల నిల్వలకు.. గోడౌన్లలో ఉన్న సరకుకు భారీ తేడా ఉన్నట్లు గుర్తించారు. దాదాపు వేలాది బియ్యం బస్తాల తేడా ఉండడంతో... పేర్ని నాని సతీమణికి నోటీసులు జారీ చేశారు. వే బ్రిడ్జ్‌లో సమస్యలు ఉన్నాయని.. అందువల్ల ఈ తేడా అంటూ పేర్ని నాని పౌర సరఫరాల శాఖ అధికారులకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. మళ్లీ అంతలోనే రేషన్ బియ్యం ఎంత మాయం అయిందో అంతకు నగదు చెల్లించేందుకు పేర్ని నాని సతీమణి జయసుధ సుముఖత వ్యక్తం చేశారు. దీంతో రూ.1.70 కోట్ల నగదు డీడీని ప్రభుత్వానికి చెల్లించారు. ఇంకోవైపు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ రంగంలోకి దిగి... తనిఖీలు చేపట్టారు. దాంతో మరిన్ని బస్తాలు మాయమైనట్లు గుర్తించి... ఆ నగదు కూడా చెల్లించాలంటూ పేర్ని జయసుధకు నోటీసులు జారీ చేశారు.

ఇంతలో ఈ వ్యవహారంలో పేర్ని జయసుధ అరెస్ట్‌కు రంగం సిద్ధమైంది. దాంతో ఆమె జిల్లా కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఆమెకు ముందస్తు బెయిల్ మంజూరు చేసిందీ కోర్టు. అయితే పోలీస్ విచారణకు సహకరించాలంటూ కోర్టు ఆమెకు సూచించింది. ఈ నేపథ్యంలో ఈ కేసు విచారణకు తన న్యాయవాదులతో కలిసి పేర్ని జయసుధ పోలీస్ విచారణకు హాజరయ్యారు. బియ్యం మాయం కేసులో పలువురిని పోలీసులు విచారించారు.ప్రస్తుతానికి జమసుధ విచారణ పూర్తయిందని,ఆమెను మరో పర్యాయం విచారణకు పిలిపించే అవకాశ ఉందని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏసు బాబు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 02-01-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
తదియ రా.1.09
శ్రవణం రా.11.10
వర్జ్యం : రా.3.02-4.34
దు.ఉ.10.28-11.22, 2) మ.2.54-3.38
శుభసమయం : ఉ.8.30-9.15,
సా.2.50-3.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. అందరిలోనూ గుర్తింపు లభిస్తుంది.

**వృషభం:**చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడువుతారు. భూములు కొనుగోలు.

**మిథునం:** కార్యాలయంలో చికాకులు కొంతవరకు తొలగిపోతాయి. వస్తులాభం.

**కర్కాటకం :** రాజకీయ, కళారంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. వృత్తిలో అభివృద్ధి సాధిస్తారు.

**సింహం:** ప్రయాణ సమయాలలో వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహించండి.

**కన్య :** వృత్తి, వ్యాపార కార్యాలయాలలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటు చేసుకున్నా సర్దుబాటు చేసుకొంటాయి.

**తుల :** కట్టుదిట్టమైన ప్రణాళికలు ఉన్నప్పటికీ సాంకేతిక లోపాలు చోటు చేసుకుంటాయి.

**వృశ్చికం:** అవసరాలకు తగినంత ధనమును కలిగి ఉంటారు. ఇంటా బయటా మీదే పైచేయిగా వుంటుంది.

**ధనుస్సు:**కలిసి ఉంటే కలదు సుఖం అని భావిస్తారు. అందరిని కలుపుకుంటారు.

**మకరం:** సొదరీ సోదరీమణులకు మీ ఇంటిలో ఆతిథ్యమిచ్చి గౌరవిస్తారు. వస్తుసేకరణ.

**కుంభం:** స్త్రీ సంబంధమైన తగాదాలు ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వాహన యోగం,

**మీనం :** పిల్లల విషయంలో మీరు ఆశించిన శుభఫలితాలు కనబడతాయి.సన్నిహితుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND
Results of 01/01/2025
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 902921
2nd Prize Rs.7000/- 05593
3rd Prize Rs.3500/-
11493 37262 42560 46308 55828
57853 69235 76566 85809 97112
4th Prize Rs.200/-
0689 1451 4591 5114 6546
6782 7256 7278 7455 8021
5th Prize Rs.100/-
0057 0440 3241 5212 6806
6922 7317 7530 8406 8676
6th Prize Rs.50/-
0044 1291 3130 4975 6434 8378
0065 1443 3215 5156 6721 8498
0395 1549 3396 5292 6793 8716
0419 1834 3410 5322 6930 8916
0439 1889 3464 5443 6942 8936
0569 2107 3551 5686 7189 8956
0605 2166 3863 5711 7672 8991
0613 2199 3870 5734 7698 9131
0616 2483 4009 5839 7783 9184
0784 2508 4077 5984 7813 9278
0786 2550 4294 6014 7842 9441
0820 2567 4316 6054 7935 9557
0952 2596 4354 6146 8134 9634
1085 2790 4400 6170 8277 9777
1095 2866 4430 6174 8322 9940
1111 2925 4557 6212 8353
1266 2994 4571 6296 8363

SINGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 454665
2nd Prize Rs.7000/- 11011
3rd Prize Rs.3500/-
20976 30701 33517 37293 43950
44116 49946 57404 81256 96741
4th Prize Rs.200/-
0466 2637 2897 3810 4203
4447 5188 5684 7942 9638
5th Prize Rs.100/-
0024 0419 0744 0900 1391
2407 4898 7770 8918 9229
6th Prize Rs.50/-
0179 1810 3180 5575 7163 8945
0269 1842 3189 5806 7175 8965
0414 1865 3394 5834 7253 8979
0503 1875 3398 6024 7365 9014
0521 2073 3512 6072 7394 9228
0545 2256 3918 6316 7407 9504
0884 2280 4057 6335 7425 9536
0968 2386 4072 6503 7705 9557
0974 2470 4298 6504 7796 9564
1268 2528 4800 6716 7806 9607
1350 2556 4810 6746 7952 9625
1360 2590 5015 6753 8022 9643
1601 2669 5107 6893 8053 9647
1695 2747 5314 6927 8054 9848
1707 2843 5345 6940 8388 9960
1741 2928 5518 7084 8750
1751 2988 5525 7090 8794

ABBLE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 967383
2nd Prize Rs.7000/- 18357
3rd Prize Rs.3500/-
02487 25823 30917 50398 50787
61689 67729 75250 83187 98248
4th Prize Rs.200/-
0103 0728 0879 1060 1367
1683 2114 5186 6651 9677
5th Prize Rs.100/-
0174 0336 1700 2807 5037
6820 7405 7906 8156 9590
6th Prize Rs.50/-
0064 2353 3950 5875 6632 8866
0083 2554 4231 5952 6636 8914
0197 2696 4364 5997 6728 9044
0232 2698 4390 6018 7037 9052
0450 2732 4581 6024 7229 9082
0664 2854 4631 6055 7496 9097
0786 2959 4740 6083 7557 9106
0788 3080 5009 6170 7651 9317
0817 3240 5053 6354 7669 9384
0883 3332 5509 6384 7768 9481
1300 3362 5548 6388 7892 9674
1531 3427 5566 6430 8176 9703
1609 3437 5600 6505 8288 9720
1811 3554 5646 6533 8510 9741
1924 3566 5815 6546 8678 9913
2154 3583 5826 6562 8728
2182 3871 5841 6569 8736

NALLANERAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 124307
2nd Prize Rs.7000/- 49676
3rd Prize Rs.3500/-
01922 12911 15168 34227 39732
43781 44279 84624 87456 98858
4th Prize Rs.200/-
0689 1541 1933 3305 5002
6442 6581 6800 7985 8521
5th Prize Rs.100/-
0969 1548 2485 3589 4062
5737 7193 8871 9064 9629
6th Prize Rs.50/-
0098 1763 3300 5416 6630 8059
0139 1961 3323 5468 6646 8163
0189 1971 3386 5541 6735 8203
0195 1982 3398 5575 6773 8405
0260 2052 3494 5686 6916 8417
0406 2087 3570 5746 7126 8444
0550 2273 3637 5789 7144 8575
0620 2347 3744 5891 7245 8745
0761 2418 3751 5896 7448 8760
0879 2481 3870 5912 7502 8772
0958 2672 3953 6035 7661 8864
1002 2750 3997 6101 7682 9078
1019 2826 4022 6199 7827 9294
1047 2866 4398 6240 7829 9474
1642 2935 4614 6355 7871 9479
1710 3176 4618 6381 7952
1743 3269 5174 6557 7976

KUIL SERIES Dr No:27
1st Prize Rs.100000/- 847224
2nd Prize Rs.7000/- 10192
3rd Prize Rs.3500/-
11068 11204 22326 24001 39365
47903 59421 72049 80443 86741
4th Prize Rs.200/-
0287 0678 2679 3693 5161
5703 7047 8563 8753 9025
5th Prize Rs.100/-
0227 0677 1964 2574 3665
6187 6767 7990 8413 9391
6th Prize Rs.50/-
0075 1654 3111 4511 6459 8263
0100 1720 3177 4541 6514 8485
0375 1823 3196 4850 6795 8516
0475 1874 3225 4932 6824 8681
0505 1894 3226 4995 6846 8833
0788 1916 3258 5015 7003 8857
0872 2051 3452 5035 7090 8879
0889 2098 3469 5093 7181 9046
0951 2206 3550 5129 7314 9068
0954 2303 3659 5350 7475 9095
0987 2309 3806 5381 7524 9105
1027 2353 3839 5401 7633 9336
1086 2417 3860 5708 7673 9727
1463 2423 3894 5719 7863 9744
1493 2585 3958 5876 7920 9924
1555 2974 4338 6026 7933
1575 2978 4386 6183 8257

ROSA SERIES Dr No:27
1st Prize Rs.100000/- 433660
2nd Prize Rs.7000/- 15379
3rd Prize Rs.3500/-
31225 45483 46059 52682 54886
59265 76041 88654 97580 98438
4th Prize Rs.200/-
3784 5024 5214 5639 5928
6691 7431 7903 9264 9488
5th Prize Rs.100/-
0131 0205 1057 1571 4456
5941 6044 7595 8779 8886
6th Prize Rs.50/-
0055 2487 4052 5529 7193 8850
0160 2491 4053 5560 7247 8967
0495 2561 4130 5819 7425 9101
0611 2641 4194 5947 7606 9157
0663 2765 4436 5948 7743 9159
1111 2838 4455 6075 7806 9216
1161 2878 4643 6169 7892 9226
1267 2945 4677 6216 7900 9451
1302 2961 4720 6526 7981 9625
1311 3034 4741 6603 7995 9649
1747 3053 4799 6725 8109 9794
2124 3068 5124 6766 8114 9865
2129 3088 5281 6778 8266 9879
2244 3125 5318 6790 8614 9892
2295 3186 5397 6794 8721 9994
2406 3413 5455 6917 8818
2460 3719 5466 6994 8836

KUMARAN SERIES Dr No:27
1st Prize Rs.100000/- 624682
2nd Prize Rs.7000/- 44966
3rd Prize Rs.3500/-
05892 10961 26134 39735 46023
48184 57950 66027 70503 93859
4th Prize Rs.200/-
0331 0529 1246 1550 1551
1938 2413 3133 5045 5487
5th Prize Rs.100/-
1009 1984 2701 2865 3910
5072 6182 7491 8422 8881
6th Prize Rs.50/-
0037 2122 3727 4570 6581 8735
0098 2134 3780 4764 6792 8820
0109 2350 3790 4782 6805 8846
0163 2423 3802 4814 6930 8857
0405 2447 3808 4878 7180 9037
0440 2607 3844 4896 7278 9092
0521 2800 3862 4934 7307 9190
0613 2955 3868 5183 7587 9296
0734 2977 3967 5292 7634 9335
0790 2986 4013 5416 7759 9485
1108 2998 4086 5519 7771 9548
1120 3022 4148 5590 7866 9573
1430 3334 4209 5603 7926 9657
1514 3347 4236 5921 8349 9878
1526 3362 4295 5947 8426 9921
1693 3376 4342 6322 8539
1731 3669 4398 6532 8714

VISHNU SERIES Dr No:27
1st Prize Rs.100000/- 236378
2nd Prize Rs.7000/- 62308
3rd Prize Rs.3500/-
05900 22898 35267 52984 66302
68295 71879 81973 87675 90642
4th Prize Rs.200/-
0187 0705 2316 2351 4854
6250 6930 7681 9069 9249
5th Prize Rs.100/-
1308 3621 4347 4827 5256
5504 6569 9034 9315 9614
6th Prize Rs.50/-
0053 1300 2273 4584 6850 8257
0238 1346 2514 4967 6973 8380
0364 1395 2534 5035 6978 8502
0601 1466 2730 5071 7164 8523
0607 1519 3442 5097 7250 8627
0638 1665 3471 5175 7251 8893
0745 1666 3719 5467 7288 8951
0749 2017 3778 5522 7323 8952
0768 2060 3920 5578 7685 8965
0780 2068 4087 5677 7693 9044
0941 2093 4153 5771 7708 9346
1022 2110 4239 5839 7939 9589
1063 2118 4298 5948 7983 9740
1087 2137 4418 6366 8080 9770
1097 2138 4492 6632 8193 9927
1215 2182 4537 6636 8236
1273 2195 4571 6693 8239

DEAR SERIES Dr No:27
1st Prize Rs.100000/- 572487
2nd Prize Rs.7000/- 87334
3rd Prize Rs.3500/-
19153 19233 36972 53511 58679
60101 82744 87071 93040 97094
4th Prize Rs.200/-
0598 3371 4451 5190 5736
6377 6483 8092 8287 8551
5th Prize Rs.100/-
0791 1419 3198 4867 5362
6723 7936 8177 9263 9806
6th Prize Rs.50/-
0181 1874 3697 6254 7978 9105
0343 1917 3731 6525 8006 9150
0368 2005 3865 6607 8007 9220
0405 2113 4242 6627 8107 9374
0559 2176 4601 6705 8128 9450
0584 2284 4606 6830 8164 9521
0617 2369 4618 6895 8282 9571
0743 2445 4745 6919 8302 9578
0757 2526 4749 6964 8324 9592
0899 2617 4808 7073 8389 9614
1113 2661 5037 7180 8454 9761
1164 2683 5414 7490 8456 9798
1210 2737 5511 7505 8702 9874
1238 2791 5538 7734 8745 9962
1258 2916 5881 7735 8808 9970
1432 3455 5910 7752 9008
1807 3472 6104 7967 9058

THANGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 828922
2nd Prize Rs.7000/- 60163
3rd Prize Rs.3500/-
00695 01262 02936 29564 31586
57615 63642 66350 74414 95437
4th Prize Rs.200/-
0598 2107 3684 3824 3877
4775 5226 5595 7127 7998
5th Prize Rs.100/-
1678 1831 2223 2242 3767
3860 4053 5944 8541 9054
6th Prize Rs.50/-
0039 1317 2920 5301 7399 8836
0089 1334 2944 5311 7557 8837
0198 1411 2960 5362 7613 8867
0333 1433 3038 5554 7722 9002
0378 1484 3275 5669 7724 9106
0415 1807 3285 5684 7848 9136
0463 1834 3294 5860 8029 9164
0508 1890 3675 6006 8098 9340
0658 2250 4153 6209 8166 9401
0772 2284 4315 6586 8168 9524
0867 2288 4385 6588 8188 9568
0895 2334 4401 6672 8220 9603
0975 2347 4691 7062 8348 9807
1075 2594 4714 7084 8387 9919
1101 2638 4773 7274 8535 9975
1238 2793 4959 7312 8585
1316 2851 4983 7394 8800

SWARNALAXMI SERIES Dr No:27
1st Prize Rs.100000/- 859206
2nd Prize Rs.7000/- 94110
3rd Prize Rs.3500/-
15705 26478 37573 48814 59770
61385 61722 72998 83159 83794
4th Prize Rs.200/-
0187 0343 0390 1199 4277
4583 5488 6285 6430 6558
5th Prize Rs.100/-
0049 0165 1486 2147 2654
3828 4989 5727 7642 8692
6th Prize Rs.50/-
0007 2392 4173 5714 7551 9175
0189 2447 4288 5828 7587 9304
0656 2487 4289 5897 7626 9312
0672 2515 4328 6068 7656 9331
0803 2604 4342 6118 7832 9417
0809 3237 4424 6231 7883 9459
0856 3402 4545 6266 8017 9474
1026 3409 4622 6270 8027 9484
1113 3604 4858 6305 8115 9514
1210 3647 4898 6628 8186 9540
1222 3688 5014 6651 8295 9690
1497 3747 5054 7052 8553 9745
1514 3787 5357 7071 8656 9757
1719 3795 5495 7113 8721 9780
1746 4022 5588 7166 8915 9914
2113 4044 5621 7174 9012
2314 4172 5700 7376 9023

LION SERIES Dr No:27
1st Prize Rs.100000/- 836264
2nd Prize Rs.7000/- 69486
3rd Prize Rs.3500/-
14436 25520 36738 47400 58702
69854 71401 71975 82832 93551
4th Prize Rs.200/-
0234 1161 1903 3518 4241
4769 6214 8250 8880 9940
5th Prize Rs.100/-
0376 0659 1717 3556 5476
5994 6523 8057 9864 9891
6th Prize Rs.50/-
0073 2011 4585 6484 7459 8805
0198 2208 5093 6526 7463 8883
0219 2427 5242 6564 7622 8983
0224 2499 5382 6614 7669 9024
0326 2664 5669 6629 7789 9038
0353 2736 5677 6660 7854 9124
0791 2838 5746 6933 7886 9175
0846 2877 5864 6989 7934 9208
1030 3227 6197 7062 8122 9277
1289 3301 6243 7086 8148 9297
1318 3415 6365 7188 8220 9308
1418 3599 6369 7200 8301 9550
1423 3690 6427 7233 8361 9562
1676 3918 6431 7408 8385 9683
1687 4272 6460 7417 8387 9926
1795 4331 6465 7438 8605
1976 4335 6475 7445 8715

మాయాలోకం గత సొరంగ్రాజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-1-2025 గురువారం సంపుటి: 30 సంచిక: 335 పేజీలు: 12 వెల: 6.50

అతిపెద్ద సోలార్ వాల్ నిర్మిస్తున్న చైనా

సైబర్ నేరాలకు అడ్డాగా మారిన వాట్సప్

11



## రైతు సంక్షేమానికే కొత్త యేడాది అంకితం

**ఫసల్ బీమా యోజనకు కేటాయింపులు పెంపు**

**విండ్స్, ఎస్‌టెక్ వ్యవస్థల్లో ఈశాన్యానికి ప్రాధాన్యం**

**కేంద్ర కేబినెట్ నిర్ణయాలు**

**న్యూఢిల్లీ, జనవరి 1:** కొత్తఏడాది ప్రారంభంనుంచే రైతుల సంక్షేమం కోసంఎన్డీయే సర్కారు కొత్త నిర్ణయాలు ప్రకటించింది. ఓపక్క ఢిల్లీ-పంజాబ్ సరిహద్దుల్లో రైతు జగ్‌జీత్‌సింగ్ ధల్లేవాల్ నిరవధిక దీక్ష చేస్తున్న సమయంలో కేంద్ర కేబినెట్ నిర్ణయాలు రైతాంగానికి ఊరటనిచ్చేవిగానే ఉన్నాయని నాయకులు పేర్కొంటున్నారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కేబినెట్ వివరాలను బుధవారం మీడియాకు వివరించారు. దేశవ్యాప్తంగా రైతులకోసం చేపట్టిన ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేబినెట్ తీర్మానించింది. ప్రధాని ఫసల్‌బీమా >>2

# ఫిల్మ్‌హబ్‌గా అమరావతి

**గత 6 నెలల్లో 4 లక్షల కోట్ల పెట్టుబడులురాక**

**పోలవరంతో పాటు మరిన్ని భారీ ప్రాజెక్టులు**

**6 హామీల అమలులో సక్సెస్‌ఫుల్: సిఎం చంద్రబాబు**



**విజయవాడ, జనవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఫిల్మ్‌హబ్‌గా మారుతుందని,ఇందుకు అడుగులు ముందుకు పడుతున్నాయని సిఎం చంద్రబాబు తెలిపారు.తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సిఎం చంద్రబాబు వివిధ అంశాలపై మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిన అవకాశాల వల్లే సినిమాలకు ఇప్పుడు హైదరాబాద్ హబ్‌గా మారిందని ఇప్పుడు సినిమాలకు ఓవర్సీస్ మార్కెట్ బాగా పెరిగిందని అన్నారు. అమరావతి నిర్మాణం పూర్తైతే సినిమాలన్నీ ఇక ఎపిలోనేనని అన్నారు. అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుందని వెల్లడించారు. అమరావతి నగరం భవిష్యత్తులో ఎంతో అభివృద్ధి చెందే నగరమని స్పష్టం చేశారు.

రాష్ట్రాన్ని కోలుకునేలా చేయటంతో పాటు సూపర్ 6 హామీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజల ఆకాంక్షలు కూడా పెరిగాయన్న చంద్రబాబు అన్ని రాత్రికి రాత్రే జరిగిపోవాలి అంటే సాధ్యం కాదు అనేది అందరూ గ్రహించాలన్నారు. ఆర్థిక పరిస్థితిని గాడిని పెట్టి అందరి సమస్యలూ పరిష్కరించాల్సిన బాధ్యత తనపై ఉందని తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు అన్నీ అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. పార్టీ ఎమ్మెల్యేలపై ఫిర్యాదులు వస్తే వారికి సామాజిక బాధ్యతను గుర్తు చేస్తూ, ప్రజలకు జవాబుదారీలా ఉండేలా కంట్రోల్ చేస్తున్నానని సిఎం వెల్లడించారు.

సామాజిక మాధ్యమాల్లో ఎవ్వరూ తప్పుడు పోస్టులు పెట్టకుండా చాలావరకూ నియంత్రించగలిగామని చెప్పారు. ఇంకా సమీక్షించుకుని ప్రజలకు ఏది మేలో అదే చేస్తామని స్పష్టం చేశారు. కొన్ని అంశాల్లో శ్రేణుల అభిప్రాయాలు, తన అభిప్రాయాలకు తేడా ఉంటోందని అన్నారు. సమాజానికి హానికరమైన వారిని మాత్రం వదిలేది లేదని తేల్చిచెప్పారు. సూపర్ 6 హామీలు నెరవేర్చేందుకు కృషి: అమరావతి, పోలవరంతో పాటు అనేక వ్యవస్థలను జగన్ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు గత 6 నెలలుగా శ్రమిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల్లో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని సిఎం వెల్లడించారు. జగన్ ఉండి ఉంటే పారిశ్రామికవేత్తలు మళ్లీ రాష్ట్రం వైపు చూసేవారా అని ప్రశ్నించారు. జగన్ అసలు నైజం గ్రహించి ఆ పార్టీ నేతలు వైఎస్సార్సీపీని వీడుతున్నారని అన్నారు. నేతల చేరికల విషయంలో కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయన్న ఆయన నేతలు చేరికలపై కూటమి పార్టీలు మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

తెలుగుదేశం పార్టీ త్వరలోనే కోటి సభ్యత్వాలను నమోదు చేసుకుంటుందని సిఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆలోచనలు, అవసరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అందుకనుగుణంగా పరిపాలనా విధానాలను మార్చుకుంటున్నామని తెలిపారు. అధికారులు కూడా >>2

# అంతర్జాతీయ స్థాయిలో రాజధానికి గుర్తింపు

**హ్యాపీనెస్ట్ నిర్మాణం కోసం రూ. 818 కోట్లు**

**అమరావతికి రూ. 60 వేల కోట్లు వ్యయం**

**చరిత్ర తిరగరాసిన సంవత్సరం 2024: సిఎం చంద్రబాబు**

**విజయవాడ,జనవరి1, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం ఈ ఏడాది జనవరిని ప్రామాణికంగా తీసుకుని రాజధాని అభివృద్ధి చర్యలు చేపట్టిందని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.రాజధాని నిర్మాణం విషయంలో ఇప్పటికే నిర్ణయించిన ప్రణాళికా వ్యయానికి అనుగుణంగా నిర్మాణాలు సాగుతాయన్నారు. ఒక రికార్డు సమయంలో చరిత్రలో చిరస్థాయిగా నిలిచే రాజధాని నిర్మాణం ఉంటుందని ఆయన మీడియాతో స్పష్టం చేసారు. కొత్త ఏడాది ఆరంభం రోజున రాజధాని నిర్మాణాన్ని వేగవంతం చేసే దిశలో చర్యలు చేపట్టామన్నారు.అమరావతిని కేవలం రాష్ట్ర రాజధానిగా కాకుండా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే నగరంగా అభివృద్ధి చేయాలని సంకల్పించినట్లు వివరించారు.

నూతన సంవత్సర రిజల్యూషన్‌గా భావిస్తూ ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధుల సహకారంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు సంబంధించిన ఈటెండర్ల ప్రక్రియను ప్రారంభించింది. సిఆర్‌డిఎ ఈ మేరకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. హ్యాపీ నెస్ట్ నిర్మాణం కోసం ఇప్పటికే సిఆర్‌డిఎ రూ.818 కోట్ల అంచనా వ్యయంతో గత ఏడాది డిసెంబరు నెలలో టెండర్లు పిలిచింది. సీఆర్డీఏ చేపట్టనున్న ఈ గృహనిర్మాణ ప్రాజెక్టులో జీ+18 విధానంలో 12 టవర్లు నిర్మిస్తారు. మొత్తం 1,200 ఫ్లాట్లు ఉంటాయి. మొత్తం నిర్మాణ ప్రాంతం 20,89,260 స్క్వేర్ ఫీట్. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు నిర్మాణాన్ని నేలపాడు 2018లో ప్రారంభించాలని ప్రకటించగా, చాలా మంది ఆ ఫ్లాట్ల కోసం బుకింగ్ కూడా చేసుకున్నారు. ఇంకా పలు ఫ్లాట్లు అమ్మకానికి అందుబాటులో ఉన్నట్టు తాజాగా ప్రకటించింది. రీసెంట్‌గా ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు.. ప్రధాని మోదీతో చర్చించిన మేజర్ టాపిక్స్‌లో అమరావతి కూడా ఒకటి. తాజాగా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు సంబంధించిన ఈటెండర్ల ప్రక్రియను ప్రారంభించింది. ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు మొత్తం రూ.1,206 కోట్లు వ్యయంతో ప్రధాన మోలిక సదుపాయాల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించారు.

జోన్ 5బీ పరిధిలో రూ. 603 కోట్లతో రహదారులు, డ్రెయిన్లు, మంచినీటి సరఫరా, సీవరేజీ వ్యవస్థ, డక్ట్స్, ప్లాంటేషన్ పనులు చేపడతారు. వరదనీటి నిర్వహణ కోసం రూ. 1,585.96 కోట్లు కేటాయించగా వీటికి రెండు మూడు రోజుల్లో టెండర్లను పిలవాలని భావిస్తున్నారు. ఈ మేరకు ట్రంక్ ఇంఫ్రాస్ట్రక్చర్ పనులకు ఈ టెండర్లను ఇప్పటికే సిఆర్‌డిఎ తాజాగా ఆహ్వానించింది. ఈ నెల 21వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు టెండర్ల సమర్పణకు గడువుగా విధించింది. అలాగే జనవరి చివరి వరకు మరిన్ని టెండర్లు పిలిచే అవకాశం ఉంది. 2027 డిసెంబర్ నాటికి >>2

# నేడు కేబినెట్ భేటీ

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** జనవరి 2వ తేదీన సిఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. అమరావతిలోని సచివాలయంలో మంత్రివర్గం భేటీ కానుంది. ఈ సమావేశంలో పలు విషయాలపై కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. ప్రభుత్వ ప్రాధామ్యాలైన పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణంతోపాటుగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి కూడా చర్చించనున్నట్లు సమాచారం.

ఎపిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేసేందుకు ఎపి ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించింది. ఎపి రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో హోంమంత్రి వంగలపూడి అనిత, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సభ్యులుగా కేబినెట్ సబ్ కమిటీని నియమించారు. ఈ మంత్రివర్గఉప సంఘం.. ఉచిత బస్సు ప్రయాణం అమలుచేస్తున్న రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేయనుంది. ప్రస్తుతం ఢిల్లీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తున్నారు.

# గత ఆరు నెలల్లో ఏంచేసానంటే..


**జాబితా విడుదల చేసిన డి.సిఎం పవన్**

**ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందిస్తున్నాం**



**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఆరున్నర నెలలు గడిచిపోయింది. ఈ నేపథ్యంలో ఈ ఆరున్నర నెలల కాలంలో తాను ఏం చేశాననే వివరాలను ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. పిఠాపురం ఎమ్మెల్యేగా ఈ ఆరున్నర నెలల్లో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను నూతన సంవత్సరం సందర్భంగా పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పంచుకున్నారు. భవిష్యత్తులోనూ మీ ప్రేమ, అభిమానాలను ఇలాగే అందించాలని కోరారు. సమగ్ర అభివృద్ధి నివేదిక 2024 పేరుతో పవన్ కల్యాణ్ ఈ నివేదిక విడుదల చేశారు.

నూతన సంవత్సరం సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఆరున్నర నెలల కాలంలో పిఠాపురం ఎమ్మెల్యేగా తాను నియోజకవర్గ అభివృద్ధికి ఏమేం చేశాననే వివరాలను పవన్ కల్యాణ్ వెల్లడించారు. సమగ్ర అభివృద్ధి నివేదిక 2024 పేరుతో.. ఈ ఆరున్నర నెలల కాలంలో పిఠాపురం ఎమ్మెల్యేగా, ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రిగా చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను పవన్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. పిఠాపురం ఎమ్మె >>2



బుధవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సిఎం చంద్రబాబు భేటీ అయిన దృశ్యం

# గవర్నర్ నజీర్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**కొత్త సంవత్సరంలో ప్రభుత్వం చేపట్టే అంశాలపై చర్చించిన సిఎం**

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలుసుకున్నారు. ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రాజ్ భవన్‌లో గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌తో సిఎం చంద్రబాబు మర్యాదపూర్వంకంగా భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి, గవర్నర్ పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్త ఏడాది ప్రభుత్వ లక్ష్యాలపై సిఎం చంద్రబాబు, గవర్నర్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. విజయవాడ కనక దుర్గమ్మ దర్శనం అనంతరం చంద్రబాబు రాజ్ భవన్‌కు చేరుకున్నారు. ఆయనకు గవర్నర్ కార్యాలయంలో సాదర స్వాగతం లభించింది.గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను చంద్రబాబు ఘనంగా సత్కరించారు.వీరిద్దరి నడుమ ఈ ఏడాది ప్రభుత్వం చేపట్టనున్న పలు అంశాలు చర్చకు వచ్చాయంటున్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్,పీ-4పథకాలు,వివిధ పాలసీలు, అమరావతిలో ఆరంభం అవుతున్న భవన నిర్మాణ పనులు, ఇతర అంశాలపై వారి నడుమ ప్రస్తావనకు వచ్చినట్లు చెబుతున్నారు. >>2

# కొండపై సామాన్యునికే పెద్దపీట!

**కొత్త సంవత్సరం తొలి రోజున తేలికగా దర్శనం లభించేలా ఏర్పాట్లు**

**ఇక రెండు గంటల్లోనే స్వామి దర్శనం జరిగేలా చర్యలు తీసుకొంటామన్న ఇఒ**

**తిరుమల, జనవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆంగ్ల సంవత్సరం ఆరంభంలోనే (జనవరి1) తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనాలు సామాన్యభక్తులకే అధిక సమయం కేటాయించడం విశేషం. ఎక్కడా ఎలాంటి హడావిడి లేకుండా....ప్రముఖులు వచ్చినా సాధారణ రోజుల్లాగే విఐపి బ్రేక్ దర్శనాలు కల్పించడం నూతన ఆంగ్ల సంవత్సరం టిటిడి అధికారులు సామాన్యభక్తుడికే అధిక ప్రాధాన్యతనిచ్చారు. ప్రతి ఏడాది డిసెంబరు 31 అర్ధరాత్రి దాటిన తరువాత జనవరి 1వతేదీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి రాజ్యాంగపరిధిలోని వివిధ హోదాల్లో ఉన్నటువంటి ప్రముఖులు తిరుమలకు క్యూకడతారు. వీరికి దర్శన ఏర్పాట్లు,వసతి సౌకర్యం కల్పించడం తలకు మించిన భారంగా మారేది. అలాంటిది ఈ ఏడాది నూతన ఆంగ్ల సంవత్సరం ఆరంభంరోజే సామాన్యభక్తుల దర్శనాలకే టిటిడి ప్రాధాన్యత కల్పించడం జరిగింది. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు సూచనలతో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి బుధవారం ఉదయం తిరుమలలో భక్తుల దర్శనాలను స్వయంగా పర్యవేక్షించారు. ఎక్కడా ఇబ్బందులు కలగ కుండా చూశారు. ఇప్పటికే తిరుమలకు చేరుకున్న భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించకుండా ఉండేందుకు రెండు గంటల్లోనే శ్రీవేంకటేశ్వరస్వామిని సామాన్యభక్తులు దర్శించుకునే రోజులు దగ్గరలోనే రానున్నాయి. ఇందుకు కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ)ఉపయోగాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. వీరిలో 80వేలమందికి మాత్రమే మహాలఘులో దేవుని దర్శనం చేయించగలుగుతున్నారు. ఈ సంఖ్యను నూతన సంవత్సరంలో రోజుకు లక్షమంది వరకు శ్రీవారి దర్శనం చేయించాలనే లక్ష్యంతో టిటిడి అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. భారీగా భక్తులు కొండకు చేరుకున్నా వెలుపల క్యూలైన్లలోనేగాక వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనూ గంటల తరబడి వేచివుండాల్సిన అవసరాన్ని బాగా కుదించేపనిలో ప్రస్తుత టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి పట్టుసాధించారు. ఇప్పటికే తిరుమలలో ఏఐ పనితీరుపై పలు సంస్థలు ప్రయోగాత్మక వివరణ ఇచ్చారు. వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లను, క్యూలైన్లను పలు దఫాలుగా అదనపు ఇఒ చౌదరి స్వయంగా తనిఖీ చేశారు.



60 వేల మంది భక్తులుదాటితే క్యూలైన్లు చాంతాండంత దూరం వ్యాపించడం, సర్వదర్శనానికి రద్దీరోజుల్లో 24గంటల నుండి 30 గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితులు వున్నాయి. వీటన్నిటినీ అధిగమించేందుకు ఏఐ పనితీరు ఉపయోగించుకోవాలనేది ఆలోచనతో ఉన్నారు. ఏడుకొండలస్వామి క్షణకాల దర్శనమ్ సామాన్యభక్తుడికి ఇబ్బంది లేకుండా చూడాలనే తపన పాలకమండలి ఛైర్మన్‌తో బాటు టిటిడి ఇఒ,అదనపు ఇఒల >>2

# మావోయిస్టు నేత తారక్క లొంగుబాటు

2లో



పేర్ని నాని సతీమణి జయసుధను పోలీసులు విచారిస్తున్న దృశ్యం

# పేర్ని నాని భార్య జయసుధ విచారణ

**రేషన్ బియ్యం మాయం కేసు**

**విజయవాడ, జనవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి పేర్ని జయసుధను పోలీసులు విచారించారు. ఈ విచారణలో భాగంగా బుధవారం మధ్యాహ్నం బందరు తాలుకా పోలీస్ స్టేషన్‌కు పేర్ని జయసుధ వచ్చారు. తన న్యాయవాదులతో కలసి విచారణకు వచ్చిన పేర్ని జయసుధను రాబర్ట్‌సన్ పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏసు బాబు విచారించారు. రేషన్ బియ్యం మాయం అంశంపై పేర్ని జయసుధ నుంచి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. రేషన్ బియ్యం మాయం కేసులో ఏ1గా పేర్ని జయసుధ ఉన్న సంగతి అందరికి తెలిసిందే.

బందరు మండలం పొట్లపాలెంలో పేర్ని నాని తనభార్య పేరిట గోడౌన్లునిర్మించారు. అందులో రేషన్ బియ్యం బఫర్ నిల్వాలను ఉంచారు. అయితే ఇటీవల వార్షిక తనిఖీల్లో భాగంగా సదరు గోడౌన్లలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారి కోటిరెడ్డి సోదాలు చేప >>2

వార్త

> రాపిడిలేనిదే రత్నం ప్రకాశించదు.
> అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు ఏ నాటికీ
> పరిపూర్ణత పొందలేడు.
>
> న-చార్లెస్ డీగాల్

# అంతుచిక్కని 'అదృశ్యా'లు!

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల సంఖ్య సర్వత్రాఆందోళనకు గురి చేస్తున్నది. ఈకేసుల దర్యాప్తుల్లో అధికారులుఅంతగా శ్రద్ధచూపడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదృశ్యమవుతున్నవారిలో అధికశాతం పిల్లలు, మహిళలుండడం ఆందోళన కలిగించేఅంశం. మహిళలను పూజ్య భావంతో చూసి గౌరవించే భారతావనిలో గతపదమూడేళ్లలో పదిలక్షల అరవైవేలమంది మహిళలు, బాలికలు అదృశ్యమయ్యారని ఇటీవల రాజ్యసభలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి వివరించారు. ఒక గౌరవ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయాలు వెల్లడించారు. జాతీయ నేర రికార్డుల బ్యూరో గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా గతమూడేళ్లలో రెండు లక్షల ఇరవై ఒక్క వేలమంది బాలికలు అదృశ్యమైనట్లు వివరించారు. తెలంగాణలో 2019-21 మధ్య ముప్పై నాలుగు వేల నాలుగువందల తొంభై మంది మహిళలు, ఎనిమిదివేల మంది బాలికలు అదృశ్యమయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఇరవైరెండువేల రెండువందల డెబ్బైరెండుమందిమహిళలు, ఏడువేల తొమ్మిదివందల మంది బాలికలు మిసయ్యారు. అంతేకాదు యేడాదియేడాదికి ఈఅదృశ్యాలు పెరుగుతున్నట్లు అధికార రికార్డులే చెబుతున్నాయి. వీటిని నిరోధించేందుకు ప్రభుత్వపరంగా ఎన్నిచర్యలు తీసుకుంటున్నా,ఎంత మంది అధికారులను నియమించినా ఆశించిన లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. మొన్న విశాఖపట్నంలో పన్నెండు మంది బాలికలను తరలిస్తున్న ఒక అంతరాష్ట్ర ముఠాను పోలీసులు పట్టుకొని వారి చెరనుంచి వారినివిడిపించారు. అయితే ఇంకెందరో వారివలలో చిక్కుకొని దుర్భర జీవితం గడుపుతున్నట్లు పోలీసులకు సమాచారం అంది ఆ కోణంలో దర్యాప్తునకు ముందుకు అడుగులు వేస్తున్నారు. అయితే రాజ్యసభలో వివరించిన వివరాలను విభేదిస్తూ ఆంధ్రప్రదేశ్ పోలీసు ఉన్నతాధికారి కొంతమేరకు వివరణ ఇచ్చారు. అదృశ్యమైనవారిలో అధికశాతం తిరిగి వస్తున్నారని, వారు అలా తిరిగివచ్చిన అంశాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయకపోవడం వల్లనే రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య అంతగా పెరుగుతున్నదని వివరించారు. ఆ అంకెలు అంత వాస్తవం కాకపోయినా ఈ మిస్సింగ్‌ల సంఖ్య యేడాదియేడాదికి పెరిగిపోతున్నదనేది కాదనలేనివాస్తవం. అందుకు రకరకాల కారణాలుండవచ్చు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితులను అర్థంచేసుకున్న దేశంలోని అనేక కోర్టులు సంబంధిత అధికారులకు నోటీసులిచ్చిన సంఘటనలు కూడా ఉన్నాయి. భారత్‌లో ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక చిన్నారి తప్పిపోతున్నట్లు అనధికార అంచనా. దేశ వ్యాప్తంగా యేటా సగటున అరవైవేల మందికి పైగా చిన్నారులు తప్పిపోతున్నారు. వారిలో నలభైశాతానికి సంబంధించి ఆచూకి కనుక్కోలేని పరిస్థితి. అన్నింటి కంటే మించి అదృశ్యమవుతున్నవారిలో దాదాపు డెబ్బై శాతం బాలికలే ఉంటున్నారు. బీహార్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఇలాంటి మిస్సింగ్‌లు పెరిగిపోతున్నాయి. బీహార్‌లో తప్పిపోతున్న పిల్లల సంఖ్యగత ఐదేళ్లలో రెండువందల శాతానికి పెరిగిందని గణాంకాలుచెబుతున్నాయి.మరోవైపు ఎక్కువమందిబాలలు అదృశ్య మవుతున్న రాష్ట్రాల జాబితాలో తెలంగాణ ఏడో స్థానంలో ఉంటే ఆంధ్రప్రదేశ్ పన్నెండో స్థానంలోఉంది. అదృశ్యమైన వారికోసం ఆ కుటుంబ సభ్యులు యేళ్ల తరబడి కండ్లలో ఒత్తులుపెట్టుకొని చూస్తున్నారు. అనారోగ్యంతోనో ప్రమాదంలోనో ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కాలం గడిచేకొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర ఒత్తిడిలతో క్రమేపీ ఆ బాధను కొంతవరకు మరిచిపోతారు. పూర్తిగా ఆ వ్యక్తిలేనిలోటును మరిచిపోతారని చెప్పలేం కానీ, మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటారు. కానీ ఎవరైనాపిల్లలు కానీ,పెద్దలుకానీ అదృశ్యమైతే నెలలతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో బతికి ఉన్నారో తెలియదు. బతికిఉంటేఎలాంటి కష్టాలు అనుభ విస్తున్నారో, తిరిగి వస్తారో రారో తదితర ఆలోచనాల్లో ఆ కుటుంబం అనుభవించే మానసికక్షోభ వర్ణనాతీతం.తెలుగు రాష్ట్రాల్లోకూడా ఎందరో పిల్లలేకాదు పెద్దలు కూడా అదృశ్యమై దశాబ్దాలు దాటిపోతున్నా ఆ చూకీ దొరకడం లేదు. గుడులు,గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. ఇందుకు డబ్బుఎంత ఖర్చుచేస్తున్నారో చెప్పలేం. ఎన్నో కేసులు పోలీసులదృష్టికి కూడా రావడంలేదు. తీవ్రవాద ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో యువతీయువకుల అదృశ్యం గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజవేస్తున్నారు.యువతిపోయి తిరిగి వచ్చినా వివాహం, తదితర విషయాల్లో సమస్యలు వస్తాయని, రాకపోయినా మిగిలిన వారికి పెళ్లిసంబంధాలు కుదరడంలో కష్టాలు ఎదురవుతాయని నోరు విప్పలేకపోతున్నారు. అయితే ఈ కేసుల్లో కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడం లేదనే చెప్పొచ్చు. వారికి ఉన్న పనుల్లో ఒత్తిడి ప్రాధాన్యత దృష్ట్యా వీటిపైదృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్నపోలీసు విభాగానికి నేరాలతోపాటు ముఖ్యంగా అన్నింటికంటే మించివిఐపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో ఇటువైపుఅంతగా పట్టించుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధచూపాలి. అవసరం అనుకుంటే చట్టల్లో మార్పులు చేయాలి.పోలీసుశాఖలో దీనికో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా ప్రజల్లో వ్యవస్థపైనే విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

> కష్టాలనేవి కలకాలం ఉండవు, క్లిష్టసమస్యలు వచ్చినప్పుడు స్థిరచిత్తులై నిలవండి.



గోల్డ్‌స్మిత్

> జ్ఞానం సంపాదించుకోవాలని అంతా కోరుకుంటారు. కాని దానికి మూల్యం చెల్లించడానికి ఇష్టపడేవారే ఉండరు.



జువెనల్

# జనావాసాలపై పులుల దాడికి ఎవరు బాధ్యులు!

**క్షేత్రస్థాయి అటవీసిబ్బంది ఎప్పటికప్పుడు ట్రాప్ కెమెరాల ద్వారా, వాటి పగ్‌మార్క్‌లను ట్రేస్ చేయడం ద్వారా పులుల కదలికలను గుర్తిస్తూ ఆప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి. చేతుల్లో సెల్‌ఫోన్లతో గుంపులు గుంపులుగా పులులను వెంటాడుతో వాటిని రెచ్చగొట్టడం చేయకూడదని తెలియ జేయాలి. అదే విధంగా విచ్చలవిడిగా వనాల నరికివేతకు పాల్పడుతున్న కలప స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపాలి. పులుల దాడులకు రాజకీయ రంగు లద్దరాదు. అడవులకు సమీపంలో వుంటూ అడవి మృగాలను వేటాడుతున్న వేటగాళ్ళకు చట్టాలు, శిక్షలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేయైనా అవసరమైన మేరకు వన్యప్రాణుల సంరక్షణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న స్వచ్ఛంద సేవాసంస్థల తోడ్పాటు ఆశించిన ఫలితాలను అందిస్తుందని చెప్పక తప్పదు.**



డాక్టర్ నీలం సంపత్

అడవులే మనుషులతోసహా సకల ప్రాణి కోటికి మూలాధారం.అన్ని రకాల కాలుష్యాలను తమఆహారంగా స్వీకరిస్తూ మానవ జీవన మనుగడతోపాటు సకల జీవజాతుల అస్థిత్వానికి ఊపిరులూదే సురక్షితమైనమంచి నీటితో పాటు మానవాళికి ప్రాణ వాయువు నందించే ఆరోగ్యకరమైన పర్యావరణానికి వెన్నుదన్నుగా నిలిచే దట్టమైన అడవులు ఈనాడు నాగరికత పేరిట మానవాళి, పారిశ్రామికాభివృద్ధి పేరిట ప్రభుత్వాలు కొనసాగిస్తున్న విధానాల మూలంగా అడవులు అంతరించిపోతున్నాయి.ప్రజల్లో విపరీతంగా పెరుగుతున్న పట్టణీకరణ మోజులో భాగంగా విచ్చలవిడిగా కలప వినియోగం మానవాళి అత్యాశ ఫలితంగా అడవులపై ఒత్తిడి పెరుగుతుంది. మరోవైపు అనర్హులైన వ్యక్తులు చేస్తున్న పోడు సేద్యం సైతం అడవుల విచ్ఛిన్నతకు కారణంగా మారుతోందనే అభిప్రాయం కూడా వుంది. ఫలితంగా ఒకప్పుడు కాకులు సైతం దూరడానికి అవకాశాన్నివ్వని కీకారణ్యాలు, సూర్యకిరణాలు సైతం తొంగి చూడడానికి సాహసం చేయని దట్టమైన అడవులు ఓవైపు గృహ నిర్మాణాలు, గృహోపకరణాల తయారీకోసం కలపనే అధికంగా ఉపయోగిస్తుండడం, మరోవైపు ప్రభుత్వాలే పారిశ్రామికాభివృద్ధి మిషతో అటవీరక్షణ చట్టాలను సరళతరం చేస్తూ కార్పొరేట్లకు ఎర్రతివాచీపరుస్తూ ఖనిజాల తవ్వకాల కోసం వేలాది చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం లో వున్న దట్టమైన అడవులు నరికివేతకు కారణమౌతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. పారిశ్రామికాభివృద్ధి నెపంతో క్వారీలు,గనుల తవ్వకాల కోసం చేస్తున్న,ఉపయోగిస్తున్న అత్యంత ఆధునిక యంత్రాలు చేసే రణగొణ ధ్వనులూ,పేలుళ్ల సవ్వళ్లకు భయపడుతున్న పులి, చిరుత పులి,ఎలుగు బంటి,తోడేలు లాంటి క్రూరమృగాలు అడవుల్లోని తమ సురక్షిత ఆవాసాలను ఒదిలి సురక్షితమైన నూతన ఆవాసాలను వెతుక్కునే క్రమంలోనో, ఆకలి తీర్చుకోవడం కోసమో అనివార్యంగా జనావాసాలలోనికి చొచ్చుకువస్తుండడం నిత్యకృత్యంగా మారుతోంది. భారత దేశంలో బ్రిటిష్ పాలనలో 1940 వ సంవత్సరంలో ఆనాటి అధికారిక లెక్కలప్రకారం 40,000లుగా వున్న పులుల సంఖ్య అనేక కారణాల నేపథ్యంలో 1972వ సంవత్సరం నాటికి 1872కి తగ్గిపోవడం ఆందోళనకరంగా పరిణమించిన నేపథ్యంలో 1973లోఇందిరా గాంధీ నేతృత్వంలోని ఆనాటి కేంద్ర ప్రభుత్వం పులుల సంరక్షణ కోసం తొమ్మిది టైగర్ ప్రాజెక్టుల ఏర్పాటు నిర్ణయం తీసుకోవడం జరిగింది.నేటికి ఆ టైగర్ రిజర్వ్ ఫారెస్టుల సంఖ్య 57కు చేరుకోగా తెలంగాణ రాష్ట్రంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కవ్వాల్ రిజర్వ్‌ఫారెస్ట్‌లు ఏర్పాటు జరిగిన వైనంగమనార్హం. అటవీ రక్షణతోపాటు పులుల సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న సమీకృత చర్యల ద్వారా నేడు 81 మిలియన్ల హెక్టార్ల పరిధిలో దట్టమైన అడవులతో 57 టైగర్ రిజర్వ్ పార్కులు ఏర్పాటు చేయబడి వాటి ద్వార పులుల సంఖ్య రెట్టింపు కన్నా ఎక్కువై 3682లకు చేరుకోవడం గమనార్హం. ప్రపంచస్థాయి పులుల సంరక్షణ తాలూకు అధ్యయనాల ప్రకారం ప్రపంచంలోని పులుల్లో 75పులుల ఆవాసంగా మన దేశమే కొనసాగుతుండడం గర్వకారణం.పులుల అంతర్ధానానికి ప్రధాన కారణం అడవి దొంగలు, కలప స్మగ్లర్ల చేతుల్లో అభయారణ్యాలు సైతం రోజురోజూ తరిగిపోతుండడం ఫలితంగా పులుల ఆవాసాలు చెదిరిపోయే ప్రమాదం ముంచుకొస్తోంది.మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో పులిగోర్లు, చర్మానికున్న డిమాండ్ నేపథ్యంలో స్మగ్లర్లు, వేటగాళ్లు ఓ మాఫియాగా రూపాంతరం చెంది దట్టమైన



అరణ్యాలలో తమ ఆవాసాలలో సురక్షితంగా వున్న పులులను సైతం వేటాడుతున్న వైనం వైల్డ్‌లైఫ్ ప్రేమికులకుఆందోళన కలిగిస్తోంది. పులుల సంరక్షణ, అభివృద్ధియే ప్రాతిపదికగా భారత ప్రభుత్వం ప్రత్యేక కారిడార్ ద్వారా పులులను ఇతర ప్రాంతాలకు ఆహ్వానించి అక్కడ వాటి ఆవాసాన్ని సుస్థిరపరిచి వాటి పెంపునకు కృషి చేయడం జరుగుతున్న వైనంమనకు తెలిసినదే. ఈ క్రమంలోనే చత్తీస్‌ఘడ్, మహారాష్ట్రల నుండి 2014లో సిర్పూర్ అడవులలోకి ప్రవేశించిన ఫాల్గుణ తొలి విడతలో 4,మలి విడతలో మరో 4పిల్లలకు జన్మనిచ్చి సూపర్ మామ్‌గా పేరుతెచ్చుకోవడం గమనార్హం. ఆ సమయంలో సిర్పూర్ అడవులు 15 పులులతో పులుల సంరక్షణలో తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా మారడం గర్వకారణం. ఆ పులిపిల్లల్లో ఒకటైన 8 మాత్రం పెంచికల్ పేట్ రేంజ్ అడవిని తన శాశ్వత ఆవాసంగా మార్చుకుని అక్కడే జీవిస్తుందని ఆ ప్రాంత ప్రజలతో పాటు అటవీ శాఖ అధికారులు చెబుతుండడం గమనార్హం.ఐతే మరో వైపు ఫాల్గుణతో పాటు మిగతా పులుల జాడ తెలియకపోవడం బాధాకరమే. రెండేళ్ల క్రితం చెన్నూర్ కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని శంభీపూర్‌లో ఓ పెద్దపులి హతమైంది. పులుల మిస్సింగ్ కేసుల మిస్టరీ దృష్ట్యా అటవీశాఖ పనితీరు మరింత మెరుగుపడాల్సి వుందనే భావన సర్వత్ర వ్యక్తమౌతోంది. నేడు తెలంగాణ రాష్ట్రంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో అటవీశాఖ అంచనాల ప్రకారం 34 పులులు ఆవాసాన్ని సుస్థిరంచేసుకుని జీవిస్తుండడం గమనార్హం. మరోవైపు సమీప గతంలో 15 పులులకు ఆవాసంగా కొనసాగిన కవ్వాల్ రిజర్వ్ అడవుల్లో కేవలం కే.8గా పిలవబడే ఒకే ఒక పులి కనపడుతుండడం అది కూడా ప్రభుత్వ లెక్కల్లోకి రాకపోవడం శోచనీయం.శాశ్వతంగా అంతర్ధానమయ్యే స్థితికి నెట్టివేయబడుతున్న టైగర్ సంరక్షణ కోసంప్రభుత్వం అనేక వన్యప్రాణి సంరక్షణ చట్టాలను రూపొందించడమే కాకుండ సాక్షాత్తు దేశ ప్రధాని అధ్యక్షతన నేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథారిటీని ఏర్పాటుచేయడం గమనార్హం.అందులో భాగంగానే టైగర్ ఆవాసాన్ని కోర్,బఫర్ జోన్‌లుగా వర్గీకరించి టైగర్ సంరక్షణ కోసం ఒక నిర్దిష్టమైన ప్రణాళికను తయారు చేసే క్రమంలో అడవికి ఎంతో సమీపంలో నివసించే ప్రజలతో సుహృద్భావ సంబంధాలను ఏర్పాటుచేసుకోవడం ద్వారా పెద్దపులి, చిరుత పులి, ఇతర వన్యప్రాణుల కదలికలను ఎప్పటికప్పుడు ప్రజల నుండి తెలుసుకోవడం జరుగుతుంది. వాతావరణంలో వచ్చే మార్పుల మూలాన కరువు పరిస్థితు లేర్పడినప్పుడు నీటికొరత ఏర్పడి పచ్చిక దొరకక శాఖాహార జంతువుల లభ్యత తగ్గిపోవడం ఫలితంగా మాంసాహార జంతువులు జీవించడానికి అవసరమైన శాఖాహార జంతువుల కొరత ఏర్పడి ఆకలితో నకనకలాడుతున్న మాంసాహార జంతువులు అనివార్యంగా జనావాసాలలోనికి ప్రవేశించే అవకాశముందని, దాని ఫలితంగానే మానవులకు, వన్యప్రాణులకు మధ్యఘర్షణ జరుగుతోందని వన్యప్రాణుల సంరక్షణనిపుణుల నిశ్చితాభిప్రాయం. మధ్య ఘర్షణ జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు సరైన అవగాహన కల్పించడం ద్వారా ఆ వైరుధ్యాలను నివారించాల్సిన బాధ్యతను అటవీశాఖ త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే.క్షేత్రస్థాయి అటవీసిబ్బంది ఎప్పటికప్పుడు ట్రాప్ కెమెరాల ద్వారా,వాటి పగ్‌మార్క్‌లను ట్రేస్‌చేయడం ద్వారా పులుల కదలికలను గుర్తిస్తూ ఆప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి. చేతుల్లో సెల్‌ఫోన్లతో గుంపులు గుంపులుగా పులులను వెంటాడుతో వాటిని రెచ్చగొట్టడం చేయకూడదని తెలియ జేయాలి. అదే విధంగా విచ్చలవిడిగా వనాల నరికివేతకు పాల్పడుతున్న కలపస్మగ్లర్లపై ఉక్కుపాదం మోపాలి. పులుల దాడులకు రాజకీయ రంగు లద్దరాదు. అడవులకు సమీపంలో వుంటూ అడవి మృగాలను వేటాడుతున్న వేటగాళ్ళకు చట్టాలు,శిక్షలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేయైనా అవసరమైనమేరకు వన్య ప్రాణుల సంరక్షణ కోసం చిత్త శుద్ధితో పనిచేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల తోడ్పాటు ఆశించిన ఫలితాలను అందిస్తుందని చెప్పక తప్పదు. అదే విధంగా వన్య ప్రాణుల దాడుల మూలాన జరిగిన ప్రాణ నష్టానికి,పంటల నష్టానికి అటవీ చట్టాల ననుసరించి తగు నష్ట పరిహారాన్ని సత్వరమే చెల్లించాల్సిన బాధ్యతను ప్రభుత్వం,అటవీశాఖ త్రికరణ శుద్ధిగా నిర్వర్తించినప్పుడు ప్రజల విశ్వాసాన్ని పొందగలుగుతారు. ●

# సమస్యలతో సతమతమవుతున్న గిగ్ వర్కర్లు

డాక్టర్ మోటె చిరంజీవి

గిగ్ వర్కర్లుఅంటే వివిధ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా తాత్కాలిక, సౌకర్యవంతమైన ఉద్యోగాలలో పనిచేసే వ్యక్తులు. సాంప్రదాయ ఉద్యోగులుగా పరిగణించబడరు.గిగ్ కార్మికులు సాంప్రదాయ యజమాని, ఉద్యోగి సంబంధాల వెలుపల పనిచేసే స్వతంత్ర కాంట్రాక్టర్లు. వారు వారి షెడ్యూల్‌లు ఆసక్తుల ఆధారంగా ఇతర ఉద్యోగాలు చేస్తారు.ఉదాహరణకు ఉబర్, ఒలా కోసం రైడ్‌షేరింగ్ డ్రైవర్లు,జొమాటో స్విగ్గీ కోసం ఫుడ్ డెలివరీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, దినసరి కూలీలు, గృహ సహాయం చేసే కార్మికులు.ఇన్ని విధాలుగా పనిచేస్తారు. ఇది పూర్తిగా ఇంటర్నెట్ ద్వారా నిర్వహించబడుతుంది. వీరికి అస్థిరమైన ఆదాయం,ఉద్యోగ భద్రత లేకపోవడం,ఆరోగ్య బీమా లేదా చెల్లింపు సెలవులు వంటి ప్రయోజనాలకు పరిమిత యాక్సెస్ ఉంటుంది. భారతదేశంలో గిగ్ ఆర్థిక వ్యవస్థఉంది.అది వేగంగావిస్తరిస్తోంది. ఉపాధి విధానాల కోసం సాంకేతిక టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. కోవిడ్ సమయంలో ఈ మహమ్మారి అనేక సవాళ్లను తెచ్చిపెట్టింది. సాధారణ ఉద్యోగులకు రక్షణ కలిగి స్వతంత్ర కాంట్రాక్టర్‌లను నియమించుకోవడం వల్ల ఉద్యోగి ప్రయోజన ప్యాకేజీలు, పదవీ విరమణ ప్రణాళికలు అనారోగ్య సెలవులు వంటివి వుండవు. వీరికి లేబర్ కోడ్ ఉంటుంది. గిగ్ వర్కర్లు అంటే బుకింగ్‌పై పని చేసేవారు. దేశంలో దాదాపు 1.5 కోట్ల మంది గిగ్ వర్కర్లు ఉన్నారు. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, దేశంలో గిగ్ వర్కర్లసంఖ్య షార్ట్‌టర్మ్, మిడిటర్మ్‌లో దాదాపు 24 మిలియన్లు కాగా, లాంగ్‌టర్మ్‌లో 90మిలియన్ గిగ్ వర్కర్లు ఆర్థిక వ్యవస్థలో భాగమవుతారు. భారతదేశంలో మొదటిసారిగా, కొత్తగా ఆమోదించబడిన లేబర్ కోడ్‌లు అసంఘటిత రంగంలోని కార్మికులతో పాటు గిగ్ ప్లాట్ ఫారమ్ కార్మికులకు సామాజిక భద్రతను అందిస్తాయి. భారతదేశంలో నిరుద్యోగిత తీవ్రమవుతున్న సమయంలో గిగ్ ఎకానమీ అనే మాట తరచూవినిపిస్తోంది. చదువుకున్న వారు ఉద్యోగాలు దొరక్క, సరైన ఉపాధి అవకాశాలు లేక సతమతమవుతున్నారు. ఆర్థిక అవసరాల కోసం కొన్ని రోజులు, లేదా రోజులో కొన్ని గంటల సమయం స్విగ్గీ,ర్యాపిడో, వోలా, జోమాటో, అమెజాన్ డెలివరి వర్క్స్, ఫుడ్‌పాండా, ఉబర్ ఈట్స్‌వంటి సర్వీసుల్లో పని చేస్తు న్నారు. ఇలాంటి ఉపాధిని కల్పించే ఆర్థిక వ్యవస్థను గిగ్ ఎకానమీ అంటారు. చాలామంది యువత రోజువారి ఖర్చుల కోసం బైక్ రైడర్ వంటి పనులుచేస్తూ ఇన్‌స్టంట్ మనీ సంపాదిస్తున్నారు. ఇంటర్,డిగ్రీ సెకండియర్ నుంచి ఇలాంటి పని (గిగ్ వర్క్) చేస్తున్నారు. తన ఫ్రీటైమ్‌లో రైడ్స్‌చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు. రోజువారి అవసరాలకు అప్పటికప్పుడు డబ్బులు కావాలంటే ఎవర్ని అడగలేక, డబ్బులు కావాలనుకున్నప్పుడు యాప్ ఆన్‌చేసుకుని టార్గెట్ పెట్టుకుని డబ్బులు సంపాదిస్తారు.దీనిపైనే జీవితాంతం ఆధారపడాలని అనుకోరు. పైగా కాంపిటీషన్ బాగాపెరిగిపోయి ఆదాయంకూడాపడిపోయింది. దేశంలో గిగ్ ఎకానమీ పెరుగుతోందని నీతి ఆయోగ్ నివేదిక చెప్పింది. ఎప్పుడైనా, ఎక్కడనుంచైనా పని చేసుకునే అవకాశముండటంతో గిగ్ ఎకానమీ అన్ని రంగాల్లో పెరుగుతోందని తెలిపింది."గిగ్ వర్కర్లు ప్రస్తుతం దేశంలోని వర్క్ ఫోర్సులో 1.5శాతం మందిఉన్నారు.ఇదివర్కర్లకు,సంస్థలకు వినియోగదారులకు అందరికి ఉపయోగకరంగా ఉంది. ●

# ప్రజాస్వామ్య మౌలికతత్వానికి జమిలి వ్యతిరేకం!

నాదెండ్ల శ్రీనివాస్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నికలు అనే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఎన్నికల్లో సంస్కరణలు తీసుకువచ్చే ఉద్దేశంతో పార్లమెంట్, దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే లక్ష్యంతో ఈబిల్లు తీసుకొచ్చింది. ఈ బిల్లుకు 2024 డిసెంబర్ 12వ తేదీ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోని సభలో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది కేంద్ర ప్రభుత్వం. ఈ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందితే తర్వాత రాష్ట్రపతి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంటుంది. రాష్ట్రపతి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత ఈ బిల్లు అమల్లోకి వస్తే మాత్రం దేశంలో లోక్‌సభ,రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారు. ఆ తర్వాత100రోజుల్లో అంటే 3నెలల్లో దేశం మొత్తం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఉంటుంది. ఈ దిశగానూ కేంద్రంవడివడిగా అడుగులు వేస్తుంది. కానీ జమిలి ఎన్నికలు అనేవి పాలన సమాఖ్య స్వభావాన్ని దెబ్బతీస్తాయి. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వైవిధ్యాన్ని అణగగొక్కుతూ ప్రయోజనాల కంటే చాలా ఎక్కువగా ఉండే పరిపాలనా సంక్లిష్టతలను ప్రవేశపెడుతుంది. ఈ చర్య పార్లమెంటరీ వ్యవస్థ నుండి అధ్యక్ష వ్యవస్థగా మారడానికి నాంది కాబోతుంది. అంతేగాకుండా జాతీయ పార్టీల అధిపత్యానికి దారితీస్తూ ప్రాంతీయ పార్టీలకు ముగింపు ఘంటికలు కూడా మోగుతున్నాయి.ఒకే దేశంలో ఒకే ఎన్నికలు నిర్వహించడంవల్లరాష్ట్ర నిర్దిష్ట సమస్యలపై దృష్టితగ్గుతుంది, ఎందుకంటే ప్రాంతీయ ప్రయోజనాలను పక్కన పెట్టి జాతీయ ప్రయోజనాలు ఆధిపత్యం చెలాయిస్తాయి. జమిలీ ఎన్నికల వలన సమాఖ్య స్ఫూర్తి నిర్వీర్యం అవుతుంది. ఇంత విశాలమైన వైవిధ్యమైన దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎదురయ్యే సవాళ్లు చాలా ఎక్కువగానే ఉంటాయి. ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించడమనేది చట్టపరమైన రాజ్యాంగ సవాళ్లను లేవనెత్తుతుంది.అవి ఎలాగంటే ఒక రాష్ట్ర ప్రభుత్వంమధ్యంతర కాలంలో కూలిపోతే ఏమవుతుంది? జాతీయ చక్రానికి అనుగుణంగా తాజా ఎన్నికలు ఆలస్యమవుతాయా,తద్వారా అప్రజాస్వామికంగా నిబంధనలను పొడిగించడం లేదా తగ్గించడం జరుగుతుందా? లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను కలిపి నిర్వహించడం వలన ప్రస్తుతం ఉన్న అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేయవలసి ఉంటుంది. వీటిలో ప్రతి ఒక్కటి వేర్వేరు పదవీకాలాలను కలిగి ఉంటాయి. రాష్ట్రంలోని పాలక ప్రభుత్వం స్వచ్ఛందంగా సిఫారసు చేసి, గవర్నర్ ఆమోదం తెలిపినా లేదా రాజ్యాంగ యంత్రాంగానికి విఘాతం కలిగినా, కేంద్ర ప్రభుత్వ సిఫార్సు ద్వారా రాష్ట్రపతి పాలన విధించినా అసెంబ్లీని రద్దు చేయవచ్చు.




ఇవిపోతే ఏకకాల ఎన్నికల ప్రతిపాదనను అమలు చేయడానికి కూడా ఆర్టికల్స్ 83,85,172,174, 356తో కూడిన కనీసం ఐదు రాజ్యాంగ సవరణలు అవసరం. అయితే రాజ్యాంగాన్ని సవరించే ఏ బిల్లుఅయినా ఆ సభలోని మొత్తం సభ్యుల మెజారిటీతో ఆ సభలోని సభ్యులలో మూడింట రెండొంతుల కంటే తక్కువ కాకుండా హాజరై ఓటింగ్ ద్వారా మాత్రమే ఆమోదించబడుతుంది.మరి ఇప్పుడు ఎన్డీఏ 293 సభ్యుల బలంతోపోలిస్తే,పూర్తిగా హాజరైన లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ 362 కాబట్టి ప్రభుత్వం ఎన్డీయేతర బ్లాక్ నుండి 69ఓట్లను పొందాలి. ఇది జరిగే పనేనా? ఇకపోతే జమిలి ఎన్నికలతో ఎన్నికల ఖర్చు తగ్గుతుందనేది కేంద్ర ప్రభుత్వ వాదన. కేవలం 5 వేల కోట్ల రూపాయలు అవుతాయనే కారణంతో జమిలీ ఎన్నికలకు వెళ్లడం సరైన చర్యకాదు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లు మొత్తం దాదాపు 90 లక్షల కోట్ల రూపాయలు ఉంటుంది. ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నవారు 97 కోట్ల మంది ఉన్నారు. ప్రతీ ఐదేండ్లకోసారి విడతలవారీగా జరిగే ఎన్నికల కోసం దాదాపు10వేల కోట్ల రూపాయలు ఖర్చవుతున్నది. ఈ విధంగా లెక్కిస్తే ఒక్క ఓటరుపై కేవలం 20 రూపాయలు మాత్రమే ఖర్చవుతున్నది. ఇక రాజకీయ పార్టీలు చేసే ఖర్చు ప్రజలకు పునఃపంపిణీ జరుగుతున్నది. దీనివల్ల అనేకమందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. కాబట్టి దీన్ని ఖర్చుగా ఎలా భావిస్తాం? ఎన్నికల సంఘం విధించే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి)వల్ల ప్రభుత్వాలకు ప్రత్యేకంగా ఎలాంటి ఇబ్బందులు లేవు. ఎందుకంటే ఎంసిసి కేవలం కొత్త పథకాల ప్రకటనలు,అమలుకు మాత్రమే వర్తిస్తాయి.కాబట్టి బిజెపి తమకు అనుకూలంగా ఎన్నికలప్రక్రియను మార్చుకొనేందుకు ఈ ఒకేదేశం ఒకే ఎన్నిక అనే ఎజెండాను ముందుకు తీసుకొచ్చేబదులు కేంద్ర,రాష్ట్ర,స్థానికప్రభుత్వాలు ఏం చేయాలో రాజ్యాంగంలో స్పష్టంగా రాసిఉన్నది కాబట్టి పాలకులు దాన్ని అమలు చేస్తే చాలు, ఒకే దేశం,ఒకే ఎన్నికలు అనేభావన కొన్ని చిన్నప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, ఇది భారతీయ సమాజంలో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటుంది. ముఖ్యంగా ప్రతి రాష్ట్రం దాని సొంత రాజకీయ మార్గాన్ని అనుసరించే దేశంలో, ఏకకాల ఎన్నికలతో ఫెడరలిజం దెబ్బతింటుంది. ఉదాహరణకు కొంతమంది ఎమ్మెల్యేలు విధేయతలను మార్చుకోవాలని నిర్ణయించుకున్న తర్వాత ఒక నిర్దిష్టరాష్ట్రం మెజారిటీని పెంచినట్లయితే ఏమి చేయాలి? ఇలాంటి పరిస్థితుల్లో ఏకకాల ఎన్నికలను ఎలా కొనసాగించాలి? మొదట లోక్‌సభ ముందస్తుగా రద్దు చేయబడితేఒక దేశం,ఒకే ఎన్నికలు ఎలా పనిచేస్తాయి? అలాంటప్పుడు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేస్తామా? ప్రజాస్వామ్యానికి ఇది సిద్ధాంతపరంగా ఆచరణలో పనికిరానిదిగా అనిపిస్తుంది.లోక్‌సభ,అసెంబ్లీ ఎన్నికలు జరిగిన 100 రోజులలోపు పంచాయతీ ఎన్నికలను వేర్వేరుగా నిర్వహించడం అనేది జమిలీఎన్నికల సారాంశానికే విరుద్ధం. జమిలి ఎన్నికల విధానాన్ని అనుసరించడం అంటేప్రజాస్వామ్యమౌలికతత్వానికి వ్యతిరేకమే అవుతుంది.సార్వభౌమాధికారంప్రజలకు లేకుండా ఎన్నికలనుకేవలం ఒక ప్రక్రియలా,తంతులాభావించినట్టు అవుతుంది. ప్రజలబాధ్యత కేవలం ఐదేళ్లకు ఒకసారి ఓటు వేయడానికే పరిమితంచేసి ఆ తరవాత ప్రజలకు ఏ పాత్రలేకుండా చేయడమేఅవుతుంది. ఆ తర్వాత వ్యవహారం అంతా కార్యనిర్వాహక వర్గంచేతిలోనే ఉంటుంది. ●

# ప్రజావాక్కు



## అధికంగా యాంటీ బయోటిక్స్ వాడకం

**వ్యాధుల** పరిరక్షణలో కీలకపాత్ర పోషించేయాంటీ బయోటిక్స్ విచ్చలవిడి వాడకం పై భారతీయ ఆరోగ్య సమాఖ్య ఆందోళన వ్యక్తం చెసింది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, అవగాహన లోపం కారణంగా ఏడాదికి ఏడాది వీటివిచ్చలవిడి వినియోగం దేశంలో పెరుగుతూనే ఉంది. గత దశాబ్దకాలంలో 30శాతం వినియోగం పెరిగినట్టు 2021లో విడుదలైన ప్రపంచ యాంటిబయాటిక్స్ నివేదిక నిర్ధారించింది. నిపుణుల అంచనా ప్రకారం యాంటీ మైక్రో బియల్ రెసిస్టెన్స్ కారణంగా 2050 నాటికి ఏటా కోటిమంది మరణిస్తారని అంచనాలువెలువడ్డాయి. 2019లో ది లాన్సెట్ పత్రిక ప్రచురించిన అధ్యయన నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యధికంగా యాంటిబయాటిక్స్ వాడే దేశాల్లో మన దేశానిదే మొదటి స్థానం.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## వ్యవసాయరంగం సవాళ్లు

**ఆర్థిక** సర్వే ప్రకారం భారత దేశ జీడీపీలో వాటా 17.8 శాతానికి చేరిన ప్రభుత్వం నుండి వ్యవసాయ రంగం పైనపరిశోధనల రూపంలోను లేదాఇతర తోడ్పాటు మన దేశంలో చాలా తక్కువగా ఉంది అసలు ఉత్పత్తి దారుల సంఘాల ఊసు చాలా గ్రామాలలో లేనే లేదు. మరోవైపు చిన్న కమతాలరైతులకు తోడ్పాటులేదు కానీ వ్యవసాయం పైన ఆధారపడి జీవించే కుటుంబాల సంఖ్య దాదాపు 8 శాతంమేర పెరిగింది. ఇక పంటల వైవిధ్యం సంగతి సరే సరి. పంటల పరిశోధనలకు ఒక్క శాతంకన్నా తక్కువ నిధులు కేటాయిస్తున్నప్పుడు ఇక కొత్త వంగడాలు సృష్టి కానీ పంటల వైవిధ్యం గురించి ఆలోచించేది ఏముంది.

-భారత అవినాష్, జనగామ

## బియ్యం ఎగుమతులు చేపట్టాలి!

**రాష్ట్రంలో** రేషన్ బియ్యంఅక్రమంగా విదేశాలకు తరలిపోతున్న నేపథ్యంలో బియ్యంఎగుమతులను రాష్ట్ర ప్రభుత్వ సంస్థ మార్క్‌ఫెడ్ ద్వారా చేపట్టాలి. ఇటీవల కేంద్ర ప్రభుత్వంబియ్యంఎగుమతులపై ఉన్నఆంక్షలను తొలగించడం, వరి దిగుబడులు గణనీయంగా పెరగడంతో మార్కెట్‌లో రైతులకు మద్దతు ధరలభించాలన్నా, ప్రభుత్వంపై భారం తగ్గాలంటే ఎగుమతులు తప్పనిసరి.అలాగే బియ్యం రవాణా ద్వారా వేలాదిమంది ఉపాధిపొందుతున్నారు.

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## ప్రజలపై భారం మోపవద్దు!

**రాష్ట్ర** శీఘ్ర పురోభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం ఆహ్వానించదగిన పరిణామం. అయితే ఇదే సందర్భంలో మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారం మోపడం సరికాదు.గత ప్రభుత్వ తప్పిదాలతో విద్యుత్ చార్జీలు గణనీయంగా పెరిగాయి. ఇప్పుడు సర్దుబాటు పేరుతో మరింత పెంచడం దారుణం.అలాగే తాజాగా పిపిపి మోడల్‌లో రహదారులనుఅభివృద్ధి పరుస్తామంటున్నారు. ఇందువలన కూడా ప్రజలపై పెనుభారం పడుతుంది. రాజధాని రవాణా అవసరాల కోసం అంతర్వలయ రహదారి ప్రతిపాదన కూడా ప్రైవేటు భాగస్వామ్యంతో ముందుకు తీసుకు వస్తున్నారు. నిజానికి ఈప్రతిపాదనలో ఏమాత్రం హేతుబద్ధతలేదు. ఆయా గ్రామాలనుఇప్పటికేనిర్మితమై ఉన్నజాతీయ రహదారులు, ప్రతిపాదిత బాహ్య వలయ రహదారికి అనుసంధానించి, అందుకు కావలసిన రహదారులు,వంతెనలు నిర్మిస్తే సరిపోతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

## టోల్ ఫీజుకు ఇన్సూరెన్స్ ఇవ్వాలి

**మనం** నిత్యంహైవే లపై ప్రయాణిస్తూ ఉంటాము. ఆ రోడ్డు మీద మన వాహనాలు తిరుగుతే దానికి అనుకూలంగా టోల్ ఫీజు కడుతున్నాం.ఇది ఎంతకాలం అనికట్టాలి.దానికి పరిమితి లేదా?ఎన్నిఏళ్లురోడ్ల నిర్మాణ వ్యయం వసూలుచేస్తారు. అసలు అన్ని ఎండ్లు నిర్వహణ కోసం పేద మధ్య తరగతి ప్రజలను. బాదడం అవసరమా. పోనీ ఆ టోల్ కట్టిన వారికి ఏదన్నా ఆ రోడ్డు పై ప్రమాదం జరిగితే వారికి ఇన్సూరెన్స్ ఇవ్వాలి. అలా కాకుండాఅనవసరంగా భారీ టోల్‌టాక్సులు వసూలు చేయడం వల్ల ప్రజలకు ఏంలాభం.?ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించాలి. ఇకపై టోల్‌టాక్స్ తీసుకున్న వారందరికీ ఆరోజుకు ఆ రోడ్డుపై ఉచిత ఇన్సూరెన్స్ ఇవ్వాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## కాలయాపన తగదు

**ఆర్థిక** శాస్త్రవేత్త, రిజర్వ్‌బ్యాంక్ గవర్నరు,ఇంకా అనేక పదవులకు వన్నె తెచ్చి, భారతదేశ ప్రధానిగా ఒక దశాబ్దం పాటు ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి, అనేక సంస్కరణలకు పునాదివేసి దేశాన్ని ఓ గాడిలో పెట్టిన దివంగత మహానేత డా.మన్మోహన్‌సింగ్ భారత రత్నకు ముమ్మాటికిఅర్హులే. తెలంగాణా శాసనసభ మొత్తం ఈఅత్యుత్తమ అవార్డుకు ఆమోదం తెలపడం, కేంద్రానికితెలియపరచడంసంతోషంచదగ్గ విషయం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)



## వార్త జాతీయపత్రిక 2025 క్యాలెండరు ఆవిష్కరణ

**వినుకొండ,జనవరి01,ప్రభాతవార్త:** వార్త దిన పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ వార్త ఇన్‌ఛార్జి పొలిశెట్టి రమేష్, రిపోర్టర్లు మస్తాన్‌నాయక్, బాబునాయక్, వెంకటరెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఆవిష్కరణ సందర్భంగా జీ.వీ, మక్కెనలు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాయకుండా ఖచ్చితమైన సమాచారంతో ధైర్యంగా నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలు వెలికితీయడంలో వార్త దినపత్రిక ఒక ప్రత్యేకమైన స్థానం గుర్తింపు పొందుతుందన్నారు. నూతన ఏడాది క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం ఎంతో సంతోషంగా ఉందని, ఇన్‌ఛార్జ్ రమేష్ సారథ్యంలో సంస్థ వినుకొండలో మరింత ముందుకు కొనసాగాలని ఆకాంక్షించారు. అందరికీ నూతన ఏడాది శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నాయకులు

**కొల్లిపర,జనవరి 1 ప్రభాతవార్త:** గుంటూరు పార్లమెంట్ పరిధిలోని కొల్లిపర మండలఅభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కొల్లిపర టీడీపీ నాయకులు కోరారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంత్రి పెమ్మసానిని గుంటూరులో మర్యాద పూర్వవంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిగా ఉన్న మీరు మా మండలానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధికి సహరించాలన్నారు.గత వైకాపా ప్రభుత్వ పాలనలో అన్ని రంగాలలో మా మండలం వివక్షకు గురైందన్నారు.మా మండలంలో రోడ్లు,,కాలువలు,సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు.లింకు రోడ్లు లేక రైతు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను ఇంటికి చేర్చుకునేందుకు వ్యయ ప్రయాసలు పడాల్సి వస్తుందని చెప్పారు.రైతులు విన్నపాన్ని విన్న మంత్రి పెమ్మసాని ప్రధాన్యత క్రమంలో మీ సమస్యలు నిదానిటీ పరిష్కరిస్తానని హామీఇచ్చారు. అదేవిధంగా మాజీమంత్రి..టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను కూడా టీడీపీ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. కేంద్ర మంత్రి పెమ్మసాని,మాజీమంత్రి ఆలపాటిని కలసిన వారిలో మండల టీడీపీ అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,దుగ్గిరాల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరావు,టీడీపీ నాయకులు ఆళ్ళ సురేష్‌రెడ్డి,విప్పల రమేష్‌రెడ్డి, ఆళ్ళ సత్యన్నా రాయణరెడ్డి,గుదిబండి గోవర్ధనరెడ్డి, మేదరమెట్ల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.




## కార్పోరేట్ నగరాలకు ధీటుగా తెనాలి నియోజక అభివృద్ధి
### -మంత్రి నాదెండ్ల మనోహర్

**తెనాలి, జనవరి 1 (ప్రభాతవార్త) :** కూటమి ప్రభుత్వ నాయకత్వంలో కార్పొరేట్ నగరాలకు ధీటుగా తెనాలి నియోజకవర్గ అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని నూతన సంవత్సర ఆరంభ శుభవేళ రాష్ట్ర పౌరసఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నవ్యాంధ్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక బోసురోడ్డులోని కూటమి పార్టీల క్యాంపు కార్యాలయంలో ఆహార, పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను బుధవారం ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ, పౌరసరఫరాల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, జనసేన కార్యకర్తలు తమ అభిమానం చాటుతూ మంత్రి వర్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సరం అందరికీ శాంతి సౌఖ్యాలు పంచాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలో ప్రజల అభీష్టం మేరకు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్ళేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతుందని, పారదర్శకంగా, సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అభిమానులు, పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన న్యూఇయ్యర్ ఉత్సవంలో కేక్ కట్ చేసిన మంత్రి ఉన్నతాధికారు, పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలుపుగా, కూటమి నాయకులు గజమాలతో మంత్రి మనోహర్, మనోహరం దంపతులను సత్కరించి తమ అభిమానం చాటుకున్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాధ్, తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆధ్వర్యంలో కోలాహలంగా నూతన సంవత్సర వేడుకలు

**వినుకొండ,జనవరి1,ప్రభాతవార్త:** ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు నేతృత్వంలో 2025





న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే మక్కెన, జనసేన నాయకులు నాగశ్రీను, నిశ్శంకరావు శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి దంపతులు, మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక కొత్తపేటలోని కార్యాలయం లో జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో ప్రజలు అధికంగా పాల్గొన్నారు. తమ అభిమాన నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పి అభిమానాన్ని చాటుకునేందుకు భారీగా ప్రజలు తరలిరావడంతో జీ.వీ నివాసం, తెదేపా కార్యాలయం వద్ద కోలాహల సందడి వాతావరణం సంతరించుకుంది. వినుకొండ పట్టణంతో పాటు రూరల్, నూజెండ్ల, బొల్లాపల్లి, శావల్యాపురం, ఈపూరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, కుల సంఘాల నేతలు, పలు అసోసియేషన్, యూనియన్ల సభ్యులు, స్నేహితులు, సన్నిహితులు జీ.విని, మక్కెనను కలిసి శాలువాలు, పూలమాలలు, పుష్ప గుచ్ఛాలు అందజేసి ఆలింగనం చేసుకొని హ్యాపీ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా జీ.వీ, మక్కెనలు అభిమానుల మధ్య భారీ న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేసి పంపిణీ చేసి నూతన సంవత్సవ శుభాకాంక్షలు చెప్పారు. 2025 నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో నూతన కాంతాలు నింపాలని, సంతోష, ఆనందాలతో మధుర జ్ఞాపకాలు మిగల్చాలని ఆకాంక్షించారు. తమ పట్ల అభిమానం చూపుతున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు చెప్పారు. వేడకల్లో భాగంగా భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు చూడా చేపట్టాలరు.

## లోకేష్ చొరవతో మంగళగిరికి మహర్ధశ

**మంగళగిరి,జనవరి 1,ప్రభాతవార్త :** ఐటి,విద్య,శాఖల మంత్రి,మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ చొరవతో మంగళగిరికి మహర్ధశ పట్టిందని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు అన్నారు.నియోజకవర్గ ప్రజలకు ఆయన 2025నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నిడమర్రు రైల్వే గేటు ఫ్లైఓవర్ నిరా ్మణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే మార్కింగ్ కూడా ఇచ్చారన్నారు.పరీక్షల నిమిత్తం మట్టి నమూనాలు సేకరించడం సంతోషించదగ్గ విషయమన్నారు .100పడకల ఆస్పత్రి నిర్మాణం అమలు దిశగా అడుగులు పడటం,భూగర్భ డ్రైనేజీ,అండర్ గ్రౌండ్ విద్యుత్‌లైన్ల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ లభించడం నారా లోకేష్ కృషికి నిదర్శనమన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు అందించేందుకు అనేక పరిశ్రమలు రానున్నాయని తెలిపారు.రాజధాని అమరావతి లోనే కాకుండా దేశంలోనే మంగళగిరిని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు లోకేష్ కృషిచేస్తున్నారని పేర్కొన్నారు.



# అమరావతి వార్త



**గుంటూరు ,జనవరి 1,ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్,సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ,తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా,జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సిఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు

**గుంటూరు,జనవరి 1,ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌ని జిల్లా కలక్టర్ ఎస్.నాగలక్ష్మి. సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ,తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా,జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలసి మొక్కలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.









## వృద్ధుల ఆశ్రమాలను సందర్శించిన జిల్లా కలెక్టరు,సంయుక్త కలెక్టరు

**గుంటూరు,జనవరి 1,ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం సాయంత్రం స్థానిక పట్టాభిపురంలోని మాతృశ్రీ







పిల్లల షెల్టర్ హోమ్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ తేజతో కలసి సందర్శించారు.షెల్టర్‌హోమ్‌లోని పిల్లలకు దుప్పట్లు,బిస్కెట్లు,మిఠాయిలు,పండ్లు,పెన్సిల్ మరియు పెన్ కిట్లను పంపిణీచేసి వారితో ముచ్చటించారు.బాగా చదివి భవిష్యత్తులో ఉన్నతస్థాయి కి రావాలని హితవు పలికారు. అనంతరం అనురాగ్ ఓల్డ్ ఏజ్‌హోమ్ అండ్ కేర్ సెంటర్ లోని వృద్ధులను కలసి పరామర్శించి వారికి దుప్పట్లను, దుస్తులను, పండ్లను, మిఠాయిలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో డిఆర్‌ఓ షేక్ ఖాజావలి,ఆర్డిఓ కె.శ్రీనివాసరావు, గుంటూరు తూర్పు,పశ్చిమ మండలాల తహసీల్దార్లు నగేష్,వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ విజయప్రసాద్ పాల్గొన్నారు.

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, జనవరి 1 ప్రభాతవార్త:** కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచి అధికారంలోకి వచ్చేందుకు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం మాచర్ల పట్టణంలోని వీఏఎన్ గార్డెన్స్‌లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో





తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయినప్పటికీ నియోజకవర్గంలో చాలా అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయన్నారు. గడచిన ఆరు నెలల కాలంలో సాధ్యమైనంత మేర కార్యకర్తలకు న్యాయం చేశానని, ఇంకా న్యాయం చేయాల్సి ఉందన్నారు. సమయం మించి పోలేదని, ఇంకా చాలా సమయం ఉందని, అవకాశాలు వచ్చిందే తడవుగా కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ తగిన ప్రతిఫలం చూపిస్తానని, అధైర్యపడొద్దని కోరారు. కార్యకర్తల అంచనాలకు అనుగుణంగా అవకాశాలు రావడం లేదని, అవకాశాలు వచ్చినప్పుడు వారికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సమావేశానికి ముందుగా మాచర్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ గజమాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెదేపా అధ్యక్షులు కొమెర దుర్గారావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, ఎనుముల కేశవరెడ్డి, 7వ వార్డు మాజీ కౌన్సిలర్ మద్దిగపు వెంకట్రామిరెడ్డి, కజ్జం సైదయ్య, కంభంపాటి అనిల్, జూలకంటి అక్కిరెడ్డి, వజ్రం నాయక్, తెదేపా, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలి : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 1,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్గి ఉండాలని, సీటు బెల్ట్,హెల్మెట్ లేకపోవడంతో చాలా మంది ప్రాణాలు కోల్పోయారని వారి కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యాయని సిపి రాజశేఖరబాబు అన్నారు. నూతన సంవత్సరం-2025 కు స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి వినూత్నంగా ఆయన కార్యక్రమాన్ని చేపట్టారు. నగరంలో మంగళవారం రాత్రి న్యూ ఇయర్ బందోబస్తు విధులు నిర్వహిస్తూ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న వ్యాస్ కాంప్లెక్స్ వద్ద సిబ్బందితో కలిసి ఆయన నూతన సంవత్సరం-2025కు స్వాగతం పలుకుతూ హెల్మెట్,సీట్ బెల్ట్ వాడకంపై అవగాహనను కల్పించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వాహనదారులకు హెల్మెట్‌లను బహూకరించారు. సేఫ్టీ ఫస్ట్-హెల్మెట్ మస్ట్ అనే నినాదంతో హెల్మెట్ ఆవశ్యకతను తెలిపే విధంగా ప్రజలకు అవగాహనను కల్పించారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున ఇక నుండి అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోవద్దని,కొత్త యేడాదిలో కొత్త నిర్ణయంతో అందరూ మంచిగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో డిసిపిలు గౌతమి షాలి,తిరుమలేశ్వరరెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, ఏడిసిపిలు, ఏసిపిలు,సిఐలు,ఇతర అధికారులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.







## వార్త నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేగేశన

**బాపట్ల,జనవరి01,ప్రభాతవార్త:** నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ,ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతం కృషి చేస్తున్న పత్రిక వార్తా పత్రిక అని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు.స్థానిక పార్టీ కార్యాలయంలో తెలుగు జాతీయ దిన పత్రిక వార్తా పత్రిక క్యాలెండర్‌ను బుధవారం ఆయన అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన వార్తా పాఠకులకు ,వార్తా యాజమాన్యానికి,సిబ్బందికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

## కలెక్టరుకు శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని పొన్నూరు మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళర మేష్‌బాబు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఈ నూతన సంవత్సరంలో పొన్నూరు అభివృద్ధిని పరుగులు పెట్టించేవిధంగా పనిచేయాలని కమిషనర్‌కు సూచించారు. పురపాలక సంఘాన్ని అన్ని రంగాల్లో ముందుండేవిధంగా పనిచేయాలని, కిందిస్థాయి సిబ్బందితో పనిచేయించాలని సూచించారు.



## సిఎం హామీని అమలు చేసిన పల్నాడు కలెక్టరు

**రొంపిచర్ల, జనవరి 1 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు బుధవారం అమలు చేశారు. రెండు రోజుల క్రితం సిఎం చంద్రబాబు



యల్లమంద గ్రామంలో పర్యటించి పెన్షన్‌దారుల కుటుంబాలతో మాట్లాడారు. ఆ సమయంలో ఏడుకొండలు కుటుంబం తమ జీవన అవసరాలకు ఎయిర్ కంప్రెషర్ అందించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలెక్టర్‌ను వారి అవసరాలకు సహాయం చేయాలని ఆదేశాలిచ్చారు. కలెక్టర్ అరుణ్‌బాబు ఎయిర్ ప్రెషర్‌ను ఏడుకొండలుకు స్వయంగా బుధవారం అందజేశారు. అదే విధంగా బిసి కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల చెక్కును ముఖ్యమంత్రి అప్పటికప్పుడే అందించాలని కలెక్టర్ అరుణ్‌బాబు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, తహశీల్దార్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాలను నింపాలి : ఎమ్మెల్యే నసీర్

గుంటూరు కార్పోరేషన్, జనవరి 1 ప్రభాతవార్త : గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు నసీర్ కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు ఎమ్మెల్యే నసీర్‌కు నూతన సంవత్సర



శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నప్పటికి ఆరు నెలల క్రితమే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం ద్వారా నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయన్నారు. గత ఆరు నెలలుగా అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా చేసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్‌లు అడుగులు ముందుకు వేస్తున్నారని ఎమ్మెల్యే నసీర్ తెలియజేశారు.

## వీధి విక్రయదారుల కమిటీ ఏర్పాటుకు ధరఖాస్తు చేసుకోండి : విజయవాడ కమిషనరు ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 1,ప్రభాతవార్త:** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,అర్బన్ డెవలప్‌మెంటు డిపార్ట్‌మెంటు మార్గదర్శకాల ప్రకారం కార్పొరేషన్ పరిధిలో వీధి విక్రయదారుల కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉందని, దానికి గాను 7గురు సభ్యులు వివిధ రకాల వ్యాపారాలు చేస్తున్న వీధి విక్రయదారులను ఒక ఎన్‌జిఓ మెంబరును ఒక కమ్యూనిటీ బేస్ట్ ఆర్గనైజేషన్ మెంబర్‌లను ఎంపిక చేయడానికి ధరఖాస్తులను కోరుతున్నట్లు మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆసక్తి గల వీధి విక్రయదారులు,ఎస్‌జిఓ,సిబిఓ సభ్యులుగా విజయవాడ నగరపాలక సంస్థ,యుసిడి విభాగం నందు ధరఖాస్తును 30 దినాల లోపు దాఖలు చేసుకోవాలని ఆయన తెలిపారు. 30 రోజుల తర్వాత అనుకున్న సంఖ్య కంటే ఎక్కువ ధరఖాస్తులు వచ్చినట్లైతే లాటరీ పద్ధతిన సభ్యులను ఎంపిక చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇతర సమాచారం కోసం టెక్నికల్ ఎక్స్‌పర్ట్,యుసిడి విభాగం,రవిశంకర్‌ను ఫోన్ నెం.7901610071లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ఎ కొండూరు, జనవరి 1, ప్రభాతవార్త :** ఎ కొండూరు ఎంపిడివో ఆఫీస్‌లో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) ఎంపిడివో సిహెచ్ చినరాట్నాలు సిబ్బంది బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి నాగలక్ష్మి చెన్నారావులకు ఎంపిడివో చిన్నరాట్నాలు సిబ్బంది కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# అందరూ సుఖశాంతులతో జీవించాలి

## -శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు

**పిడుగురాళ్ల, జనవరి 1 ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ఆకాంక్షించారు. పట్టణంలోని కాకతీయ కళ్యాణ మండపంలో బుధవారం కూటమి నేతల ఆధ్వర్యాన నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన తన కుమారుడు, యువనేత నిఖిల్‌తో కలిసి పాల్గొన్నారు. నేతల కేరింతలు, ఆనందోత్సాహల మధ్య భారీ కేక్‌ను కట్ చేసి పార్టీ నేతలు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో కూటమి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపడం ఖాయమని ఆశాబావం వ్యక్తం చేశారు. ప్రజలు వివాదాలకు దూరంగా ఉంటూ ప్రశాంతమైన జీవనం గడపాలన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, ఎవరూ అధైర్య పడొద్దని భరోసానిచ్చారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేసి చూపుతానని ఎమ్మెల్యే యరపతినేని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.



# ఓవరాల్ ఛాంపియన్‌గా తిరుమల ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు


**పిడుగురాళ్ల, జనవరి 1 ప్రభాతవార్త:** గుంటూరుకు చెందిన గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యాన గుంటూరులోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్ - 16, అండర్ - 14, అండర్ - 12 బాల బాలికల విభాగాల్లో పిడుగురాళ్లకు చెందిన తిరుమల ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు తమ సత్తా చాటి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ నరేష్ తెలిపారు. అండర్ - 16 విభాగంలో బాలురు రిలేలో విజేతగా నిలవగా లాంగ్‌జంప్ 2వస్థానం, షార్ట్‌పుట్‌లో 3వ స్థానం, బాలికలు ఖోఖో, షార్ట్‌పుట్, లాంగ్‌జంప్, 80మీటర్ల రన్నింగ్‌లో విజయం సాధించగా రిలేలో రెండోస్థానంలో నిలిచారన్నారు. అండర్ - 14లో షార్ట్‌పుట్, రిలే, 80 మీటర్ల రన్నింగ్‌లో బాలురు మూడోస్థానం, రిలేలో బాలికలు మూడోస్థానం, అండర్ - 12లో బాలికలు మెడిసిన్ బాల్‌లో విజేతగా, రన్నర్‌గా, రిలేలో 2వస్థానం, బ్రాడ్‌జంప్‌లో 2, 3 స్థానాల్లో, బాలురు రిలేలో 2వ స్థానం, మెడిసిన్ బాల్‌లో విన్నర్స్, రన్నర్స్, బ్రాండ్‌జంప్‌లో విన్నర్స్, రన్నర్స్‌గా నిలిచినట్లు చెప్పారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ నరేష్‌తోపాటు డైరెక్టర్ బొల్లా గిరిబాబులు అభినందించారు.



# ఎస్ఆర్ఎం వర్సిటీలో గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్

## -రాష్ట్ర ప్రభుత్వ సహకారం కోరిన వర్సిటీ వర్గాలు

**మంగళగిరి,జనవరి 1,ప్రభాతవార్త :** రాష్ట్రంలో మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌ను నిర్వహించడానికి ఏపిఎస్ఆర్ఎం యూనివర్సిటీ సిద్ధమవుతుంది.ఫిబ్రవరి రెండో వారంలో రెండు రోజులపాటు ప్రతిష్టాత్మకంగా గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌ను నిర్వహించాలని యూనివర్సిటీ నిర్ ్ణయించింది.గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి,నిల్వ,అప్లికేషన్లలో ఆవిష్కరణలు,సవాళ్లు,భవిష్యత్తు అవకాశాలపై సమగ్రంగా చర్చించేందుకు వీలుగా సమ్మిట్‌ను కొనసాగించాలని చూస్తోంది.ఎస్ఆర్ఎం గ్రూప్ రిసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య నారాయణరావు,ఎస్ఆర్ఎం గ్రూప్ చీఫ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ జానకీ రామన్‌లు ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్ళి సమ్మిట్ నిర్వహణ గురించి అక్కడి అధికారులతో చర్చించారు.మార్చి 21,22తేదీల్లో సమ్మిట్‌ను నిర్వహించడం బాగుంటుందని మొదటి రోజు ముఖ్యఅతిథిగా చంద్రబాబు హాజరై సమ్మిట్‌ను ప్రారంభించాలని కోరారు.గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ గురించి సీఎస్‌తో చర్చించింది.సమ్మిట్ నిర్వహణకు ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అవసరమని కోరింది.ఇందుకు సీఎస్ విజయానంద్ సమ్మతించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు గ్రీన్ హైడ్రోజన్ క్విజ్ పోటీలు నిర్వహించనున్నామని ప్రొఫెసర్ నారాయణరావు తెలిపారు.చీఫ్ మినిస్టర్ కార్యాలయానికి వెళ్లి అధికారులతో చర్చించిన ఎస్ఆర్ఎం బృందంలో ప్రొఫెసర్ పార్థసారధి డాక్టర్ సుజిత్ కల్లూరి కూడా ఉన్నారు.



# నకరికల్లు తెదేపా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**నకరికల్లు, జనవరి 1 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నకరికల్లులో ఉన్న తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో 2025 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌర్యయ్య కొత్త సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రానికి వరం అన్నారు. ఆయన అన్ని రంగాలను ప్రగతిపథంలో నడిపేందుకు అద్భుతమైన ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం అన్ని రంగాలను నాశనం చేసిందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు తిరిగి ఆయా రంగాలను అభివృద్ధి చేసేందుకు ఒక వైపు కృషి చేస్తూ రెండవ వైపు సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని తెలియజేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో నూతన సంవత్సరం ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌర్యయ్య అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాసరావు, రాజు, కోటేశ్వరరావు, రవీంద్రారెడ్డి, చంద్రారెడ్డి, చాలు, వెంగళరెడ్డి, లక్ష్మయ్య, మహేంద్ర, బాలాజీనాయక్, కంటు శ్రీను, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలో మాజీ కౌన్సిలర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ

**నరసరావుపేట, జనవరి 1 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో బుధవారం మాజీ కౌన్సిలర్, మాతాశ్రీ హాస్పటల్ డైరెక్టర్ ఏలూరి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఏడాది నూతన సంవత్సరం రోజున నిర్వహించే సేవ కార్యక్రమాలు, ద్విచక్ర వాహన ర్యాలీ సాంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా కొనసాగించామని ఆయన తెలిపారు. తమ రాజకీయ గురువు అయిన మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డిని కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్ధిలో తమవంతు సహాయ సహకారాలు ప్రభుత్వాలు ఉన్నా లేకపోయినా కొనసాగిస్తామన్నారు. అదే విధంగా పేదలకు అవసరమైనటువంటి సహాయాన్ని అందజేస్తామన్నారు. ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తమ అభిమానులకు ఏలూరి సుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలి

## -డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దాన్ని చేరేవిధంగా ప్రణాళికా బద్దంగా ముందుకు సాగాలని ఎన్ఎన్‌టి స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు సూచించారు. స్థానిక సాయినగర్‌లోని స్కూల్‌లో నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు సమయం దగ్గరపడుతుండడంతో విద్యార్థులు ప్రణాళికా బద్దంగా ముందుకు సాగాలన్నారు. ఉన్న సమయాన్ని వృధా చేసుకోకుండా కాలము విలువను గుర్తించి ముందుకు సాగాలన్నారు. పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పఠనానికి ఎక్కువ సమయాన్ని కేటాయించు కోవాలన్నారు. నూతన సంవత్సరంలో విద్యార్థులందరి లక్ష్యం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించడమే నన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు, ఆశయాలను దృష్టిలో ఉంచుకొని చదవాలన్నారు. విద్యార్థులకు ఏ సబ్జెక్టు కష్టమో తెలుసుకొని, కష్టమైన సబ్జెక్టుకు ఎక్కువ సమాయాన్ని కేటాయించాలన్నారు. కష్టపడినప్పుడే ఫలితమనేది ఉంటుందన్న సత్యాన్ని ప్రతి విద్యార్థి గుర్తించాలన్నారు. నూతన సంవత్సర కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి వెలనాటి రామదాసు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# విజ్ఞాన్స్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ లారా, విజ్ఞాన్స్ ఫార్మసీ, విజ్ఞాన్స్ జూనియర్ కాలేజీలలోని విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కోటి ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్న తస్థానాలను అధిరోహించేందుకు సరికొత్త మార్గాలను అన్వేషించాలన్నారు. నూతన టెక్నాలజీలపై అవగాహన పెంచుకున్న విద్యార్థులకు మాత్రమే భవిష్యత్‌లో ఉన్నత ఉద్యోగాలు దక్కుతాయన్నారు. 2025 సంవత్సరంలో విద్యార్థులు కష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని...వాటిని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో 2025వ సంవత్సరానికి గాను తీర్మానించిన ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యతంతో పాటు పరిశోధనాత్మక ఆలోచనలు కలిగిన విద్యా విధానం ఉండాలని తెలిపారు. కార్పోరేట్ ప్రపంచంలో యువతకు విస్తృత అవకాశాలున్నాయి, వాటిని సాధించేందుకు అవసరమైన సామర్థ్యాన్ని పెంపొందించ ుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేక్‌ను కట్ చేశారు. నూతన సంవత్సర వేడుక కార్యక్రమంలో వర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, మాజీ డీజీపి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్ మాలకొండయ్య, లారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.మోహనరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**నరసరావుపేట, జనవరి 1 ప్రభాతవార్త :** మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో బుధవారం 2025 నూతన సంవత్సర వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణంలోని పలు వార్డుల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో వేడుకలకు హాజరయ్యారు. ప్రత్యేకంగా పూలమాలలు, బోకెలు, మిఠాయిలు తీసుకుని వచ్చి మాజీ ఎమ్మెల్యేకు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ తన పై అభిమానంతో అన్నీ గ్రామాల నుండి, వార్డుల నుండి తరలి వచ్చిన పార్టీ శ్రేణులకు, అభిమానులకు శుభకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో బలమైన ప్రతిపక్షంగా నిలిచి హామీల అమలుకై పోరాటాలు చేస్తామన్నారు. ఎవ్వరూ అధైర్యపడవద్దన్నారు. ఖచ్చితంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఎదుగుతుందన్నారు. రాబోయే కాలంలో రాష్ట్రానికి తిరిగి వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అవుతారని కష్టలు ఎల్లకాలం కష్టాలు ఉండబోమని మంచి రోజులు వస్తాయన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.ఆయనను కలిసిన వారిలో స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, రాజకీయ ప్రతినిధులు, వివిధశాఖల అధికారులు ఉన్నారు.



# గిరిజన సంక్షేమ బాలుర హాస్టల్‌లో నూతన సంవత్సర వేడుకలు

**చిలకలూరిపేట, జనవరి1, ప్రభాతవార్త:** పట్టణంలోని పురుషోత్తమపట్నంలో ఉన్న గిరిజన సంక్షేమ బాలుర వసతిగృహంలో బుధవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి విద్యార్ది బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్ది సంఘాల నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, దాసరి హేమంత్, యధు, హర్ష, రఘురాం, యాసిన్ ప్రశాంత్, శ్రీనివాస్, హనుమంతు, లిఖీత్, సాయి, శ్రీనాద్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సరం అందరికీ శుభాన్ని కలిగించాలి

## -వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** ఏ నూతన సంవత్సరాది ప్రతి ఒక్కరి కుటుంబంలో శుభాలను కలిగించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారం అనేది ఎవరికీ శాశ్వితం కాదని, మళ్ళీ మనందరికీ మంచి రోజులు వస్తాయని కార్యకర్తలకు, నాయకులకు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు అంబటిని కలిసి శాలువాలతో, బొకేలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు, చేబ్రోలు ఎంపిపిలు భవనం పద్మలీల, కొక్కిలిగడ్డ సాహితి, వైస్ ఎంపిపి అంబటి రాఘవయ్య, సర్పంచులు చుండూరు వీరయ్య, ముద్రబోయిన తిరుపతయ్య,పిల్లి మాణిక్యరావు, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, నాయకులు లంకపోతు పిచ్చిరెడ్డి, చాగంటి మురళీ, వట్టిప్రోలు రంగారావు, షేక్ నాజర్, పీర్‌సాహెబ్, ముక్కాల విజయబాబు తదితరులున్నారు.



# కోరేగావ్ మృత వీరులకు ఘన నివాళి

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** భీమా కోరేగావ్ మహర్ మృత వీరులకు అన్ని దళిత సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఐలాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహాత్మాజ్యోతి రావ్ పూలే విగ్రహం వరకు నినాదాలు చేసుకొంటూ వెళ్ళి, తిరిగి అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మృత వీరుల త్యాగాలను స్మరిస్తూ ప్రసంగించారు. మహారాష్ట్రలోని పూణే జిల్లా, భీమానది ఒడ్డున ఉన్న కోరేగావ్ గ్రామంలో 1818 జనవరి ఒకటో తేదీన బ్రిటీష్ ఇండియా సైన్యానికి, బ్రాహ్మణీయ భావజాల పీష్వా సైన్యానికి భీకరయుద్ధం జరిగింది. 28వేలీ పీష్వా సైన్యంపై ఎనిమిది వందల మంది బ్రిటీష్ సైన్యంలో ఎక్కువ మందిగా ఉన్న దళితులు(మహర్)వీరోచితంగా పోరాడి పీష్వా సైన్యాన్ని తరిమికొట్టారని చెప్పారు. ఆ యుద్ధంలో మరణించిన 49మందిలో 22మంది మహర్ దళితులున్నారన్నారు. ఈ 49మందితో బ్రిటీష్ ప్రభుత్వం కోరేగావ్‌లో ఒక విజయస్థూపాన్ని నిర్మించిందన్నారు. ఆ విజయస్థంభం వద్దకు వెళ్ళి దళితులు మహర్ వీరులను స్మరించు కుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం నాయకులు డాక్టర్ తుమాటి రాజారావు, మానవ హక్కుల వేదిక నాయకులు జిఎస్ రాయెల్, ద్రవిడ సమ్మేళనం ట్రస్ట్ ఛైర్మన్ ఆకురాతి మురళీకృష్ణ, కుల నిర్మూలనా పోరాట సమితి నాయకుడు తోడేటి శ్రీనివాస్, మన్నెం కిషోర్, బలగాని వెంకటేశ్వర్లు, షేక్ సుబాని, తమనం ఆనంద్, హేమంత్, మస్తాన్‌రావు, విజయ్‌కుమార్, గంటా రాజేంద్ర, గేరా శ్రీను, ఆరేటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.



# సమాజ హితం కోసం సమయాన్ని వెచ్చిద్దాం

**గుంటూరు కల్చరల్,జనవరి 1,ప్రభాతవార్త :** జీవితం చాలా చిన్నదని,ఎవరి జీవితం ఎప్పుడు సమాప్తం అవుతుందో ఎవరికి తెలియదని విలువలతో గడపటానికి శాయశక్తులా ప్రయత్నిద్దామని సమాజహితం కోసం సమయాన్ని వెచ్చిద్దామని అవగాహన సంస్థ సభ్యులు నూతన సంవత్సర వేడుకల్లో ప్రతినబూనారు.స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ సంస్థ సభ్యులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలోనికి అడుగుపెట్టే ముందు మనం గతాన్ని నెమరువేసుకొని జాగృతం అయ్యే అవకాశం ఉందనే విషయాన్ని గుర్తించాలన్నారు.


# రెవెన్యూ సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచటమే లక్ష్యం : తహశీల్దార్

**యడ్లపాడు, జనవరి 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజలు మరియు రైతులకు రెవెన్యూ పరంగా అందించే సేవలను వారికి అందుబాటులోకి తీసుకువచ్చి వారి సమస్యలను పరిష్కరించే విధంగా అందరూ చొరవ చూపాలని తహశీల్దార్ జె విజయశ్రీ పేర్కొన్నారు. కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్‌చేసి ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం యొక్క రాష్ట్ర పల్నాడు జిల్లా మరియు మండలాలకు సంబంధించిన నూతన సంవత్సర గోడ ప్రతులను అవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ ఎన్ అనురాధ, ఎపివిఆర్‌వో అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కెవె చారి, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర సందర్భంగా భక్తులతో నిండిన దేవాలయాలు

**యడ్లపాడు, జనవరి 1, ప్రభాతవార్త :** నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని ప్రధాన దేవాలయాలతోపాటు బోయపాలెం గ్రామంలో ఉన్న శ్రీ హరిహర క్షేత్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి, పార్వతీదేవి అమ్మవార్లను, శ్రీ శ్రీతారామాలయ దేవస్థానంలోను దేవతామూర్తులను ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. భక్తులు తెల్లవారుజాము నుండే విచ్చేసి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని పలు శివాలయాలు మరియు శ్రీ షిరిడీసాయి బాబా దేవాలయాలలో భక్తులు ప్రత్యేకపూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేకువజాము నుండే ప్రత్యే అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అయా దేవాలయాల పరిధిలో ప్రత్యేక ఏర్పాట్లు గావించారు.



# నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికిన మండల వాసులు

**యడ్లపాడు, జనవరి 1, ప్రభాతవార్త :** 2024 పాత సంవత్సరానికి గుడ్‌బై చెపుతూ 2025వ సంవత్సరాన్ని ఘనంగా స్వాగతం పలుకుతూ పలు గ్రామాలలో అనందోత్సవాలతో హోరెత్తించారు. గ్రామాలలో మంగళవారం రాత్రి నుంచే మహిళామణులు పాత సంవత్సరానికి గుడ్‌బై చెపుతూ నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలుపుతూ వారి భావాలను ముగ్గుల రూపంలో సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామాలలో అర్ధరాత్రే నూతన సంవత్సరం అరంభంకాగానే ఒకరికి ఒకరు అలింగనం చేసుకుంటూ అనందాలను వెలిబుచ్చారు. నూతన సంవత్సరం ఉదయం నుండే ఎవరికి వారు వారి ఇష్టదైవాల దేవాలయాలకి కుటుంబ సమేతంగా వెళ్ళి దైవదర్శనాలు నిర్వహించారు. భక్తులు దేవాలయాలకు భారీగా తరలివచ్చి గడచిన పాత సంవత్సరపు చెడులను తొలగించి నూతన సంవత్సరం అనందోత్సవాలతో సాగిపోవాలని పలువురు దేవుడిని ప్రార్ధించటం జరిగిందని తెలుపుతున్నారు. మండల కేంద్రంలోని అన్ని ప్రదాన కార్యాలయాలలో కేక్ కట్ చేసి అభినందనలు తెలుపుకున్నారు.




# నూజెండ్లలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**నూజెండ్ల, జనవరి1, ప్రభాతవార్త:** 2025 నూతన సంవత్సర వేడుకలు మండలకేంద్రమైన నూజెండ్లతోపాటు మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. యువత కేరింతలు కొడుతూ పాత ఏడాదికి వీడ్కోలు పలుకి నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. మండల పరిషత్ అధ్యక్షులు మేడం జయరామిరెడ్డి వేడుకల్లో పాల్గొని ప్రజలు నూతన ఏడాది శుభాకాంక్షలు చెప్పారు. పలువురు నాయకులు, కార్యాలయ సిబ్బంది ఎంపిపి జయరామిరెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**చిలకలూరిపేట, జనవరి1, ప్రభాతవార్త:** పట్టణంలోని పండరీపురంలో నివాసం ఉంటున్న జిడిసిసిబి మాజీ ఛైర్మన్ మానం వెంకటేశ్వర్లు ఇంటి వద్ద బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానం వెంకటేశ్వర్లుతో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి షేక్ కరిముల్లా, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్లు నెల్లూరి సదాశివరావు, ఎస్ఎస్ సుభాని, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్‌ఖాన్, చిలకలూరిపేట మండల టిడిపి అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, గుర్రం నాగపూర్ణచంద్రరావు తదితరులు పాల్గొని కెక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియచేశారు.



# జైన్ హైస్కూల్లో అంబరాన్ని అంటిన నూతన సంవత్సర వేడుకలు

**గుంటూరు విద్య,జనవరి 1,ప్రభాతవార్త :** 2025వ సంవత్సరం ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని జైన్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ మున్ను అన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి .జైన్ హైస్కూల్ డైరెక్టర్ మహ్మద్‌మున్ను మాట్లాడుతూ 2024లో ప్రజలకు చేదు తీపి జ్ఞాపకాలు మిగల్చగా ఈ ఏడాది ప్రజలకు అన్ని శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా తమ జైన్ హైస్కూల్ విద్యార్థులు 2023-24 విద్యాసంవత్స రానికి అత్యధు ్భత ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తములుగా రాణించారని ఆయన పేర్కొన్నారు.2024-25 విద్యా సంవత్సరంలో కూడా తమ జైన్ హైస్కూల్ విద్యార్థులు 10పరీక్షలతో పాటు అన్ని రకాల పోటీ పరీక్షలు,క్రీడా సాంస్కృతిక పోటీల్లో కూడా అధు ్భతమైన ప్రతిభను చాటి గుంటూరు జిల్లాలోనే నెంబర్‌వన్‌గా నిలిచేందుకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతామని డాక్టర్ మున్ను చెప్పారు.కార్యక్రమంలో జైన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ ఇంకా ఇతర ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మత సామరస్యాన్ని కాపాడడమే విధి

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** అన్ని మతాలు సమానమేనని, మత సామరస్యాన్ని కాపడడమే ధ్యేయంగా తన కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నట్లు మనుప్రోలు ఏడుకొండలు అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన రైతు ఏడుకొండలు ప్రతి ఏటా నూతన ఆంగ్ల సంవత్సరాది నాడు తన వద్ద ఉన్న రెండు పొట్టేళ్ళను టైరు బండికి కట్టించి గ్రామంలోని దేవాలయాలు, చర్చిలు, మసీదులలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తూ మత సామరస్యాన్ని కాపాడుతున్నాడు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ మనమంతా భారతీయులమేనని, ఇక్కడ ఉన్న అన్ని మతాలవారు, కులాల వారు అన్నదమ్ముల్లా, అక్కచెల్లెల్లా జీవిస్తున్నారని, ఇలాంటి మత సామరస్యం ఎల్లవేళా ఉండాలన్న ఆకాంక్షతోనే తాను ప్రతిఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏ మతమైనా, ఏ కులమైనా ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని చెప్తున్నాయని, మనలోని స్వార్ధాన్ని విడిచిపెట్టి పొరుగువాడికి సహాయపడాలన్నారు. సమాజ హితానికి సంబంధించిన కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ చేయాలన్నారు. సమాజాభివృద్ధి జరిగినప్పుడే అసమానతలు తొలిగిపోతాయన్నారు.




# షెడ్యూల్డ్ కులాల సోషల్ ఆడిట్ గడువు పెంపు

**గుంటూరు విద్య జనవరి 1,ప్రభాతవార్త :** షెడ్యూల్డ్ కులాల సర్వే గురించి సోషల్ ఆడిట్‌కు సంబంధించి ఇప్పటికే అన్ని గ్రామ,వార్డు సచివాలయాల్లో ఎస్సీ కులాల వివరాలు ప్రజల సామాజిక తనికీ కోసం అందుబాటులో ఉంచబడ్డాయి.ఈ లిస్టుపై అభ్యంతరాలు తెలియజేయడానికి 30 డిసెంబర్2024తో సమయం ముగిసింది.అందువల్ల ప్రజలకు మరింత సమయం ఇవ్వడానికి అభ్యంతరాలు స్వీకరణకు జనవరి 7వరకు సమయం పెంచబడిందని గుంటూరు జిల్లా,సాంఘీక సంక్షేమ శాఖ, ఉపసంచాలకులు డి.మదుసూదనరావు తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## మండలనేని చరణ్‌తేజకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్లంబర్స్ యూనియన్ సభ్యులు

**చిలకలూరిపేట,జనవరి1,ప్రభాతవార్త:** జనసేన పార్టీ యువనాయకుడు మండలనేని చరణ్‌తేజకు నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకొని పలువురు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియచేశారు.



బుధవారం శ్రీ గంగాభవాని ప్లంబర్స్ యూనియన్ నాయకులు చరణ్‌తేజను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఏడాది 2024 అందరికి ప్రత్యేకమని, గత ప్రభుత్వం అరాచక పాలన నుంచి జనానికి విముక్తి లభించిందని అన్నారు. అదే విధంగా కూటమికి అఖండ విజయాన్ని కట్టబెట్టిందన్నారు. కొత్త ఏడాది కూటమి సర్కారు మార్పులను తీసుకువచ్చి బాదితులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎన్ పిచ్చేశ్వరరావు, కోశాధికారి కుప్పాల శ్రీనివాసరావు, రమేష్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిడుబ్రోలులో పొలం పిలుస్తోంది

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పొన్నూరు పట్టణం, నిడుబ్రోలు గ్రామాలలో బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పొలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వరి పరిశోధన రకాలైన ఆర్జీయల్-7034, ఆర్జీయల్-7039 రకాలు మేలైన దిగుబడులను ఇస్తున్నట్లు చెప్పారు. ఈ రకాలు అగ్గి తెగులు, పాముపొడ తెగులు, సుడిదోమ తెగుళ్ళ నుంచి తట్టుకునే లక్షణాలు కలిగి ఉన్నట్లు చెప్పారు. ఇవి 140నుంచి 145రోజుల్లో పంట చేతికొస్తుందన్నారు. ఎకరాకు 30 బస్తాల నుంచి 36 బస్తాల వరకు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ రెండు పంటలను నిడుబ్రోలుకు చెందిన రైతు నన్నపనేని శివరామకృష్ణ పొలంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పరీక్షించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లాం శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.వెంకటలక్ష్మి, మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రియాంక, సురేష్‌బాబు, రైతులు రంగనాయకులు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అంబటిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ రూత్‌రాణి

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణను మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ పటిష్టత తదితర విషయాల గురించి వారిరువురు చర్చించారు. ప్రస్తుత ప్రభుత్వం యొక్క పనితీరు గురించి కూడా వారు చర్చించుకున్నారు. ఇటీవల వైకాపా ఆధ్వర్యంలో జరిగిన రెండు ప్రభుత్వ వ్యతిరేక కార క్రమాలకు సంబంధించిన విషయాలపై కూడా చర్చించుకున్నారు.రానున్న కాలంలో పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుదామని అంబటి సూచించారు.



## కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్లు ఆవిష్కరణ

**నరసరావుపేట, జనవరి 1 ప్రభాతవార్త :** కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కాపు సంఘం అధ్యక్షులు పోతుల శంకర్‌తో పాటు రాధా రంగా మిత్రమండలి నాయకులు రాము, నాగరాజు, గుప్తా శ్రీకాంత్, అద్దేపల్లి ఆనంద్, కాసా లక్ష్మీకుమార్, జయరాం, గోవిందు, చౌదయ్య, తిరుపతిరావు, రామ్మోహన్‌రావు కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ కాపు సామాజికవర్గం విద్య, వ్యాపార, ఉద్యోగ రంగాలలో ఉన్నతంగా ఎదగాలన్నారు. ఐక్యతతోనే సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. వంగవీటి మోహన్‌రంగా వంటి పోరాటయోధుని స్ఫూర్తితో కాపులు ముందుకు వెళ్ళాలన్నారు. నూతన సంవత్సరంలో డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు మంచి జరగాలని సంఘం నాయకులు ఆకాంక్షించారు.




## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫాని

**చిలకలూరిపేటటౌన్,జనవరి1,ప్రభాతవార్త:** పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం కొత్త నిర్ణయాలతో,సరికొత్త ఆలోచనలతో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ముందుగా సాగుతుండటం అభినందనీయమని అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలను రఫాని తెలియచేశారు. శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నాయకత్వంలో వారి సహాయ, సహకారాలతో పట్టణ అభివృద్ధి కొత్త పుంతలు తొక్కాలని ఆకాంక్షిస్తున్నట్లు రఫాని తెలిపారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది మరియు టిడిపి నాయకులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ అబ్దుల్ రహీం, ఆర్వో సుబ్బారావు, ఎఈ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్లు నెల్లూరి సదాశివరావు, ఎస్ఎస్ సుభాని, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, ముల్లా కరిముల్లా, తోట బ్రహ్మాస్వాములు, రియాజ్, నాగపూర్ణ చంద్రరావు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## సాతులూరు గ్రామ సచివాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**నాదెండ్ల,జనవరి1,ప్రభాతవార్త:** మండలం లోని సాతులూరు గ్రామ సచివాలయంలో బుధవారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మండల అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని, నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాతులూరు గ్రామ సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

చెరుకుపల్లి, జనవరి 1, ప్రభాతవార్తః నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని రాజకీయ ప్రముఖులు, ఉద్యోగులు, ప్రజలు శుభాకాంక్షలు, పరిచయ కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయగా ప్రజలు అధికారులకు, నాయకులకు నూతన సంవత ్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు సమాయాత్తం కావటంతో తెల్లవారు జాము నుంచి మండలంలో నూతన సంవత్సర వేడుకల హడావుడి నెలకొంది. ఈ సందర్భంగా పలు ప్రార్థనా మందిరాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయం

### -ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, జనవరి 1 ప్రభాతవార్త :** నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన తొలి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలిచిందన్నారు. పల్నాడు జిల్లాలో మొట్టమొదటిసారిగా పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యల్లమంద గ్రామానికి వచ్చి నేరుగా పెన్షన్లు



నూతన సంవత్సరం కావడంతో ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం 24 గంటల పాటు శ్రమిస్తానని తెలిపారు. రాష్ట్రంలో గడిచిన ఐదేళ్ళ కాలంలో వైకాపా అన్ని వ్యవస్థను నాశనం చేసిందన్నారు. అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తుందన్నారు. అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ అభివృద్ధికి సిఎం చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులతో పాటు వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

## సుపరిపాలన అందిస్తాం

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్


పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లేసిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకొంటామని, రాష్ట్రంలో సుపరిపాలన అందించే దిశగా అడుగులు వేస్తామని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను పక్కాగా అమలు చేస్తామన్నారు. వైకాపా నాయకులు చెప్పే



మాటల్లో వాస్తవం లేదన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనత వైకాపాకే దక్కుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు ఆ విషయాన్ని ప్రజలు నమ్మి అధికారాన్ని కట్టబెట్టారన్నారు. నియోజకవర్గంలో ప్రజలు తనకు ఎంతో మద్దతుగా నిలిచారని, ఎప్పుడూ లేని విధంగా అత్యధిక మెజార్టీతో తనకు అండగా నిలిచారన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ అవసరమున్నా తాను ముందుంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన చింతలపూడిలో బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా నరేంద్ర ఇంటి వద్ద పండుగ వాతావరణం నెలకొంది. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున అభిమానులు, నాయకులు, కార్యకర్తలు నరేంద్ర ఇంటికి వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పలుశాఖల అధికారులు, అనధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే నరేంద్ర చేతుల మీదుగా కేక్ కట్ చేయించి కార్యకర్తలకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు ఎమ్మెల్యేకి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ఫారూక్ షూబ్లి, బీసీ నాయకుడు కొండిబోయిన బ్రహ్మయ్య, పోలుబోయిన ఏడుకొండలు, తైలం సూరిబాబు, సయ్యద జాఫర్, షేక్ మెమన్‌బాషా, షేక్ ఖాదర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు

**కారంపూడి, జనవరి 1 ప్రభాతవార్త:** మండలంలో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త వత్సరానికి ఆహ్వానం పలుకుతూ అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార వర్గాలు ప్రజలు ఒకిరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాలల్లో సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థుల ఆటపాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. నూతన సంవత్సరం సందర్భంగా దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు జరిపారు. 2025 సంవత్సరం అందరికీ శుభం కలగాలని కోరుకున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు మండలంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. గతానికి భిన్నంగా ఈ ఏడాది డీజేలు, టపాసుల మోతలు, బైక్ రైడ్స్ వంటి వాటిని పూర్తిగా నిషేధించారు. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ టీవీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్సై వాసు మండలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, మిత్రుల మధ్య ఆత్మీయంగా సంబరాలు జరుపుకున్నారు.



## దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు

**రెంటచింతల, జనవరి 1 ప్రభాతవార్త:** నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ మంగళవారం రాత్రి మండల వాసులు బాణాసంచా పేల్చి రంగవల్లులు వేసి కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. కొత్త సంవత్సరం ఆడుగిడే క్షణాలను నూతనోత్సాహంతో ఆస్వాదించారు. జనం పెద్దఎత్తున కేకులు, పూలమొక్కలు, పుష్పగుచ్ఛాలు కొనుగోలు చేశారు. పలుచోట్ల కేకులు కోసి ఆనందాన్ని పంచుకున్నారు. వెల్లివిరిసిన ఆనందోత్సవాల నడుమ కొత్త ఏడాది 2025కు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సాదరస్వాగతం పలికారు. ఉల్లాసభరిత వాతావరణంలో ఉత్సాహం నింపే కార్యక్రమాలను తిలకిస్తూ నూతన సంవత్సర ఆగమనం కౌంట్‌డౌన్ క్షణాలను మధురానుభూతిగా మలచుకున్నారు. పసందైన విందులను ఆస్వాదిస్తూ స్వాగత నృత్యాలతో ఆనంద తీరాలను చవిచూశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి రెంటచింతలలోని కానుకమాత దేవాలయం, లూథరన్ చర్చిలలో ప్రత్యేక క్రైస్తవ ఆరాధనలు నిర్వహించారు. నూతన ఏడాది ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ విచారణ గురువులు, పాస్టర్లు ప్రార్థనలు చేశారు.



## మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**రాజుపాలెం, జనవరి 1 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెంతో పాటు పరిసర గ్రామాల్లో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వేడుకలలో భాగంగా మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. పలు ఆలయాలను, ప్రార్థనా మందిరాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ప్రజలు ఉదయాన్నే తలంటుస్నానాలు ఆచరించి ఆలయాలకు వెళ్లి స్వామివార్లకు, అమ్మవార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అలాగే క్రైస్తవ సోదరులు ప్రార్థనా మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదే విధంగా స్నేహితులు, బంధువులు అందరూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు. నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు ప్రసాధించాలని భగవంతుణ్ణి వేడుకున్నట్లు తెలియజేశారు.

## నరసింహారావుకు శుభాకాంక్షలు తెలిపిన సిఐ, ఎస్ఐలు

**సత్తెనపల్లి, జనవరి 1 ప్రభాతవార్త :** సత్తెనపల్లి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బగ్గి నరసింహారావుకు బుధవారం పట్టణ సి.ఐ. బి.బ్రహ్మయ్య, అమరావతి ఎస్.ఐ.లు అమీర్, రాజశేఖర్‌లు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు బగ్గి నరసింహారావుకు పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం బగ్గి నరసింహారావు మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకున్నట్లు తెలియజేశారు.



## పట్టణాభివృద్ధే లక్ష్యం

### -ఛైర్‌పర్సన్ టి రాధికరమేష్

**తెనాలి, జనవరి 1 (ప్రభాతవార్త) :** ప్రణాళికా బద్ధమైన పట్టణాభివృద్దిలో ప్రజలు రెట్టించిన ఉత్సాహంతో నూతన సంవత్సరంలో అందరూ కలసి రావాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్ పట్టణ ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాజరు పేటలోని ఛైర్‌పర్సన్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఛైర్‌పర్సన్ రాధికారమేష్ దంపతులు నూతన సంవత్సర కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది అభిమానులు శాలువాలతో పూలమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా ఒక లక్ష్యంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి పురపాలక సంఘం చేపట్టే చర్యలకు ప్రజల సహకరించాలని కోరారు. మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న మాట్లాడుతూ తెనాలి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ తోడ్పడాలన్నారు. అనంతరం క్యాలెండర్‌ను, తెనాలి పురపాలక సంఘ డైరీని ఛైర్‌పర్సన్ రాధిక రమేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీపతి, ఇంజనీర్ ఆకుల శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్లు, మున్సిపల్ మేనేజర్ చండీ దేవసేన, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీమన్నారాయణ, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## 3న అవగాహనలో జాతీయ,అంతర్జాతీయ రాజకీయాలపై విశ్లేషణ సభ

గుంటూరు కల్చరల్,జనవరి 1,ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 25సంవత్సరాల నుండి ప్రతి ఏడాది మొదట్లో నిర్వహిస్తున్న గత సంవత్సర జాతీయ,అంతర్జాతీయ రాజకీయ విశ్లేషణ సభను జనవరి 3వ తేదిన నిర్వహించనున్న జనవరి 3వ తేది శుక్రవారం సాయంత్రం 6గంటలకు అవగాహన కార్యాలయంలో నిర్వహించే ఈ విశ్లేషణ సభలో ప్రధాన విశ్లేషకులు ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పాల్గొంటారన్నారు.ఆసక్తిగల వారందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## మాజీమంత్రి కాసు క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సవ వేడుకలు

**నరసరావుపేట టౌన్, జనవరి 1 ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి క్యాంప్ కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి కాసును కలిసేందుకు నాయకులు, అభిమానులు తరలివచ్చారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చారు. పల్నాడు ప్రాంత అభివృద్ధిలో తాము చేసిన కృషిని గుర్తు చేశారు. తమ కుటుంబంపై చెరగని అభిమానాన్ని తెలియజేసే వారికి భగవంతుడు సుఖ సంతోషాలను అందించాలని, రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సరం అన్ని విధాలా కలిసి రావాలని, రైతులు పంటలు బాగా పండి సంతోషంగా ఉండాలని మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి ఆకాంక్షించారు.



## పెన్షనర్స్ లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి : ఎస్టీవో

**మంగళగిరి,జనవరి 1,ప్రభాతవార్త :** స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో సబ్‌ట్రెజరీ అధికారులు ఏ.శ్యాంబాబు,బి.శేషసాయిలను ఏపి పెన్షనర్ అసోసియేషన్,మంగళగిరి శాఖ నాయకులు కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్టీవో శ్యామ్‌బాబు మాట్లాడుతూ నేటి నుంచి పెన్షనర్స్ నుంచి లైఫ్ సర్టిఫికేట్లు తీసుకోవడం జరుగుతుందన్నారు.పెన్షనర్స్ జీవన ప్రమాణ యాప్‌ద్వారా ట్రెజరీలో నమోదు చేసుకోవాలన్నారు.సబ్ ట్రెజరీ కార్యాలయం ఆవరణలో ఏస్టీవో గది నిర్మాణానికి సహకరించిన అసోసియేషన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.గోపిరెడ్డి, పి.సత్య నారాయణ, అసోసియేట్ అధ్యక్షులు బాపనపల్లి వీరాంజ నేయులు, కోశాధికారి కుమారస్వామి ,అసోసియేషన్ ప్రతినిధులు అందే కనకలింగేశ్వ రరావు,బాలకృష్టన తదితరులు పాలొ న్నారు.తొలుత పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేటెడ్ అధ్యక్షులు బాపనపల్లి వీరాంజనేయులు నూతన సంవత ్సరం సందర్భంగా పెన్షనర్స్‌కు మిఠాయిలు, పెన్నులు పంపిణీ చేశారు.



## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**రేపల్లె(నిజాంపట్నం), జనవరి 1, ప్రభాతవార్తః** ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను పట్టణ, మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల, పట్టణ ప్రజలు దేవాలయాలలో, మసీద్‌లలో, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వివిధ రాజకీయ పార్టీల అభిమానులు, కార్యకర్తలు తమ నాయకులకు అభినందనలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుభిక్షంగా ఆనందంగా, సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. అర్ధరాత్రి యువత కేరింతల మధ్య కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. పట్టణంలోని తెదెపా కార్యాలయంలో మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ నూతన సంవత్సరంగా సందర్భంగా కేక్ కట్ చేశారు. మిఠాయిలను పంపిణీ చేశారు. రేపల్లె డివిజన్‌లోని వివిధ మండలాల తెదెపా, జనసేన, బిజెపి నాయకులు రేపల్లెకు వచ్చి అనగాని శివప్రసాద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రేపల్లె, నగరం, నిజాంపట్నం, పట్టణంలోని వివిధ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రవేటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, తదితరులు అనగాని శివప్రసాద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కృష్ణా పశ్చిమడెల్టా సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు పంతాని మురళీధరరావు, కొకి ్కలిగడ్డ వెంకటేశ్వరరావు, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## భర్తను హత్య చేసిన భార్య

**నిజాంపట్నం, జనవరి 1, ప్రభాతవార్త ః** భర్తను హత్య చేసిన భార్య సంఘటన మండలంలోని కొత్తపాలెంలో చోటు చేసుకుంది. అడవులదీవి ఎస్ఐ రవిశంకర్‌రెడ్డి కథనం ప్రకారం కొత్తపాలెంకు చెందిన ఒడుగు అమరేంద్ర, అరుణ ఇరువురు దంపతులు. ఇరువురికి సుమారు 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా భార్య భర్తల మధ్య విభేదాలు ఉన్నాయి. భర్త అమరేంద్ర తరచూ భార్యను కొడుతుండేవాడు. ఇది భరించలేని భార్య సుమారు 3 నెలల క్రితం పుట్టింటికి వెళ్ళింది. దీంతో అమరేంద్ర భార్య అరుణ పుట్టింటి వెళ్ళి కాపురానికి రావాల్సిందిగా కొరుతూ భార్యను కొట్టాడు. భరించలేని భార్య చెక్కపేడు తీసుకుని తలపై బాదటంతో అమరేంద్ర (38)అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రవిశంకర్‌రెడ్డి తెలిపారు.



## నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించిన జనసేన నాయకులు

**కారంపూడి, జనవరి 1 ప్రభాతవార్త:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జనసేన మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బూసా రామాంజనేయులు బుధవారం కారంపూడిలోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. 2025లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజవకర్గ ప్రజలకు జనసేన, కూటమి నాయకులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు కేసానుపల్లి కృష్ణ, కామేపల్లి ఏడుకొండలు, జనసేన నాయకులు ఎస్ఎంకే నాయుడు, బొజ్జయ్య, నరసింహారావు, షేక్ సైదావలి, సాయి, నాగబాబు, తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.



# సమిష్టి కృషితో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

**-శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ**

**బాపట్ల, జనవరి1ప్రభాతవార్త:** పాడిపంటలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖంగా ఉండాలని బాపట్ల శాసన సభ్యులు, వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయ అవరణలో అభిమానులు, కార్యకర్తల మధ్య బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా



నిర్వహించారు. తొలుత పార్టీ నాయకులు, కార్యకర్తల మద్య బారీ కేక్‌ను కట్‌చేసారు. ఉదయం నుంచే నియోకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ ప్రభుత్వ శాఖల అదికారులు వేగేశనకు పుష్పగుచ్చాలు, పూలమాలలతో, దుశ్శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత వేగేశన నరేంద్రవర్మ భారీ కేక్‌ను కట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 ప్రజలందరూ సుఖసంతోషాలతో సంపన్నవంతమైన జీవితాన్ని గడపాలని కోరారు. మీరుకోరుకున్న విజయతీరాలను అధిరోహించి మీమీ రంగాలలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. నూతన వరవడితో జీవితంలో మంచి అశయాలతో ముందుకుసాగా లన్నారు. చెడును వదిలి మంచి వైపు ప్రజలందరూ అడుగులు వేయాలన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు. అందరి సమిష్టి కృషితో బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామన్నారు. పార్టీమీద, తన మీద అభిమానంతో బాపట్ల నలుమూలల నుంచి తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. వేగేశన నరేంద్రవర్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి నియోజకవర్గ ప్రజలు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పోటీ పడ్డారు. వేగేశన పిలుపు మేరకు ప్రజలు, అధికారులు పూలదండలు, బుకేలకు బదులుగా విన్నూత్నంగా నోట్‌బుక్స్, పెన్నులుఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ వేడుకల్లో తెలుగుదేశంపార్టీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మండల పార్టీ అద్యక్షులు ముక్కామల శివ, నాయకులు , తానికొండ దయాబాబు, కావూరి శ్రీనివాసరెడ్డి, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, జనవరి 1 ప్రభాతవార్త :** రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఆయన



పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజావేదికలో నూతన సంవత్సరాల వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు పలు ప్రభుత్వశాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూల బొకేలు, శాలువాలు, పండ్లు, స్వీట్స్ అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకున్నట్లు తెలిపారు. పేదరికం లేని సమాజం, సంపద సృష్టి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అలాగే రైతులు పండించిన పంటలకు తగిన గిట్టుబాటు ధర కల్పించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ఈ కొత్త సంవత్సరంలో సరికొత్త లక్ష్యాలతో అన్నింటిలో విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కన్నా పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలి

**-మేయర్ కావటి శివ నాగ మనోహర్‌నాయుడు**

**గుంటూరు కార్పోరేషన్, జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్‌నాయుడు అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, కార్పోరేటర్లు, కోఆప్షన్‌సభ్యులు, వైకాపా నాయకులు మేయర్ మనోహర్ నాయుడును క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలబొకేలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ కార్పోరేటర్లు,



అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. 2024 లో కొందరికి ఒడి దుడుకులు ఏర్పడినా 2025 సంవత్సరం నందు అన్ని శుభాలే జరిగి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుణ్ణి వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పోరేటర్లు, ఓఆప్షన్ సభ్యులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, వైకాపా నాకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జైన్ హైస్కూల్‌లో అంబరాన్ని అంటిన నూతన సంవత్సర వేడుకలు


**గుంటూరు కార్పోరేషన్, జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సరం 2025 ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను అన్నారు. బుధవారం జైన్ హైస్కూల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక



కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. జైన్ హైస్కూల్ డైరెక్టర్ మొహమ్మద్ మున్ను మాట్లాడుతూ 2024లో ప్రజలకు చేదు తీపి జ్ఞాపకాలు మిగిల్చగా ఈ ఏడాది ప్రజలకు అన్ని శుభాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జైన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో కోలాహలంగా నూతన సంవత్సర వేడుకలు

**జగ్గయ్యపేట, జనవరి 1, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీల నేతల ఇండ్లు అభిమానులు, కార్యకర్తలు, ఆత్మీయుల సమ్మేళనంతో బుధవారం నూతన ఆంగ్ల సంవత్సరాది పండుగ వాతావరణం నెలకుంది. ప్రతి నాయకుని



ఇంట మిఠాయిలు, స్వల్పాహారాలు, తేనీటి విందులు, పరస్పర కరచాలనాలతో నూతన ఆంగ్ల సంవత్సరాది తొలి రోజు వేడుకను జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీతో పాటు కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన జనసేన, బిజెపి నాయకుల ఇండ్లు కూడా పార్టీ కార్యకర్తలు, పలు ప్రభుత్వశాఖల సిబ్బంది రాకతో కిటకిటలాడాయి. ప్రతిపక్షస్థానంలోవున్న వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేతలు ఇండ్లు కూడా కార్యకర్తల సందడితో కళకళలాడాయి. కార్యకర్తలు గజమాలలు, పూలమాలలు, బొకేలు, మిఠాయిలు, పండ్లతో నాయకుల వద్దకు వచ్చి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆత్మీయ ఆలింగనాలతో తమ ప్రేమాభిమానాలను చాటుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను-విమలాభానుల నివాసం, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర నివాసం, ప్రతిపక్ష వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ నివాసాలు పార్టీ కార్యకర్తల రాకతో సందడిగా మారింది. ఎంఎల్ఏ రాజగోపాల్ పలువురు పార్టీ నాయకులు రఘురామ్ నివాసానికి వెళ్ళి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రఘురామ్, తాతయ్య పరస్పరం మిఠాయిలు తినిపించు కుంటూ కార్యకర్తలకు పంచిపెట్టారు. నియోజకవర్గ టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మీ ౹ప్రసాద్ దంపతులు రఘురామ్, రాజగోపాల్‌లను ఈసందర్భం గా పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం ధనుంజయ, నెట్టెం శివరామ్, తదితర పార్టీ నాయకులు, నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు ఈకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్‌ను మాజీమున్సిపల్ వైస్‌ఛైర్మన్ నూకల కుమారరాజ, పలువురు నేతలు, జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను-విమలాభాను దంపతులను కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు పోలీస్‌స్టేషన్ల ఎస్‌ఐలు, స్థానిక సిఐ కూడా నేతలను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విద్య, వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితర పలు శాఖల సిబ్బంది నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ తన నివాసానికి విచ్చేసిన కార్యకర్తలు, అభిమానులకు నాన్‌వెజ్ బిర్యాణి ఏర్పాటుచేశారు.

# వివిధ రకాల సేవలందించే వారి శిక్షణ కోసం ధరఖాస్తులు

**విజయవాడ కార్పొరేషన్, జనవరి 1, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధి లోని వివిధ రకాలైన సేవలను అందించే వారి నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. సేవలందించే ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్, ఏసి రిపేరు, గీజర్ రిపేరు, టివి రిపేరు, రిఫ్రిజిరేటర్ రిపేరు, వాషింగ్ మిషన్ రిపేరు, వాటర్ ప్యూరిఫైర్ రిపేరు చేసేవాళ్లు, పెయింటర్, బ్యుటీషియన్ (పురుషులు, స్త్రీలు)తదితర సేవలందించే వారికి గుర్తించి వారిని నైపుణ్య శిక్షణ, సాంకేతిక పరమైన శిక్షణను ఇచ్చి, సర్టిఫికెట్‌తో పాటు అర్హత పొందిన వారికి హోం ట్రై యాంగిల్ సంస్థ ద్వారా వీరిని ఆన్ బోర్డ్ చేసి, జీవనోపాధిని కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ సేవలందించే అసక్తి కల్గిన అభ్యర్థులు ఈ నెల 3,4 తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఐవి ప్యాలెస్, ఆంధ్ర హాస్పటల్ పక్కన, 5వ నెంబరు రూట్‌లో వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. సమాచారం కోసం టెక్నికల్ ఎక్స్‌పర్ట్ జి.యస్ సుజాత, పి.మంజులా దేవి(డిఆర్‌పిలను ఫోన్ నెం.8790233881,7780683789లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# పీఠాధిపతి ఖాజా బాబాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు

**ఎ కొండూరు, జనవరి 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్‌లోని అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా హజరత్ అతావుల్లా బాబా వారి ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి పీర్‌జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబాను పలువురు బాబా భక్తులు బుధవారం కలుసుకుని నూతన సంవత్సరం 2025 సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ వారిని ఆశీర్వదించి హ్యాపీ న్యూ ఇయర్ అంటూ దీవించారు. విసన్నపేట కుమార్ కోచింగ్ సెంటర్ అధినేత అప్పికట్ల కుమార్ ఫైరోజ్ స్థానిక పిఎసిఎస్ ఉద్యోగి ఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొని పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్‌ను శాలువలతో సత్కరించి, కేక్ కట్ చేశారు.

# ఘనంగా సిపిఐ పార్టీ శత జయంతి వేడుకలు


**ఎ కొండూరు, జనవరి 1, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి 99 ఏళ్లు పూర్తిచేసుకుని 100వ ఏట అడుగుపెట్టిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం మత్రియా తండ్రా గ్రామ పంచాయతీ శివారు బిసి కాలనీలో శత జయంతి ఉత్సవ వేడుకలను సిపిఐ పార్టీ శ్రేణులు



ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మేకల డేవిడ్ పాల్గొని మాట్లాడుతూ సిపిఐ భారతదేశం గడ్డపై 1925 డిసెంబర్ 26న ఆవిర్భావం జరిగిందని 99 సంవత్సరాలు పూర్తిచేసుకుని 100వ సంవత్సరంలో అడుగుపెట్టిందని నేటివరకు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ఫలితాలు సాధించిందని నిరంతరం కార్మిక కర్షక మహిల యువజన విద్యార్థి వివిధ వర్గాల ప్రజలపై జరిగే దాడులకు వ్యతిరేకంగా నిలబడి పోరుసల్పుతున్న ఎర్రజెండా పార్టీ ఒక్క సిపిఐ మాత్రమే అని డేవిడ్ అన్నారు. దున్నేవాడిదే భూమి అని నినదిస్తూ భూమిలేని నిరుపేదలను సమీకరించి లక్షలాది ఎకరాల భూమిని కష్టజీవులకు పంచిపెట్టి వారి అభ్యున్నతికి కృషిచేసి కష్టజీవుల జెండాగా వన్నెకెక్కిందని డేవిడ్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ మండల కార్యదర్శి ఎం వెంకటేశ్వరరావు, పంబి మోహన్‌రావు అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సిపిఐ శాఖా కార్యదర్శి కె.సరోజిని, నాయకులు డి.చిన్నా, బి.తిరుపతిరావు, మహేష్, రామరాజు, సాంబయ్య, బి.మంగమ్మ, దుర్గమ్మ, లక్ష్మి, చిట్టెమ్మ తిరుపాచారి, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా మండల యూవ నేతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శ్రేణులు

**ఎ కొండూరు, జనవరి 1, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం కేశతండా ఎస్‌టీ గ్రామ పంచాయతీలో సర్పంచ్ జరబల జమలమ్మ, పెద్దబాబు మండల వైసిపి యూత్ ప్రెసిడెంట్ కాలసాని చెన్నారావు (రాడ్)ను కలుసుకుని బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమలయ్య, జమలోడు,



# ఘనంగా ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు

**నిజాంపట్నం, జనవరి 1, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాలలో ఆంగ్ల నూతన సంవత్సర వేడులకను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందోత్సాహాలతో కేక్‌లు కట్ చేసుకుంటూ నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. యువత కేరింతలతో నూతన సంవత్సర వేడుకలకు ఒక శోభవచ్చింది. బాణసంచా కాల్చారు. మండలంలోని బొర్రావారిపాలెంలో బిసి సంక్షేమ సంఘం ఆధ ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా



నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరావును అభిమానులు గజమాలతో సత్కరించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాధపల్లి చినబాబు, తొట్టెంపూడి బుచ్చిరామకృష్ణ, కాగితాల సుబ్బారావు, సోమేష్ తదితరులున్నారు. నిజాంపట్నంలోని మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణారావు గృహంలో సోదరుడు మోపిదేవి హరనాధ్‌బాబు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జడ్‌పిటిసి మెంబర్ నర్రా సుబ్బయ్య గృహంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య, మాజీ ఎంపిపి నర్రా నాగమణిల అభిమానులు వందలాదిగావచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ నివాసంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అభిమానులు బొమ్మిడి రామకృష్ణను దుశ్శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మండల కేంద్రమైన నిజాంపట్నంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ఆయా కార్యాలయాల సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎంపిశ్రీకృష్ణదేవరాయలుకు వినతిపత్రం అందజేత

**నరసరావుపేట టౌన్, జనవరి 1 ప్రభాతవార్త :** పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలుకు పట్టణ వినియోగదారుల సంక్షేమ సంఘం నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. సంఘం ఉపాధ్యక్షులు కుంచాల స్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ గుంటూరు నుండి వైజాగ్ వెళ్ళే ఉదయ్ ఎక్స్‌ప్రెస్, గుంటూరు టూ వైజాగ్ సింహాద్రి ఎక్స్‌ప్రెస్, వైజాగ్ వెళ్ళే రత్నాచల్ ఎక్స్‌ప్రెస్, గుంటూరు - తెనాలి రేపల్లె డెల్టా ప్యాసింజర్ నరసరావుపేట మీదుగా వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వందేభారత్, అమృతభారత్, నమో భారత్ వంటి ఎక్స్‌ప్రెస్ సర్వీసులను నరసరావుపేట మీదుగా వెళ్ళే అవకాశం కల్పించాలని కోరారు.



అదే విధంగా ప్రకాష్‌నగర్ వైపు టిక్కెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలని సంఘం నాయకులు ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలుకు వివరించారు.

# హైందవ శంఖారావం మహాసభకు ప్రముఖులకు ప్రత్యేక ఆహ్వానం

**జగ్గయ్యపేట, జనవరి 1, ప్రభాతవార్త :** హిందూ సమాజాన్ని సంఘటితం చేసేందుకు ఈనెల 6వ తేదీన జరుపతలబెట్టిన హైందవ శంఖారావం మహాసభకు విచ్చేయాలని కోరుతూ హైందవ సంఘాల ప్రతినిధులు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ప్రముఖ తాత్వికులు, బలుసుపాడు శ్రీగురు ధామ్ ధర్మక్షేత్ర వ్యవస్థాప కులు, డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ఇంటర్నే షనల్ పురస్కార గ్రహీత



గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులను బుధవారం ప్రతినిధులు ఆహ్వానిస్తూ పత్రికను స్వయంగా అందజేశారు. అలాగే జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, మాజీమంత్రి ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్‌లను ఆహ్వానించినట్లు నిర్వాహక ప్రతినిధులు తెలిపారు.

# ప్రజల నమ్మకాన్ని మరింతగా పెంచుకుంటాం

**-మాజీ మంత్రి ఆలపాటి**

**తెనాలి, జనవరి 1 (ప్రభాతవార్త) :** కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో ప్రజలు పెంచుకున్న నమ్మకాన్ని ఒమ్ము కానీయబోమని, మెరుగైన సేవలు అందించి ప్రజల్లో నమ్మకాన్ని మరింతగా పెంచుకుంటామని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అభిమానుల కోలాహలం నడుమ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యూ ఇయ్యర్ సంబరాల్లో పాల్గొన్న ఆలపాటి అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు, నియోజకవర్గ ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని పెంచుకునే మంచి ప్రభుత్వంతో మరింత మెరుగైన సేవలను అందించడమే కూటమి పాలకుల లక్ష్యమని అన్నారు.




కార్యక్రమంలో పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# కొల్లిపర మండలంలో ఈ నెల 2 నుండి 6 వరకు గ్రామసభలు

**-ఎంపీడీఓ విజయలక్ష్మి**

**కొల్లిపర, జనవరి 1 ప్రభాతవార్త:** ఈ నెల 2 వ తేదీ నుండి 6 వ తేదీ వరకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2 వ తేదీన అన్నవరం, అన్నవరం లంక, అత్తోట, శివలూరు, దావులూరు, కొల్లిపర, మున్నంగి, శిరిపురం, తూములూరు, 3 వ తేదీన బొమ్మువానిపాలెం, చక్రాయపాలెం, జెముడుబాడు, కుంచవరం, 4 వ తేదీన అత్తలూరివారిపాలెం, దంతలూరు,. దావులూరుపాలెం, హనుమాన్‌పాలెం, పిడపర్తిపాలెం, వల్లభాపురం 6 వ తేదీన పిడపర్రు గ్రామాల్లో



గ్రామసభలు జరుగుతాయని అన్ని శాఖల అధికారులు హజరై విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి, ఈవోపిఆర్‌డి భార్గవ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఉప వర్గీకరణకు వైసీపీ మద్దతు తెలపాలి

**గుంటూరు విద్య, జనవరి 1, ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అవగాహన రాహిత్యంతోనే ఆయన హయాంలో ఎస్సీ వర్గీకరణ తెరపైకి రాలేదని ఒక సందర్భంలో జగన్మోహనరెడ్డి ఎస్సీ వర్గీకరణ అసాధ్యం అనే మాటను కూడా వాడారని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎస్సీ ఉప వర్గీకరణకు అడుగులు పడటం, ఏకసభ్య కమిషన్ ఏర్పాటు జరగటం ఎంతైనా అభినందనీయమని స్వర్ణాంధ్ర ఎమార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ అన్నారు. పార్టీ సిటి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఏసుబాబు మాదిగ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అన్ని పార్టీలు ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా మద్దతు పలికాయన్నారు. జగన్మోహనరెడ్డి వర్గీకరణ అనేది అసాధ్యం అని చెప్పటం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని ఏసుబాబు మాదిగ విమర్శించారు. నూతన సంవత్సరంలో వైసీపీ కూడా ఎస్సీ ఉపకులాల వారికి లాభం చేకూరే విధంగా తమ మద్దతును ప్రకటించాలని సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు. వర్గీకరణ అనేది మా ఆశ, హక్కు లని ఆయన గుర్తుచేశారు. సమావేశంలో స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు మక్కెన ప్రభాకర్ మాదిగ, నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ, నగర ఉపాధ్యక్షులు గూడూరు విజయ్ మాదిగ, వన్ టౌన్ అధ్యక్షులు బల్లారపు శ్యామ్ మాదిగ, వన్ టౌన్ ఉపాధ్యక్షుడు ఆరుమళ్ళ చెంచుమాదిగ, టూ టౌన్ ఉపాధ్యక్షులు ఇనుబర్ల సురేష్ మాదిగ, మహిళా అధ్యక్షురాలు శివమ్మ, ఉపాధ్యక్షురాలు కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణకు సాహిత్య పాథోనిధి పురస్కార ప్రధానం

**గుంటూరు కల్చరల్, జనవరి 1, ప్రభాతవార్త :** స్థానిక కలెక్టర్ బంగ్లా రోడ్డులోని భారతి విద్యాభవన్ ఆడిటోరియంలో సంస్కృతి సంగీత నృత్య సాహిత్య నాటకసంస్థ వారి ఆధ్వర్యంలో ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణకు సాహిత్య పాథోనిధి పురస్కార ప్రధానం, ఆచార్య అనుమాండ్ల



భూమయ్య సమగ్ర సాహిత్యం-సాహిత్య విమర్శ గ్రంధావిష్కరణ అంకితం, శివధనర్భంగం సాహితీ రూపక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రముఖ నాటక రచయిత పిన్నమనేని మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు. అతిథులుగా ప్రముఖ సాహితీవేత్త ఆచార్య అనుమండ్ల భూమయ్య, ప్రముఖ సాహితీవేత్త కందుకూరి రామకృష్ణ సూర్యనారాయణ, సంస్కృతి వ్యవస్థాపకులు సర్రాజు బాల చంద్రరావు, సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ తదితరులు పాల్గొని అజో-విభో కందాళం ఫౌండేషన్ అధ్యక్షులు సాహితీవేత్త ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణకు జన్మదిన సందర్భంగా సాహిత్య పాథోనిధి పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సభలో కందుకూరి రామకృష్ణ సూర్య నారాయణ సమగ్ర సాహిత్య విమర్శ గ్రంధాన్ని ఆవిష్కరించారు. రచయిత అచార్య అనుమాండ్ల భూమయ్య కావ్యాన్ని ఆచార్య అప్పా జోస్యుల సత్యనారాయణకు అంకిత మిచ్చారు. సభానంతరం శివధనుర్భంగం సాహితీ రూపకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో వాల్మీకిగా గురుసహస్రావధాని కడిమెళ్ళ వరప్రసాద్, గోనబుద్దారెడ్డిగా ఆచార్య అనుమాండ్ల భూమయ్య, మల్లికార్జునభట్టుగా ప్రముఖ సాహితీవేత్త కందుకూరి రామకృష్ణసూర్యనారాయణ, బమ్మెరపోతనగా ప్రముఖ సాహితీవేత్త సివివి సత్యనారాయణమూర్తి ఆతుకూరి మొల్లగా సాహితీవేత్త ఆచార్య వెలువోలు నాగరాజ్యలక్ష్మి, విశ్వనాధ సత్యనారాయణగా సాహితీవేత్త, ఆచార్య అప్పాజోస్యుల సత్య నారాయణ, జంధ్యాల పాపయ్యశాస్త్రిగా ప్రముఖ సాహితీవేత్త అద్దంకి శ్రీనివాస్‌లు తమ పద్య గానాలతో ప్రేక్షకులను అలరింపచేశారు. నిర్వాహకులు సాహితీవేత్తలను ఘనంగా సత్కరించారు.

# వికాస ఆధ్వర్యంలో క్యాలెండరు ఆవిష్కరణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 1, ప్రభాతవార్త :** వర్సిటీలోని ఉద్యోగ సంఘం వికాస ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను బుధవారం ఇన్‌చార్జీ విసి ఆచార్య కె.గంగాధరరావు, ఇన్‌చార్జి రెక్టార్ ఆచార్య రత్నషీలామణి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ వర్సిటీలో అధ్యాపకులు ఉద్యోగుల పరిశోధకులు విద్యార్థులు ఒక కుటుంబంలో ఉంటూ వర్సిటీ అభివృద్ధికి బాటలు



వేయడం ఆనందంగా ఉందన్నారు. అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అని పేర్కొన్నారు. స్నేహపూర్వకంగా సోదరభావంతో ఒకరికొకరు తోడ్పాడు అందించుకుంటూ వర్సిటీని ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వికాస అధ్యక్షుడు నేలకు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జే.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు డి.ప్రకాష్‌బాబు, సంయుక్త కార్యదర్శులు నేలపాటి నాగేశ్వరరావు, వెంకటేష్, కోశాధికారి కె.యేసయ్య, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీలో నూతన సంవత్సర వేడుకలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 1, ప్రభాతవార్త :** వర్సిటీలో 2025నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా వర్సిటీ ఇన్‌చార్జీ విసి ఆచార్య గంగాధరరావు, ఇన్‌చార్జీ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి, ఇన్‌చార్జీ రిజి స్ట్రార్ ఆచార్య సింహాచలంలు వర్సిటీలోని అధ్యాపకులకు, అధికారులకు ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపాఉరు. విసి గంగాధరరావు మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగ స్వాములుగా నిలవాలని పిలుపు నిచ్చారు. రెక్టార్ ఆచార్య రత్నషీలా మణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ ఆచార్య సింహచలం మాట్లాడుతూ వర్సిటీలో ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా మెలగాలని, సోదరభావతో ఉండాలని కోరారు. ఇంజనీరింగ్ కళాశాల, ఫార్మసీ కళాశాల, ఆర్కిటెక్చర్ కళాశాల అధ్యాపకులు, ఉద్యోగుల, వర్సిటీ అధికారులు, వికాస కార్యవర్గం, దినసరి ఉద్యోగుల సంఘం ఈ సందర్భంగా వర్సిటీ అధికారులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



02-01Pg5exHMNWJQEKL.qxd:02-01Pg5exHMNWJQEKL.qxd 01/01/01 9:42 AM Page 1



# రూ. 24 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధులు విడుదల

## 1,600 మంది పేదలకు అందనున్న ఆర్థికసాయం



రూ. 24 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల ఫైల్‌పై సంతకం చేస్తున్న చంద్రబాబు

**విజయవాడ,జనవరి1.ప్రభాతవార్త ప్రతినిధి:** నూతన సంవత్సరం తొలిరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు లబ్ధి చేకూర్చేలా సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదలకు సంబంధించిన ఫైలుపై మొదటి సంతకం చేశారు. సీఎంవో పరిధి కార్యాలయం ప్రత్యేక ఉన్నతాధికారి తీసుకుని ఫైల్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించిన తరువాత సంతకం చేసారు.దీంతో సీఎం చంద్రబాబు సంతకంతో 1,600 మంది దరఖాస్తుదారులకు రూ. 24 కోట్ల మేర నిధులు విడుదల కానున్నాయి. గత ఏడాది అధికారం చేపట్టిన దగ్గర నుంచి డిసెంబర్ 31 వరకు రూ. 100 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు పేదవర్గాలకు ఇచ్చారు. 7,523 మందికి లబ్ది కలిగింది. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా చేసిన సంతకంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు సీఎం ఆర్ఎఫ్ కోసం విడుదల చేసిన నిధుల మొత్తం రూ. 124.16 కోట్లకు చేరింది.

# సంక్రాంతి తరువాతే ఉమ్మడి జిల్లాలో నామినేటెడ్ పదవులు

## - ఆశలు రేపుతున్న తుడా, మార్కెట్ కమిటీలు




**తిరుపతి,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** అదిగో ఇదిగో అంటూ తెలుగుతమ్ముళ్ళను ఊరిస్తూ వచ్చిన మలివిడత నామినేటెడ్ పదవులు సంక్రాంతిపండుగ తరువాతేననే ప్రకటనతో ఆశలు నీరుగారిపోతున్నాయి. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ముఖ్యంగా తుడ ఛైర్మన్ పదవితోబాటు డైరెక్టర్ పదవులకు పలువురు టిడిపి సీనియర్ నేతలు తమతమ స్థాయిలో అధినేత,సిఎం చంద్రబాబును కలసి మనసులో మాట వ్యక్తం చేసేశారు. పార్టీ కష్టకాలంలో ప్రాణాలకు త్యజించి కలసి పనిచేశామని, ఇప్పుడు అదికారంలోకి వచ్చిన తరువాత తమకు గుర్తింపు ఇవ్వకుంటే ఎలా అని తమ మాటగా అదినేతకు మొరపెట్టుకున్నారు. ఇప్పటికే పలువురు నేతలకు పలు కీలక పదవులను కట్టబెట్టిన ముఖ్యమంత్రి మలివిడతలో ముఖ్యంగా తుడ ఛైర్మన్ పదవికోసం టిడిపిలోనే పలువురు సీనియర్ నేతలు పట్టుబడుతున్నారు. ఈ పదవిలో ఉన్న నాయకునికి టిటిడి బోర్డులో ఎక్స్ అఫిషియో సభ్యత్వం దక్కుతుంది. అదేతగాక తుడ పరిధి విస్తరించడంతో ఇప్పుడు ఇక్కడ ప్రాధాన్యత ఉంది. ఇక తిరుపతి మార్కెటింగ్ కమిటీ,పాకాల మార్కెటింగ్, చంద్రగిరి ,పుత్తూరు ,దామలచెరువు వంటి ప్రధాన మార్కెటింగ్ కమిటీల ఛైర్మన్ల పదవులను పలువురు కూటమి నేతలు ఆశిస్తున్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో జిల్లాలో బిజెపి నాయకత్వం బలంగా లేకపోవడం, పట్టు కూడా నామమాత్రమే కావడంతో టిడిపి, జనసేన పార్టీల నేతల మధ్యే పోటీ నెలకొంది. 2024 ఎన్నికల్లో జనసేనపార్టీ, బిజెపితో కలసి టిడిపి కూటమిపార్టీగా పోటీ చేశాయి. అయితే తిరుపతి నియోజకవర్గంలో తప్ప మిగిలిన చోట్ల టిడిపి ఎంఎల్ఏలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తిరుపతి ఎమ్మెల్యే పార్టీలో కేవలం త్రిమూర్తులకు మాత్రమే ప్రాధాన్యత నిచ్చి, పెత్తనం చలాయించేలా చూస్తుడంటంతో టిడిపి నేతలు కస్సుమంటున్నారు. తిరుపతి ప్రజలు కూడా ఎమ్మెల్యే తీరుపై అసహనం చెందుతున్నారు. మలివిడత నామినేటెడ్ పదవులు వస్తాయని తిరుపతికి చెందిన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, పలువురు సీనియర్ నేతలు సూరాసుధాకర్‌రెడ్డి, బుల్లెట్ రమణ, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, పుష్పావతియాదవ్, మబ్బు దేవనారాయణరెడ్డి, పులిగోరు మురళి, కంకణాల రజినీకాంత్ నాయుడు పలువురు వేచిచూస్తున్నారు. నామినేటెడ్‌లో పలు కీలక పదవులు ఉన్నా టిడిపిలో ఎవరికి దక్కుతాయనేది మాత్రం ఇక సంక్రాంతి పండుగ తరువాతేనని తెలిపోయింది. తిరుపతి,శ్రీకాళహస్తి, నగరి, చంద్రగిరి, చిత్తూరు నియోజకవర్గాల నుండి కూటమి పార్టీల్లో టిడిపికే అధికసంఖ్యలో కేడర్ బలంఉంది. ప్రాధాన్యత ఉన్న నాయకులు ఉన్నారు. నామినేటెడ్ పదవులు కష్టపడిన వారికే ఇవ్వాలనే వాదన బలంగా వినిపిస్తున్నారు.

# ఆంజనేయస్వామిని దర్శించుకున్న మంత్రి పయ్యావుల కేశవ్



పూజల్లో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్

**గుంతకల్లు, జనవరి 1 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం ఉదయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. మంగళ వారం రాత్రి ఆయన నిద్ర చేసి ఉదయం నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు అర్చకులు మంత్రికి తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటం అందచేసి ఆశీర్వదించారు. రాష్ట్ర ప్రజలు ఈ ఏడాది సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడి పంటలతో సంతోషంగా వుండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి నుంచి విజయవాడ పుస్తక మహోత్సవం

## - ప్రారంభించనున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఇందిరాగాంధీ మైదానం వేదికగా 35వ పుస్తక మహోత్సవం ఈ నెల రెండవ తేది సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభం కానుంది. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుస్తక మహోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. 234 స్టాళ్లతో అనేకమంది ప్రచురణకర్తలు ఈ మహోత్సవంలో పాల్గొననున్నారు. సాహితీ నవజీవన్ బుక్ లింక్స్ అధినేత పిడికిలి రామకోటేశ్వరరావు పేరును ఈ పుస్తక మహోత్సవ ప్రాంగణానికి పెట్టారు. ప్రధాన సాహితీవేదికకు ఈనాడు వ్యవస్థాపకులు దివంగత రామోజీరావు పేరు పెట్టారు. విద్యార్థుల కార్యక్రమాలు జరిగే ప్రతిభా వేదికకు ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటాపేరు పెట్టారు. ఈ పుస్తక మహోత్సవం 2వ తేదీనుంచి 12వ తేదీ వరకు జరుగనున్నాయి. నేటి తరానికి పఠనంపై ఆసక్తి పెంచేందుకు ఏటా నగరంలో నిర్వహించే పుస్తక ప్రియుల పాదయాత్రను జనవరి 6న సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నారు. మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాల నుంచి ఆరంభించి.. పుస్తక మహోత్సవ ప్రాంగణానికి పాదయాత్ర చేరుకుంటుంది. సాహితీ ప్రముఖులు, పుస్తక ప్రియులు ఇందులో పాల్గొంటారు. . ఈ పుస్తక మహోత్సవం మూడున్నర దశాబ్దాల మైలురాయిని ఘనంగా దాటనుంది. ఏటా సంక్రాంతికి ముందు జరిగే అతిపెద్ద పండగ పుస్తక మహోత్సవమే. ఈ ఏడాది 35వ పుస్తక మహోత్సవానికి పెద్దఎత్తున సన్నాహాలు చేశారు. దీనికి నగరం మధ్యలో ఉన్న ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానం వేదిక కావడంతో నిర్వాహకులు, పుస్తక ప్రియుల్లోనూ నూతనోత్సాహం సంతరించుకుంది. ఇప్పటికే 234కు పైగా ప్రచురణ సంస్థలు స్టాళ్ల ఏర్పాటుకు పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ పుస్తక ప్రపంచంలో ప్రత్యేకంగా 153 స్టాల్ శ్రీశ్రీ పుస్తకాల కేటాయించారు.శ్రీశ్రీ సాహిత్యనిధి ఆధ్వర్యంలో శ్రీశ్రీ అభిమాని సింగపల్లి అశోక్‌కుమార్ ఈ స్టాల్ నిర్వహిస్తునాంనరు.ఆధునిక తెలుగు కవిత్వాన్ని మలుపు తిప్పి గెలుపు తెచ్చిన శ్రీశ్రీ మహాప్రస్థానం వజ్రోత్సవం సందర్భంగా శ్రీశ్రీ అనువదించిన ఆంగ్ల మహాప్రస్థానం ఈ పర్యాయం స్టాల్‌లో ప్రత్యేకం ఉంటుంది. పుస్తక ప్రదర్శనలో ఉండే స్టాళ్లలో ప్రతి పుస్తకంపై తప్పనిసరిగా 10శాతం రాయితీ ఇస్తారు. పుస్తక మహోత్సవం నిబంధన ప్రకారం ప్రతి పుస్తకంపైనా రాయితీ ఉంటుంది. ప్రదర్శనకు వచ్చే వారందరికీ ప్రవేశం ఉచితం. ఎలాంటి రుసుము ఉండదు.

# రైల్వేలో నిరాడంబరంగా నూతన సంవత్సర వేడుకలు

## - సర్వమానవాళి హితం కోసం ప్రత్యేక ప్రార్థనలు



గుంతకల్లు ఆర్‌సిఎం చర్చిలో కేక్‌కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ప్రారంభిస్తున్న ప్యారిష్ ప్రతాపరెడ్డి

**గుంతకల్లు రైల్వే,జనవరి 1,ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రంలో 2025 నూతన సంవత్సరం వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. గుంతకల్లు రైల్వేలో ఆనందోత్స వాలతో ఆడంబరంగా ఘనంగా జరిగే నూతన సంవత్సరం వేడుకలు మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలు పాటించాలని కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఆదేశాలతో నూతన సంవత్సరాన్ని నిరాడంబరంగా జరుపుకున్నారు. రైల్వే కుటుంబాలు అధికంగా ఉండే ప్రాంతాల్లో అత్యంత పురాతనమైన ఆర్‌సిఎం క్యాథలిక్ చర్చి ప్యారిష్ ప్రతాప్‌రెడ్డి,రవి సూరిపోగుల,సిఎస్ఐ,సెయింట్ ఆండ్రూస్, ఎస్‌పిజి,గోస్పెల్,క్రిస్టియన్ అసెంబ్లీ హాల్,గుడ్ షెప్పర్డ్,బిషీబా తదితర చర్చిలలో మంగళవారం రాత్రి 11గంటల నుంచి ప్రారంభమైన క్రిస్మస్ వేడుకలు బుధవారం రాత్రి వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా పాస్టర్లు సర్వమానవాళికి,యావత్ ప్రపంచ ప్రజలు ప్రేమానురాగాలతో, ఆయురారోగ్యాలతో, శాంతిసౌభాగ్యాలతో సాటి మానవుల పట్ల దయార్థ హృదయాలతో జాలీ,కరుణ కలిగి ఉండాలని కాంక్షించారు. కుల,మతాలకు అతీతంగా హిందూ,ముస్లిం,క్రైస్తవులు ఒకరికొకరు పరస్పరం నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదుకు పెద్ద ఎత్తున స్పందన, కోటికిపైగా సభ్యత్వ నమోదు లక్ష్యం

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ సభ్యత్వ నమోదుకు పెద్ద ఎత్తున స్పందన లభిస్తోంది. ఆన్‌లైన్‌లో డిజిటల్ విధానంలో దీనిని నిర్వహిస్తుంది. కోటికి పైగా సభ్యత్వ నమోదు లక్ష్యంతో టీడీపీ కార్యచరణ చేపట్టింది. ఈ క్రమంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నేతలు, కార్యకర్తలు ప్రతిష్మాత్మకంగా తీసుకున్నారు. ఈ క్రమంలోనే సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతోంది. ఇప్పటివరకు దాదాపు 94 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు పాతవారు రెన్యువల్ చేసుకుంటుండగా కొత్తవారిని చేర్చుకుంటున్నారు. . ఈ ఏడాది అక్టోబర్ 26వ తేదీన పార్టీ అధినేత చంద్రబాబు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత 63 రోజుల్లో ప్రతిరోజూ సగటున లక్షన్నర మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. డిసెంబర్ 31వ తేదీతో సభ్యత్వ నమోదు గడువు ముగిసినప్పటికీ పండుగ వరకు పొడిగించాల్సిందిగా అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ కు వినతులు అందాయి. తో పాటు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో మరో 15 రోజుల పాటు సభ్యత్వ నమోదు గడువు పెంచాలని అధిష్ఠానం నిర్ణయించింది. గతానికి భిన్నంగా ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతృత్వంలో దేశంలో మరెక్కడా లేని విధంగా గత అయిదేళ్లలో కార్యకర్తల సంక్షేమం కోసం 138 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని నేతలు తెలిపారు. సభ్యత్వ నమోదులో టీడీపీ రికార్డులు తిరగరాస్తోంది. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. సభ్యత్వ నమోదులో నెల్లూరు సిటీ మొదటి స్థానంలో నిలిచింది. నెల్లూరు సిటీ లక్ష 46 వేల 966, పాలకొల్లు లక్ష 44 వేల 992, ఆత్మకూరు లక్ష 34 వేల 584, రాజంపేట లక్ష 2 వేల 783, కుప్పం లక్ష 28 వేల 496, ఉండి లక్ష 14 వేల 443, గురజాల లక్ష 8 వేల 839, వినుకొండ లక్ష 5 వేల 158, మంగళగిరి లక్ష 4 వేల 122 సభ్యత్వాలతో ముందు వరసలో ఉన్నాయి. యువత నుంచి భారీగా స్పందన వస్తోందని, గత మూడు రోజుల్లోనే 5 లక్షల మంది సభ్యత్వాలు తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# కొత్త సంవత్సరంలో భక్తి శ్రద్ధలతో దర్శనం

## సంప్రదాయాలకు పెద్దపీట

**శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త** మారుతున్న కాలం. గత ఐదేళ్ళ నుంచి మన సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తున్నారు. సంప్రదాయాలు,సంస్కృతికి వేదికలు దేవాలయాలు. అక్కడ నుంచి మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో దేవాదాయశాఖ ఆంగ్ల సంవత్సరాదికి అలంకారాలు,అర్భాటాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. దాంతో ఆలయానికి వచ్చే భక్తులు ఎంతో చక్కగా దేవుళ్ళను దర్శించుకుంటున్నారు.గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. ఆంగ్ల సంవత్సరాది రోజు మధ్యాహ్నం నుంచి ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. ఆలయాధికారులు ఏర్పాట్లు అయితే భారీ సంఖ్యలో చేపట్టారు.ఒక్కసారిగా స్థానికులు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు రావటంతో భక్తుల సునామీలా మారింది. ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా పట్టణానికి చెందిన భక్తులకే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తజనానికి సుదర్శనం,సత్వర దర్శనం కల్పించిన దేవస్థానం భక్తుల ప్రశంసలందుకున్నారు.దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆంగ్లసంవత్సరాది సంవ్సతరాల సందర్భంగా ప్రత్యేకత సంతరించుకుంటుంది. భక్తులు వేలాది మంది తరలి వచ్చారు. వారికి సదుపాయాలు కల్పించటంలో అధికారులు నిమగ్నమౌతున్నారు. వేలాది మంది భక్తులు వచ్చినా ఇఓ టి.బాపిరెడ్డి సూచనలతో ఆలయ సిబ్బంది ఇక్కడి వాతావరణాన్ని బట్టి మూడు రోజులుగా ముందుజాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టారు.దాంతో వచ్చిన భక్తులకు సత్వర, సుదర్శనం లభించింది. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడు దర్శనం చేసుకున్న తరువాత ఉచిత ప్రసాదం అందించారు. అంతేకాక ఇక్కడ ఏర్పాట్లు చాలా చక్కగా ఉందని ప్రశంసించారు. గతానుభవంతో ఇంజనీర్లు చక్కటి ప్రణాళిక రూపొందించారు.. అక్కడ ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఆలయ సిబ్బంది ఎంతో జాగ్రత్తగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉచిత ప్రసాదాలతో పాటు మంచినీటి సరఫరా చేశారు. భద్రత విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన వచ్చే భక్తులకు ఎలాంటి ఏర్పాట్లు చేయాలనే అంశం ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ట్రయల్‌రన్‌గా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇఓ భక్తుల మనోభావాలను గుర్తించారు.

# ప్రకాశం జిల్లా ఎస్పీకి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు లేఖ

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ దర్యాప్తు అధికారిగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో కామేపల్లి తులసీబాబు అనే వ్యక్తికి పోలీసులు నోటీసులు పంపారు. విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. ఈ క్రమంలో, రఘురామకృష్ణంరాజు నేడు ఎస్పీ దామోదర్‌కు లేఖ రాశారు. విచారణ సమయంలో తులసిబాబును గుర్తించేందుకు తాను హాజరవుతానని రఘురామ తన లేఖలో పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో,రఘురామను రాజద్రోహం నేరం క్రింద అరెస్ట్ చేసి చిత్రహింసలు పెట్టడం సంచలనం సృష్టించింది. సీఐటి కార్యాలయంలో ముసుగు వేసుకొని వచ్చిన కొందరు వ్యక్తులు ఆయనపై దాడి చేశారు.రఘురామ గుండెలపై కూర్చున్నది బయటి వ్యక్తి అని,అతడిని తులసీబాబు అనే వ్యక్తిగా గుర్తించిన పోలీసులు అతడికి నోటీసులు పంపారు. తులసిబాబుది గుడివాడని తెలుస్తోంది.అరెస్ట్ చేసే నాటికి రఘురామ గెండకు స్టెంట్ వేసి ఉన్నారు.దాంతో తన గుండెలపై ఓ వ్యక్తి కూర్చోవడంతో బాధతో విలవిల్లాడిపోయానని రఘురామ పలు సందర్భాలలో చెప్పారు. తులసిబాబు...ఈ కేసులో నిందితునిగా ఉన్న రిటైర్డ్ సిఐడీ అదనపు ఎస్పీ విజయపాల్‌కు సన్నిహితుడిగా భావిస్తున్నారు. ఇటీవల పోలీసులు విజయ్‌పాల్‌ను అరెస్ట్ చేసి విచారించారు. విచారణ సమయంలో విజయపాల్ ఇచ్చిన సమాచారం ఆధారంగానే తులసిబాబుకు నోటీసులు పంపినట్లు తెలుస్తోంది.

# అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా పాలన

## - దుర్గమ్మ సేవలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం


**ఇంద్రకీలాద్రి, జనవరి 1, ప్రభాత'వార్త' :** బెజవాడ దుర్గమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లుతుందని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా మా పాలన సాగుతుందని ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం ఆయన దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆంగ్ల నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా దుర్గమ్మను దర్శించుకున్న అనంతరం ఆయనకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం లను రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్య నారాయణ, ఇఓ కె రామచంద్ర మోహన్ లు అందించారు. వేదపండితులు వేదాశీర్వ చనాలు పలికారు. ముఖ్యమంత్రితో పాటు హోమ్‌మంత్రి అనిత దుర్గమ్మను దర్శించుకున్నారు.

**- అలరించిన నృత్యనీరాజనం :** దుర్గమ్మవారి ఆలయంలో బుధవారం జరిగిన నృత్య నీరాజనం భక్తులను అలరించింది. విజయవాడకు చెందిన శ్రీ నటరాజ నృత్యాలయం ఆచార్యులు రాయన శ్రీనివాస్ నేతృత్వంలో 30 మంది శిష్యబృందం కుంభహారతి అలరింపు, మూషిక వాహన, వినాయకకౌతం, సంధ్యాసమయం, చేరి వినవే, ముద్దుగారే యశోద, జై జగజ్జనని, దశావతార ములు, కుంతిమాధవ తిలనా, వేణు గానారవంబు, కన్నయ్య జన్మించే, సూరతి తిల్లాన, గణపతి స్తోత్రంలను నివ్య, లక్ష్మిచైత్ర, అపర్ణ, జయశ్రీవర్ష, తనుశ్రీ, తిలోత్తమ, హర్షప్రియ, రేణుక, జస్విత, హేమశ్రీ, విజయలక్ష్మి, హేమ హారిక, నాగ దుర్గా, పీయూష, జోస్న, అక్షయ, గీతశ్రీ, మనస్విని, రితిక, చతుర్య, హాస్విక, హాసత్యశ్రీ, మధూరి మా, ప్రసన్న, కీర్తన, దుహిత, తేజ్ అనూస్, రిశీత, శ్రావణి, మీనాక్షిలు అద్భుత ప్రదర్శనలిచ్చారు.

**- దుర్గమ్మను దర్శించుకున్న విఐపిలు:** దుర్గమ్మవారిని బుధవారం నూతన ఆంగ్ల సంవత్సర ప్రారంభదినాన ఏపి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రవినాథ్ తిల్హారి, జస్టిస్ టిసిడి శేఖర్, జస్టిస్ బి కృష్ణమోహన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, దర్శించుకున్నారు. అలాగే మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వెంకట రమణ దుర్గమ్మను బుధవారం దర్శించుకున్నారు. ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# చేనేతల కల.. నెరవేరిన వేళ

## పాటూరు మినీ క్లస్టర్ ఏర్పాటుకు నిధుల మంజూరు



**కోవూరు, (నెల్లూరు) జనవరి 1 ప్రభాతవార్త :** ఎంపీ వేమిరెడ్డి గారి కృషితో చేనేతలకు లబ్ధి నూతన సంవత్సరం రోజు పాటూరు చేనేతలకు తీపి కబురు అందింది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి గారి కృషితో కోవూరు నియోజకవర్గం పాటూరు గుమళ్లదిబ్బలో చేనేత క్లస్టర్ ఏర్పాటుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అందుకు సంబంధించి రూ. 76.32 లక్షల నిధులను మం జూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దాంతో స్థానికంగా ఉన్న 175 చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూర నుంది. తొలి విడతగా దాదాపు 28 లక్షలు మంజూ రు చేసింది.కోవూరు నియోజకవర్గంలో ఉన్న పా టూరులో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రావ్ (శీదిదిశి)లో భాగంగా ప్రత్యేక క్లస్టర్ ఏర్పాటు చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వే మిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు ఇటీవల నవంబర్ 26న ఢిల్లీలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు విన్నవించారు. పాటూరులో క్లస్టర్ ఏర్పాటు చేయా ల్సిన ఆవశ్యకతను కేంద్రమంత్రికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత జౌళి శాఖ కమీషనర్.. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం (విబీదిశి) కింద ఐదు కొత్త స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను (శీదిదిశి) చేనేత అభివృద్ధి కమిషనర్‌కు సమర్పిం చారని, అందులో పాటూరు కూడా ఒకటని తెలియ జేశారు.పాటూరులో గ్రామంలో అనేక కుటుంబాలు పూర్తిగా చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని ఎంపీ వేమిరెడ్డి కేంద్రమంత్రికి వివరించారు. స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (శీదిదిశి) అంచనా వ్యయం రూ.76.32 లక్షలని నాడు ఎంపీ వేమి రెడ్డి.. కేంద్రమంత్రికి వివరించారు. పాటూరు స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎస్‌సిడిపి) ప్రతిపా దనలు అంగీకరించి నిధుల మంజూరుకు సహక రించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి.. పాటూరు గుమళ్లదిబ్బ మినీ క్లస్టర్ ఏర్పాటును నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు ఇ చ్చారు. దాంతో పాటూరు గుమళ్లదిబ్బ గ్రామాలకు చెందిన చేనేత కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తు న్నాయి. ఎన్నో ఏళ్లుగా దీని కోసం ప్రయత్ని సు న్నామని, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషితో పా టూరు మినీ క్లస్టర్ ఏర్పాటుకు నిధులు మం జూరు అయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆయ నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.క్లస్టర్ ఏర్పా టుతో స్థానికంగా ఉండే చేనేతలకు ఎంతో మేలు జరుగుతుంది. క్లస్టర్ పరిధిలో ఉన్న చేనేతలకు మగ్గం సామాగ్రి అందించడంతో పాటు వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తారు. అలాగే మగ్గం వర్క్‌లో అధునాతన విధానాలు సమకూరుస్తారు. మార్కెట్ లో బాగా డిమాండ్ ఉన్న డిజైన్లపై తగిన శిక్షణ అం దించి వారికి నేర్పిస్తారు. ఎవరైనా చేనేత వ్యక్తిగతం గా సొంత స్థలం ఉండి రూమ్ ఏర్పాటు చేయాలని భావిస్తే అందుకు తగ్గనిధులు సమకూరుస్తారు. వారి ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి విలువ ఉండేలా కృషి చేస్తారు. చేనేతలను అన్నివిధాలా ఆదుకునేం దుకు,వారికిఅండగా తగిన ప్రోత్సాహం అందిస్తారు.

# సమష్టి కృషితో డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తాం..

## - సీమ రైల్వే డిఆర్‌ఎంగా బాధ్యతలు స్వీకరించిన సిఎస్ గుప్తా




**గుంతకల్లు రైల్వే,జనవరి 1,ప్రభాతవార్త** రైల్వేలోని వివిధ విభాగాలతో పాటు,వివిధ వర్గాల సలహాలు,సూచనలను పరిగణనలోకి తీసుకుని సమీక్షించి సమన్వయంతో కలిసి సమిష్టి కృషితో గుంతకల్లు రైల్వే డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని డిఆర్‌ఎం సిఎస్ చంద్రశేఖర్ గుప్తా అన్నారు. రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు 35వ డివిజనల్ రైల్వే మేనేజర్‌గా నియమితులైన చంద్రశేఖర్‌గుప్తా బుధవారం వేదపండితుల ఆశీర్వచనాల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. భారతీయ రైల్వే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సర్వీసెస్(ఐఆర్‌యస్ఇఇ) క్యాడర్‌కు చెందిన గుప్తాను రైల్వే బోర్డు గుంతకల్లు డిఆర్‌ఎంగా నియమించింది. గోరఖ్‌పూర్‌లోని మదన్మోహన్ మాలవియ విశ్వవిద్యాలయం నుండి ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్‌లో బిఇ(హాన్స్)ను ఆగస్టు 1988-జూన్ 1992 పూర్తి చేసి 1994లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులై ఇండియన్ రైల్వే సర్వీసెస్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ క్యాడర్‌లో శిక్షణ అనంతరం విజయవాడ డివిజన్‌లో 1997జూలై నుండి 2000జూన్ వరకు ట్రాక్షన్ రోలింగ్ స్టాక్ సహాయ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత 2000సెప్టెంబరు వరకు టిఆర్‌డి ఎఇఇగా పనిచేస్తూ,సీనియర్ స్కేల్ హోదాలో టిఆర్‌డి,లోకో నిర్వహణ డిఇఇగా 2004డిసెంబరు వరకు పనిచేశారు. అనంతరం డిసెంబరు 2000నుండి మే 2003వరకు హుబ్లీ వర్క్‌షాప్ డిఇఇగా,ఏప్రిల్ 2003నుంచి మార్చి 2004వరకు నైరుతి రైల్వే జోన్‌లో డిప్యూటీ సిఇఇగాను,2004ఏప్రిల్ నుంచి మార్చి 2007వరకు మైసూరు డివిజన్‌లో సీనియర్ డిఇఇగా,బెంగళూరు డివిజన్‌లో సీనియర్ డిఇఇగా ఏప్రిల్ 2007నుంచి అక్టోబరు 2010వరకు బెంగళూరు,మైసూరు,హుబ్లీ డివిజన్లలో విద్యుదీకరణ ప్రాజెక్టు డిప్యూటీ సిఇఇగా,బెంగళూరు డిప్యూటీ సిఇఇగా అక్టోబరు 2010-ఏప్రిల్ 2013వరకు నైరుతి రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్(జనరల్)గా ఏప్రిల్ 2013నుంచి 2015మార్చి వరకు సీనియర్ డిఇ జనరల్ సర్వీసెస్ క్యాడర్‌లో ఏప్రిల్ 2015నుంచి నవంబరు 2017వరకు పనిచేశారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలంటూ వలంటీర్ల నిరసన

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి:**వాలంటీర్లకు న్యాయం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ వాలంటీర్లు మూడు రోజుల పాటు నిరసన కార్యక్రమాలను చేపట్టబోతున్నారు. ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలని కోరుతూ నిరసన చేపట్టనున్నట్లు స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి.ఈశ ఒవరయ్య ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమాల్లో బాగంగా జనవరి 2వ తేదీన గ్రామ,

వార్డు సచివాలయం అడ్మిన్‌లకు వాలంటీర్లు వినతిపత్రాలనను అందచేయనున్నారు. 3వ తేదీన జిల్లా కేంద్రాల్లో మోకాళ్ళ మీద కూర్చొని భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వ్యాక్ వాక్ చేస్తున్నారని గుర్తు చేస్తూ 4వ తేదీన బ్యాక్ టు వ్యాక్ పేరుతో వాలంటీర్లు వెనకకు నడుస్తూ నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఈశ్వరయ్య తెలిపారు.

# సిఎస్ విజయానంద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**విజయవాడ జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర సచివాలయంలో పలువురు ఉన్నతాధికారులు వివిధ శాఖాధిపతులు సచివాలయం, ఇతర విభాగాల అధికారులు ఉద్యోగులు, పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సిఎస్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రధానంగా డిజిపి ద్వారకా తిరుమల రావు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణబాబు, ముఖ్య కార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా, కాంతిలాల్ దండే, జయలక్ష్మి, సునీత, శశిభూషణ్ కుమార్, కార్యదర్శులు కలక్టర్లు జెసిలు, వివిధ శాఖాధిపతులు, సచివాలయ ఉద్యోగులు, ఎపి రెవెన్యూ సర్వీసెస్ ఎపి ఎన్జీఓ తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

# ప్రభుత్వ, ప్రైవేట్ రంగ వైద్య సేవల్లో లోపాలను తొలగించాలి: మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సర దినోత్సవ సందర్భంగా రాష్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ వైద్యులు, వైద్య సిబ్బందిని ఉద్దేశించి బుధవారం నాడు బహిరంగ లేఖ రాసి వైద్య సేవల్లో ఎదురవుతున్న లోపాల్ని తక్షణమే తొలగించాల్సిన ఆవశ్యకతను నొక్కివక్కాణించారు. తన రెండు పేజీల బహిరంగ లేఖలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులకు సంబంధించి ప్రజల మనసుల్లో నెలకొన్న ఆలోచనలు, ఆందోళలను వివరించి వాటిని పరిష్కారం చేయాలని సూచించారు. నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా వైద్య సేవల నాణ్యతను పెంచి, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇటీవల విడుదల చేసిన స్వర్ణ ఆంధ్రప్రదేశ్2047 విజన్ డాక్యుమెంట్ మేరకు ఆరోగ్య, సంపన్న, ఆనంద ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణకు వైద్యులు, ఇతర సిబ్బంది పునరంకితం కావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. ప్రభుత్వాసుపత్రులకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న అభిప్రాయలు, ఆందోళనలను వివరిస్తూ....రోగుల పట్ల వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో సహ ఇతర వైద్య సిబ్బంది వైఖరి, సకాలంలో రోగుల్ని పరిశీలించడం, నిర్దేశిత పనివేళల్లో వైద్యులు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండడం, స్పెషలిస్టు మరియు సీనియర్ వైద్యులు నిర్దేశించిన విధంగా ఓపీ, ఐపీ సేవల్ని అందించడం, రోగ నిర్ధారణ పరికరాల పనితీరు, ప్రైవేట్ పరీక్షా కేంద్రాలకు రోగుల్ని పంపడం, పరిశుభ్రత వంటి విషయాల్లో లోపాలున్నాయని మంత్రి వివరించారు. అయినా.. .ప్రభుత్వాసుపత్రుల్లో రోజు రోజుకీ పెరుగుతున్న ఓపీ, ఐపీ రిజిస్ట్రేషన్లు వాటి పట్ల ప్రజలకున్న నమ్మకాన్ని వెల్లడిస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. మంత్రిగా బాధ్యతల్ని స్వీకరించినప్పటి నుంచి ప్రభుత్వాసుపత్రుల్లో సమస్యల్ని పలు మార్లు సమీక్షించి వాటి పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలిచ్చామని మంత్రి తెలిపారు. గత ఆరు నెలలుగా రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం వ్యవస్థీకృతం చేసిన ఉన్నత స్థాయి పర్యవేక్షణ, క్రమానుగత సమీక్షలతో ప్రభుత్వ వైద్య సేవల్లో నాణ్యత మెరుగుపడటం పట్ల మంత్రి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులకు సంబంధించి...ఖర్చుతో కూడిన వైద్యం, రోగ నిర్ధారణ కోసం అనవసరమైన పరీక్షలు చేయించడం, రోగులతో వైద్యులు అతి తక్కువ సమయాన్ని గడపడం, నర్సింగ్ మరియు ఇతర సాంకేతిక సిబ్బందికి తక్కువ వేతనాల చెల్లింపు వంటి అంశాలు ప్రైవేట్ వైద్య రంగంలో నెలకొన్న వ్యాపార దృక్పధానికి అద్దం పడుతున్నాయని, ఈ అంశాలకు సంబంధించి ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు దృష్టి సారించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది రోగుల పట్ల సానుభూతి, సదవగాహన, ఆర్ద్రత, నిబద్ధతలతో వ్యవహరిస్తూ, వైద్యో నారాయణో హరి అన్న సూక్తికి అనుగుణంగా నడుచుకుంటూ సేవల నాణ్యతను పెంపొందించాల్సిన ఆవశ్యకతను ఆయన తన లేఖలో ఉద్ఘాటించారు.

# ముగ్గురు ఐఎఎస్‌ల పదవీ విరమణ

**విజయవాడ జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాక కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో పాటు మరో ఇద్దరు ఐఎఎస్ అధికారులు పదవీ విరమణ చేశారు. గత ఏడాది వీరు తమ బాధ్యతలనుంచి విరామం తీసుకున్నారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి పోలా భాస్కర్ పదవీ విరమణ చేశారు బీసీ సంక్షేమ శాఖతో పాటు ప్రస్తుత భాస్కర చూస్తున్న పోస్టులను పూర్తి అదనపు బాధ్యతగా ఎ.సూర్యకుమారికి అప్పగించారు. రాజశేఖర్ స్థానంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పోస్టులో ఎవరినీ నియమించలేదు. ఆయనకే కొనసాగింపు ఇస్తారని అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులకు పదోన్నతి లభించింది. పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ కేంద్ర ఆర్థికశాఖలో సంయుక్త కార్యదర్శిగా ఉన్న సాల్మన్ ఆరోఖ్యరాజ్‌లకు ముఖ్య కార్యదర్శి హోదా పదోన్నతి లభించింది. ముఖ్యమంత్రికి అదనపు కార్యదర్శిగా ఉన్న కార్తికేయ మిశ్రా, సెర్ప్ సీఈఓ జి.వీరపాండ్యన్ వైఎస్సార్ జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీదర్‌లకు కార్యదర్శులుగా పదోన్నతి లభించింది. ఈ అధికారులంతా పదోన్నతి తర్వాత కూడా ప్రస్తుతం వారు నిర్వహిస్తున్న పోస్టుల్లోనే కొనసాగనున్నారు.

# ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎన్‌జివో, ఉపాధ్యాయ సంఘాల నేతలు

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏపీ ఎన్‌జీజీవో నూతన నాయకత్వంలో ఏపీ ఎన్‌జీజీవో నేతలు బుధవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు అందజేశారు. నూతన సంవత్సరంలో విజన్ ఉన్న సీఎం నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అన్నివిధాలుగా సహకరించేందుకు ముందుంటారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఉద్యోగుల్లో నూతన ఉత్సాహాన్ని, ఆశలను నింపిందని అన్నారు. ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, సరెండర్ లీవ్ బకాయిలతో పీఆర్‌సీ కమిషన్‌ను నియమించాలని కోరారు. 70 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయసు గల పెన్షనర్ల,.ఫ్యామిలీ పెన్షనర్లకు రివైజ్డ్ అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ మంజూరు చేయాలని కోరారు..ఏపీ ప్రభుత్వరంగ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 సంవత్సరాలుగా పొడిగించాలన్నారు., ఆంధ్రప్రదేశ్ గురుకులాస్ (సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్స్) ఉద్యోగులకు పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పొడిగించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, 2004, సెప్టెంబర్ 1కు ముందు నోటిఫికేషన్ లో సెలెక్ట్ అయిన ఉద్యోగస్తులందరినీ పాత పెన్షన్ విధానమునకు తీసుకురావాలని,

ఇటీవల తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు తొలగించిన వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఎంపీహెచ్‌ఏ సిబ్బందిని తిరిగి విధులలోకి చేర్చుకోవాలని, జీపీఎస్ గెజిట్ నిలుపుదల వంటి అంశాలపై నాయకులు ముఖ్యమంత్రివర్యులకు వినతిపత్రం అందజేశారు.


ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపినవారిలో ఏపీజెఏసి చైర్మన్, ఏపీఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివారెడ్డి, రాష్ట్ర ఏపీ జేఏసీ సెక్రటరీ జనరల్ కేఎస్ఎస్ ప్రసాద్, విబిబివీ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తి. విద్యా సాగర్. యూటీఎఫ్ నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు, ఏపీటీఎఫ్ అధ్యక్షురాలు సీహెచ్ మంజుల, ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్, ఏపీ పీటీడీ (ఎన్ఎంయు) అధ్యక్షులు రమణారెడ్డి, ఏపీఎన్జీజీవో సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సీహెచ్



ముఖ్యమంత్రికి సమస్యలపై వినతి పత్రం అందజేసిన ఎన్‌జీజివో, ఉపాధ్యాయ సంఘాలనేతలు

పురుషోత్తం నాయుడు, రాష్ట్ర సహాధ్యక్షులు వి.దస్తగిరి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డీవీ రమణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.జగదీశ్వరరావు,

పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చౌడగిరి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాస్ రావు, కడప జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాసులు, పశ్చిమ కృష్ణ కార్యదర్శి డి. సత్యనారాయణ రెడ్డి, ఆర్ఎస్.హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎం చంద్రబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిఎస్

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఉండవల్లిలోని ఆయన నివాసగృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను పలువురు ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు తెలిపారు. ఆయన నేతృత్వంలో సముచిత ప్రజాసేవలను, ఆదర్శవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ కార్యక్రమంలో అంకిత భావంతో పనిచేస్తామన్నారు. పభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, డీజీపీ ద్వారకా తిరుమలరావు, సమాచార పౌకసంబంధాల శాఖ సంచాలకులు హిమన్షు శుక్లా, ఆయన సతీమణి ఐఎఎస్ అధికారిణి కృతికా శుక్లా, ప్రభుత్వ పూర్వపు ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు సీఎం చంద్రబాబును కలుసుకుని, శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# డిసెంబరులో తెగ తాగేసారు..

**హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త:** తెలంగాణలో డిసెంబర్ నెలలో మద్యం అమ్మకాలు రికార్డ్ స్థాయిలో జరిగాయి. డిసెంబర్ 1 నుంచి 31 వరకు రూ.3,615 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. ముఖ్యంగా డిసెంబర్ 23 నుంచి డిసెంబర్ 31 వరకు అమ్మకాలు రోజురోజుకూ పెరిగాయి. ఈ కొద్ది సమయంలోనే రూ. 1,700 కోట్ల అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 30న అయితే ఏకంగా సగటున రోజువారీ సేల్స్ కంటే రెండింతల ఎక్కువ సేల్స్ జరిగాయి. 23వ తేదీ నుంచి 31 వరకు భారీగా అమ్మకాలు జరిగాయి. సాధారణ రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతుండగా, వారంతంలో రూ.200 కోట్ల నుంచి రూ.300 కోట్ల వరకూ చేరుకున్నాయి. ఇక డిసెంబర్ నెల చివరి వారంలో మాత్రం మద్యం అమ్మకాలు రెట్టింపు అవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 2,620 మద్యం షాపులు, 1,117 బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్స్ ఉన్నాయి. 51 కంపెనీల ద్వారా 1,000 రకాల మద్యం ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నాయి. ఆయా ప్రాంతాలకు 19 డిపోల నుంచి బేవరెజ్ సంస్థ మద్యం సరఫరా చేస్తోంది. ప్రతి నెలా 40 లక్షల నుంచి 45 లక్షల కేసుల బీర్లు, 30 లక్షల నుంచి 35 లక్షల కేసుల లిక్కర్ అమ్మకాలు జరుగుతున్నాయి. అయితే కొత్త సంవత్సరం చివరి రోజున భారీగా అమ్మకాలు జరగాయి. నూతన సంవత్సరం వేళ 2024 డిసెంబర్ 30వ తేదీన రూ.402 కోట్ల మద్యం అమ్మకాలు జరగగా, 31న రూ.282కోట్ల అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 30, 31వ తేదీ రెండు రోజుల్లో రూ.1000 కోట్ల మద్యం అమ్మకాలే లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ చర్యలు చేపట్టగా రూ.684కోట్ల రూపాయలు అమ్మకాలు జరిగాయి. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల నుంచి మద్యం రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. 2022 డిసెంబర్‌లో రూ.3,100 కోట్లు, 2023లో 4,292 కోట్లు, 2024 డిసెంబర్ 31వ తేదీ వరకు రూ.3,615 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయని అధికారులు పేర్కొన్నారు. వీటిలో 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగినట్లు ఆధికారులు తెలిపారు. డిసెంబర్ 23న రూ.193 కోట్లు, డిసెంబర్ 24న రూ.197 కోట్లు, డిసెంబర్ 24న రూ197 కోట్లు, డిసెంబర్ 26న రూ.192 కోట్లు, డిసెంబర్ 27న రూ.187 కోట్లు, డిసెంబరు 28న రూ.51కోట్లు, డిసెం బర్ 28న రూ.191 కోట్లు, డిసెంబర్ 30న రూ.402 కోట్లు, డిసెంబర్ 31న రూ.282 కోట్ల విలువైన అమ్మ కాలు జరిగాయి. మద్యం అమ్మకాలపై ప్రొబిషన్ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇతర రాష్ట్రాల మద్యం అమ్మకాలు జరగకుండా, కల్తీ మద్యం అమ్మకాలు చేపట్టకుండా విట్రో యాప్ ద్వారా ప్రత్యేక నిఘా ఉంచారు. దీని ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ బాటిల్ ఏ రాష్ట్రానికి చెందినది, ఎక్కడ తయారు చేశారు ? వంటి వివరాలు తెలుస్తా యని అధికారులు తెలిపారు. దీంతో పాటు 42 ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, టిజిపిఎ, టిజి, నాబ్, నార్కొటిక్స్, టాస్క్‌ఫోర్స్ ఆధ్వ ర్యంలో 70 బృందాల ద్వారా తనిఖీలు చేపట్టారు.



# 152 కేసులు, 223 మంది అరెస్టు: రూ.82.78లక్షల లంచం సొమ్ము జప్తు

## లంచాలు అడిగేవారి గురించి ధైర్యంగా 1064కు ఫిర్యాదు చేయండి: ఎసిబి డిజి విజయ్ కుమార్ వెల్లడి

ఎసిబి 2024 రౌండప్



**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్ర అవినీతి నిరో ధకశాఖ చాలా కాలం తరువాత వార్షిక నివేదికను విడు దల చేసింది. 2024 యేడాదికి సంబంధించి ఎసిబి నమోదు చేసిన కేసులు, అరెస్టు చేసిన వ్యక్తులు, జప్తు చేసిన లంచం తాలూకు సొమ్ము తదితర వివరాలను ఆ విభాగం డిజి విజయ్‌కుమార్ మీడియాకు వెల్లడిం చారు. 2024లో మొత్తం మీద రాష్ట్ర వ్యాప్తంగా 152 ఎసిబి కేసులు నమోదవగా ఇందులో 129 రెడ్ హ్యాండెడ్ ట్రాప్‌లు కాగా 11 ఆదాయానికి మించి ఆస్తులు కలి గిన కేసులు, మరో 12 ఇతర కేసులున్నాయని ఆయన తెలి పారు. 129 రెడ్ హ్యాండెడ్ ట్రాప్ కేసుల్లో 200 మంది నిందితులు అరెస్టయ్యారని, వీరిలో 159 మంది ప్రభు త్వ ఉద్యోగులని, మిగతా వారు ఇతరులని ఆయన వెల్ల డించారు. 2024 ఏడాదిలో 11 అక్రమాస్తుల కేసుల రెగ్యులర్ విచారణ జరిగిందని, 29 చోట్ల ప్రభుత్వ విభాగాల్లో ఆకస్మిక తనిఖీలు చేబట్టామని దీనిపై సర్కా రుకు నివేదిక ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో 105 కేసులకు సంబంధించి విచా రణకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని, ఈ కేసుల్లో ఛార్జిషీట్ దాఖలు చేయడం జరిగిందని విజయ్ కుమార్ తెలిపారు. 2024లో 16 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయని, శిక్షల శాతం 64 శాతంగా వుందని ఆయన తెలిపారు. 2024 సంవత్సరంలో 26 పాత కేసుల విచారణ పూర్తి చేశామని, ఇందులో 2018కు సంబంధిం చి ఒక కేసు, 2019కు సంబంధించి మూడు కేసులు, 2020, 2021లకు సంబంధించి ఐదు కేసులు 2022కు సంబంధించి 12 కేసులున్నాయని ఎసిబి డిజి తెలిపా రు. ఇక 129 రెడ్ హ్యాండెడ్ ట్రాప్ కేసులకు సంబంధించి 82 లక్షల 78 వేల రూపాయల లంచం సొమ్మును జప్తు చేశామని, ఇదే సమంయలో బాధితులకు చెందిన 64 లక్షల 80 వేల రూపాయలను వారికి అందజేశామని ఆయన తెలిపారు.

ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులు, అక్రమాస్తుల కేసుల్లో 97 కోట్ల 42 లఠక్షల 67 వేల రూపాయల ఆస్తులను జప్తు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. డిసెంబర్ నెల మూడవ తేదీ నుంచి 12వ తేదీ వరకు అవినీతి వ్యతిరేక వారోత్సవ ం నిర్వహించి ప్రభుత్వ విభాగాల్లో అవినీతికి వ్యతిరేకంగా ప్రచారం చేశామని, ప్రజలతో పాటు విద్యార్థుల్లో చైతన్యం తెచ్చేందుకు కార్యక్రమాలు నిర్వహించామని ఆయ న పేర్కొన్నారు.

కాగా సర్కారీ విభాగాల్లో ఎవరు లంచం అడిగినా అది తీవ్రమైన నేర మని ఆయన తెలిపారు. దీనిపై బాధితులు 1064 టోల్ ఫ్రీనంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

# శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలో నీరు లీక్

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో వారం రోజులుగా నీరు లేకవుతోంది. ప్రధానంగా 1వ యూనిట్ డ్రాఫ్ట్ ట్యూబ్ జీరో ఫ్లోర్ నుండి ఈ లీకేజీ జరుగుతున్నట్లు గుర్తించారు. దీంతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్కో అధి కారులు అప్రమత్తమయ్యారు. అక్కడ సిసి కెమెరాల ద్వారా ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నారు. నీరు లీకవుతున్న ప్రాంతాన్ని హైదరాబాద్ విద్యుత్ సౌధ నుండి జర్నల్ హైడెల్ అధికారులు పరిశీలించారు. తక్షణమే ఈ సంఘటనపై నివేదిక ఇవ్వాలని శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఇంజనీర్లను ఆదేశించారు. కాగా గత ఏడాది సెప్టెంబరు 18వ తేదీన మొదటి సారిగా సన్నటి నీటి చుక్కలు లీకేజీ కావడం ప్రారంభమైనా, నెల రోజుల నుండి నిరంతరాయంగా అధికారులు విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. అంతేకాకుండా ఇదే సమయంలో విద్యుత్ ఉత్పాదనతో పాటు, పంపు మోడ్ పద్ధతిలో శ్రీశైలం డ్యాంలోకి నీటి మళ్లింపు ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

# తిరుమల సమాచారం

## భక్తుల నూతన సంవత్సరం సందడి

### - గోవిందనామస్మరణలతో మారుమోగిన కొండ



**తిరుమల,జనవరి 1ప్రభాత వార్తప్రతి నిధి:** పాత సంవత్సరానికి వీడ్కో లు పలికి నూతన సంవత్సరానికి(2025) స్వాగతం పలకడంతోబాటు ఇష్టదైవం దర్శనానికి వచ్చిన అశేషసంఖ్యలో భక్తులు ఆలయం ముందే సంబరాలు చేసుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలు దాటిన తరువాత సామాన్య భక్తులు ఆలయం ముందుకు చేరి అక్కడ గోవిందనామస్మరణలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం కొత్త సాంప్రదాయంగా కనిపించింది. ఎక్కడెక్కడి నుండో వచ్చిన భక్తులు నూతన సంవత్సరం ఆరంభ సమయానికి ఆలయం ముందుకు చేరుకున్నారు. అందరూ గోవిందనామ ఉచ్చరణ చేసి అఖిలాండం వద్ద కర్పూర హారతులు పట్టారు. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇష్టదైవం చెంత నూతన సంవత్సరం స్వాగతం ఆనందంగా ఉందని పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అన్నప్రసాదభవనంలో మరో కియోస్క్‌యంత్రం



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి ప్రతిరోజూ దేవదేవుని దర్శనం కోసం తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా అందిస్తున్న టిటిడి అన్నప్రసాదం విభాగానికి దాతలు భారీగానే విరాళాలిస్తున్నారు. సామాన్య భక్తులు కూడా తమ విరాళాలను 1రూపాయి నుండి లక్షరూపాయల లోపు అందించేందుకు వీలుగా అన్నప్రసాదం భవనంలో కియోస్క్‌యంత్రాలు(సెల్ఫ్ ఆపరేటెడ్ ఆన్‌లైన్ పేమెంట్) ఏర్పాటవుతున్నాయి .బుధవారం ఉదయం భవనంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా అందజేసిన కియోస్క్ యంత్రాన్ని ఏర్పాటుచేసి దాన్ని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రారంభించారు. అన్నప్రసాదానికి విరాళాలివ్వాల్సిన భక్తుల కోసం ఇది దోహదపడుతుందని అదనపు ఇఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఇఒ రాజేంద్ర, ఐటి డిజిఎం వెంకటేశ్వరనాయుడు, యుబిఐ తిరుపతి ప్రాంతీయ అధికారి జి.రాంప్రసాద్, డిప్యూటీ రీజనల్ హెడ్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి : కేంద్రమంత్రి షెకావత్



**తిరుమల,జనవరి 1ప్రభాత వార్తప్రతినిధి:** నూతన ఆంగ్ల సంవత్స రంలో కలియుగ ప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని కోరుకున్నట్లు కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తెలిపారు. ఆయన విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరికీ శుభాలు కలగాలి - తిరుమలేశుని దర్శనంలో జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్‌సిన్హా



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, కాశ్మీర్ ప్రజలకు మంచి జరగాలని వేడుకున్నట్లు ఆ రాష్ట్ర గవర్నర్ మనోజ్‌సిన్హా తెలిపారు. 2025 నూతన ఆంగ్ల సంవత్సరం అందరికీ మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ఆరంభంతో బుధఉదయం అనుచరులతో కలిసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలు అందజేశారు.

# శాంతి భద్రతల్లో తెలంగాణ సర్కార్ ఫెయిల్



బుధవారం సంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాతున్న ఎమ్మెల్యే హరీష్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అందించడంలో రాష్ట్ర ప్రభు త్వం విఫలమైందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. బుధవారం సంగారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టారు హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. వ్యవసాయ మంత్రి, ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రి రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు కుస్తీ పడుతున్నారని విమర్శించారు. రైతు భరోసా కోసం రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని చెప్పడం రైతులను అవమానపరచడం కాదా అని ప్రశ్నించారు. వానకాలం, వేసంగి కి కలిపి ఎకరానికి 15000 చొప్పున రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్తి సాగు చేసే రైతులకు పసుపు, అల్లం, చెరుకు రైతులకు ఒకేసారి మాత్రమే రైతు భరోసా ఇస్తామనడం రైతులను మోసం చేయ డమేనని అన్నారు. వ్యవసాయ కూలీలకు 28వ తారీఖు నాడే 12,000 రూపాయలు ఇస్తామని ప్రభుత్వం మాట తప్పిందన్నారు. వ్యవసాయ కూలీలకు కోత పెట్టేందుకు వారి సంఖ్యను తగ్గించేందుకు కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. ఎలాంటి షరతులు లేకుండా ఉపాధి హామీ కార్డు ద్వారా పనిలోకి పోతున్న కోటి నాలుగు లక్షల మందికి సంవత్సరానికి 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రైమ్ రేట్ లో తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు ఎల్లో జోన్లకు వెళ్ళిందని, ఇది ఎంతో బాధాకరమైన విషయమన్నారు. పోలీసులను రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు కోసం వాడుకుంటు న్నాడని హరీష్ రావు ఆరోపించారు. తెలంగాణ పోలీసుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాడని ఆరోపించారు. పోలీసు లోగోలను మార్చుడు కాదు పోలీసులకు అవసరమైన సాంకేతికతను నిధులను అందించాలని డిమాండ్ చేశారు. ఇదే రేవంత్ రెడ్డి గతంలో రైతుబంధు ఏడాదికి మూడుసార్లు ఎందుకు ఇవ్వరు అని అడిగారని, ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వలేదు.

2-1Pg7.qxd:2-1Pg7.qxd 01/01/01 8:46 AM Page 1




# అతిపెద్ద సోలార్ వాల్ నిర్మిస్తున్న చైనా



**బీజింగ్, జనవరి 1:** చైనా విద్యుత్ అవసరాలను అధిగమించడం, విద్యుత్ కొనుగోళ్లను తగ్గించుకుని ఆర్థిక వృద్ధికి దోహదపడేవిదంగా చైనా భారీ సోలార్ వాల్‌నునిర్మిస్తోంది. ఇన్నర్ మంగోలియాలోని కబుకీ ఎడారిలో ఈ సోలార్ వాల్‌నిర్మాణపనులు వేగంగా జరుగుతున్నాయి. గతంలో నిర్మానుష్య ఎడారి ప్రాంతాన్ని సీ ఆఫ్ డెత్‌గా వర్ణించే చైనా ఇటీవలి కాలంలో ఈప్రాంతంలో ఏర్పాటుచేసిన సోలార్ ప్యానెళ్ల కారణంగా ఫోటోవాల్టాయిక్ సముద్రంగా ఈప్రాంతం మారిపోయిందని ప్రకటించింది. ఈ సోలార్ వాల్ 400 కిలోమీటర్ల పొడవు. ఐదు కిలోమీటర్ల వెడల్పుతో నిర్మాణంచేపట్టనున్నారు. ఇక్కడినుంచి సుమారు 100 గిగావాట్లవిద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనితో బీజింగ్ విద్యుత్ అవసరాలను తీర్చనున్నారు. ఇప్పటి వరకూ సుమారు 5.4 గిగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేయగల సోలార్ ప్యానెల్స్‌ను అమర్చినట్లు చైనా ప్రకటించింది. కాగాక బుకి ఎడారిలో వేడి వాతావరణం చదునైన భూమి పారిశ్రామిక ప్రాంతాలు దగ్గరగా ఉండటం వంటి అంశాలు సోలార్‌ప్రాజెక్టుకు దానిని అనువుగాచేస్తాయన్నారు. నాసాకు చెందిన ల్యాండ్ శాట్ 8,9 ఉపగ్రహాలు ఇక్కడిపరిస్థితిని చిత్రీకరించాయి. వీటిలో 2017-2024 మధ్య డిసెంబరులో వాటిని పోల్చి చూస్తే స్పష్టమైన మార్పు కనిపించిందని చెపుతున్నారు. పరుగెడుతున్న గుర్రం ఆకారంలో జున్మా సోలార్ పవర్‌స్టేషన్‌ను ఇక్కడ నిర్మించింది.

ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ ప్యానల్స్ ఇమేజ్‌గా రికార్డు సాధించింది. ఏటా 200 కోట్ల కిలోవాట్‌ల విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేస్తుందని, నాలుగు లక్షలమంది ప్రజల అవసరాలను తీరుస్తుందని అన్నారు. ప్రస్తుతం చైనాలో సోలార్ విద్యుత్‌సంస్థలు మొత్తంగా 3,86,875 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతోఉన్నాయి. ఇదిప్రపంచం మొత్తం సామర్థ్యంలో సగానికి సమానం. ఆ తర్వాత స్థానంలో అమెరికా 79,364 మెగావాట్లను ఉత్పత్తి చేస్తుంది.



# జనంపైకి దూసుకొచ్చిన కారు

## జనసమూహంపై డ్రైవర్ కాల్పులు

## పది మంది మృతి, 30మందికిపైగా గాయాలు

**న్యూ అర్లీన్స్(యుఎస్ఎ),జనవరి 1:** కొత్తసంవత్సరం వేళ అమెరికాలో తీవ్ర విషాద సంఘటన చోటుచేసుకుంది. జనంపైకి ఒక వాహనం దూసుకెళ్లిన ఘటనలో పదిమంది మృతి చెందారు. మరో 30 మందికిపైగా గాయాలయ్యాయి. వేగంగా ఒక వాహనం దూసుకొచ్చింది. అనంతరం డ్రైవర్ బయటకు వచ్చి జనాలపై కాల్పులుజరిపినట్లు స్థానికులు చెపుతున్నారు. లూసియానాలోని న్యూ అర్లీన్స్‌లో ఈ ప్రమాదంజరిగింది. ఆప్రాంతంలో ఉన్న కెనాల్ అండ్ బోర్బన్‌స్ట్రీట్‌కూడలిలో కొత్త సంవత్సర వేడుకలు జరిగాయి. దీనితో అక్కడ భారీ సంఖ్యలో జనం గుమికూడారు.అదే సమయంలో వేగంగా ఒక వాహనం అక్కడున్న వారిపైకి దూసుకొచ్చింది. అందులో నుంచి బయటకు వచ్చిన డ్రైవర్ సమూహంపై కాల్పులు జరిపాడు. అప్పటికే పలువురు మృతిచెందగా సుమారు 30 మందికిపైగా గాయపడ్డారు. స్పందించిన పోలీసులు డ్రైవర్‌పై కాల్పులు జరిపారు. ఇదే తరహాలో జర్మనీలోక్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న ప్రజలపైకి ఇదే తరహాలో కారు దూసుకెళ్లింది. జర్మనీలోని మాగ్డెన్‌బర్గ్2లో ఈసంఘటన జరిగింది. ఐదుగురు చనిపోయారు. 200 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. సౌదీ అరేబియాకు చెందిన ఒక వ్యక్తి ఈ ఘాతుకానికి తెగబడినట్లు అప్పట్లో జర్మనీ పోలీసులు నిర్ధారించి పట్టుకున్నారు.



# బీహార్‌మంత్రిని ఢీకొట్టిన టెంపో

## మంత్రిసహా ముగ్గురికి గాయాలు

**పాట్నా,జనవరి 1:** బీహార్ ఎక్సైజ్‌శాఖ మంత్రి రత్నేశ్‌సదా రోడ్డుప్రమాదంలో గాయపడ్డారు. మార్నింగ్ వాక్‌కు వెళ్లిన ఆయనను టెంపో ఢీకొట్టింది. అధికారుల వివరాలప్రకారం రత్నేశ్‌సదా కొత్తసంవత్సర వేడుకలకోసం తన గ్రామానికి వెళ్లారు. తెల్లవారుజామున మంత్రి ఆయన సోదరుడు భద్రతా సిబ్బందితో కలిసి మార్నింగ్ వాక్‌కువెళ్లారు. ఆ సమయంలో వారిని ఓ టెంపో ఢీకొట్టింది. దీనితో ముగ్గురికి గాయాలయ్యాయి. వెంటనే వారిని సదర్ ఆసుపత్రికి తరలించగా వారికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. చికిత్స అనంతరం మంత్రి ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయ్యారు. అతివేగమే ప్రమాదానికి కారణమని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు ముందు ఆ టెంపో మరో ఇద్దరిని ఢీకొట్టిందని పోలీసులు తెలిపారు. అయితే నిందితుడు మాత్రం పరారీలో ఉన్నాడని గాలింపుజరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## డ్రగ్స్ కేసులో అరెస్టయిన ఎనిమిది మంది

# పాకిస్థానీయులకు 20 యేళ్ల జైలు శిక్ష!

**ముంబయి, జనవరి 1:** డ్రగ్స్ కేసులో ముంబయి కోర్టు ఎనిమిది మంది పాకిస్తాన్ పౌరులకు జైలు శిక్ష విధించింది. 2015లో దాదాపు రూ.7 కోట్ల విలువైన 200 కిలోల డ్రగ్స్ కేసులో ఒక్కొక్కరికి 20 ఏళ్ల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద ఎనిమిది మందిని దోషులుగా నిర్ధారించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి వారికి శిక్షలు ఖరారు చేశారు. గరిష్టంగా 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.2లక్షల చొప్పున జరిమానా విధించారు. 2015లో గుజరాత్ తీరంలో హెరాయిన్‌ను తరలిస్తున్న బోటును భారత కోస్ట్‌గార్డు అధికారులు పట్టుకున్నారు. ఆ బోటులో 11 డ్రమ్ములు, గోధుమ వర్ణం పొడితో కూడిన 20 ప్లాస్టిక్ పౌచ్‌లను గుర్తించారు. ఆ ప్యాకెట్లలోని పదార్థాన్ని గుర్తించగా హెరాయిన్ అని తేలింది.



ఎనిమిది మంది పాకిస్తాన్ జాతీయులతో పాటు మూడు శాటిలైట్ ఫోన్‌లు, జిపిఎస్ నావిగేషన్ చార్ట్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశారు.

అనంతరం నిందితులను దక్షిణ ముంబయి పోలీసులకు అప్పగించారు. అయితే ఈ కేసులో నిందితులకు గరిష్టంగా శిక్ష విధించాలని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా చేసేవారికి ఈ తీర్పు హెచ్చరికగా ఉండేలా చూడాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుమేశ్ పుంజ్వానీ కోర్టును అభ్యర్థించారు. ఇరు పక్షల వాదనలు విన్న జడ్జి ఈ కేసులో దోషులకు శిక్షలు ఖరారు చేశారు.

# సంస్కరణల సంవత్సరంగా 2025

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, జనవరి 1:** భారత రక్షణ దళాల్లో సమీకృత థియేటర్ కమాండ్ల ఏర్పాటు దిశగా ఈ యేడాది మరిన్ని అడుగులు పడే అవకాశం ఉంది. తాజాగా నూతన సంవత్సరం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆధ్వర్యంలో కీలక సమావేశం జరిగింది. 2025 నుంచి సంస్కరణల సంవత్సరంగా ప్రకటించారు. కీలక ప్రాజెక్టులు, సంస్కరణలు, ఇతర అంశాల పురోగతిని ఈ సందర్భంగా సమీక్షించారు. సమష్టిగా వివిధ రకాల ఆపరేషన్లు నిర్వహించగల సామర్థ్యమున్న టెక్ ఫోర్స్‌గా మార్చే దిశగా పని చేయనున్నారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను గుర్తించారు. సైబర్, స్పేస్, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, హైపర్ సోనిక్ రోబోటిక్స్ రంగాలపై సంస్కరణలు దృష్టిసారించాలని ఈ భేటీలో రక్షణశాఖ నిర్ణయించింది. ఆపరేషన్ల అవసరాలకు తగినట్లు దళాల మధ్య సమన్వయం, సహకారం పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకొన్నారు. అవసరాలకు తగినట్లు వెంటనే సమకూర్చుకోవడం, అభివృద్ధి చేయడానికి వీలుగా కీలకమైన ఆయుధ కొనుగోళ్ల ప్రొసీజర్స్ సరళీకరించాలని నిర్ణయించారు. సాయుధ దళాల ఆధునీకరణ ప్రయాణంలో సంస్కరణల సంవత్సరం కీలకమైన ముందడుగని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. దేశ రక్షణ సన్నద్ధతలో ఈ చర్యలు ఊహించని ముందడుగుకు పునాదిగా మారతాయి అని ఆయన వ్యాఖ్యానించారు.

# ఓటింగ్ సమయంలో ప్రజలు మమ్మల్ని విస్మరిస్తున్నారు

## మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్‌సేన అధినేత రాజ్‌ఠాక్రే ఆవేదన



**ముంబయి, జనవరి 1:** మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్‌సేన అధినేత రాజ్‌ఠాక్రే కీలక వ్యాఖ్యలు చేశారు. ఏదైనా సమస్య పరిష్కారానికి తమ పార్టీ ఎంఎన్ఎస్‌ను ఆశ్రయించేందుకు మొగ్గ చేసిన ప్రజలు ఓటింగ్ సమయంలో మాత్రం విస్మరిస్తున్నారని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఏదైనా సమస్యకు పరిష్కారం కావాలనుకున్నప్పుడు ప్రజలు మా పార్టీ గురించి ఆలోచిస్తారు. కానీ, ఎన్నికల రోజు మాత్రం పట్టించుకోవడంలేదు. అయితే ఎన్నికల ఫలితాలను పట్టించుకోకుండా ముందుకు సాగాలి అని రాజ్‌ఠాక్రే పోస్టు చేశారు. త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు పార్టీ శ్రేణులకు నూతన సంవత్సరం సందర్భంగా తెలిపారు. కాగా మహారాష్ట్రలో 200 అసెంబ్లీ స్థానాలుండగా 230 సీట్లను గెలుచుకుని మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే 125 స్థానాల్లో ఎంఎన్ఎస్ పోటీ చేసింది. కానీ ఒక్కసీటు కూడా గెలుచుకోలేకపోయింది. ముంబయిలోని మాహిం స్థానం నుంచి బరిలోకి దిగిన రాజ్ ఠాక్రే కుమారుడు అమిత్ ఠాక్రే సైతం ఓటమి చవి చూశారు.



# పలు రైలు వేళల్లో మార్పులు

## ఒకటి నుంచే అమలులోకి

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్త ప్రతినిధి:** దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు రైళ్ల ప్రయాణ వేళల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు ట్రైన్ టైమింగ్స్, నెంబర్ల మార్పుపై సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పులు జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది. రైల్వే సర్వీసులను మరింత మెరుగుపరిచేందుకు, ప్రయాణికులకు బెస్ట్ సర్వీసెస్ అందించేందుకు ఈ మార్పులు చేసినట్లు పేర్కొంది.

దాదాపు 94 రైళ్ల టైమింగ్స్‌లో మార్పులు చేసింది. ఇందులో విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లాల్సిన రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ సైతం ఉంది. విజయవాడ స్టేషన్‌లో ఇక నుంచి 15 నిమిషాలు ముందుగానే రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరుతుంది. పాత షెడ్యూల్ ప్రకారం విజయవాడ రైల్వే స్టేషన్‌లో ఉదయం 6.15 గంటలకు బయలుదేరాల్సిన ట్రైన్, మార్చిన షెడ్యూల్ ప్రకారం ఉదయం 6 గంటలకే బయలుదేరనుంది. నిత్యం విజయవాడ నుంచి విశాఖ వెళ్లే ప్రయాణికులు భారీ సంఖ్యలో రత్నాచల్ ట్రైన్‌లో ప్రయాణిస్తుంటారు. ఈ మార్పులను ప్రయాణికులు గమనించాలంటూ దక్షిణ మధ్య రైల్వే సూచించింది. అదే విధంగా మరిన్ని ట్రైన్లలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి.

**రైళ్లు నెంబర్లు మార్పు**

దక్షిణ మధ్య రైల్వేలో సుమారు 88 రైళ్ల నెంబర్లను సైతం మార్పులు చేశారు. మరికొన్ని రైళ్లకు ఆగే స్టేషన్ల పెంచారు. వీటిని ప్రయోగాత్మకంగా కొన్ని స్టేషన్లను సెలక్ట్ చేసినట్లు పేర్కొన్నారు. వీటితో పాటు 14 ఎక్స్‌ప్రెస్ ట్రైన్లు, 21 ప్యాసింజర్ రైళ్ల వేగాన్ని పెంచుతున్నట్లు ప్రకటనలో తెలిపారు. విజయవాడ మీదుగా కొన్ని కొత్త రైళ్లను సైతం ప్రవేశపెట్టారు.

**ఎంఎంటీఎస్ రైళ్ల సమయాల్లోనూ మార్పులు**

జనవరి 1వ తేదీ నుంచి ఎంఎంటీఎస్ రైళ్ల ప్రయాణ వేళల్లోనూ దక్షిణ మధ్య రైల్వే మార్పులు చేసింది. ప్రయాణికుల సౌకర్యార్థం, కొత్తగా ప్రవేశపెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను అనుసంధానం చేసేందుకు వీలుగా ఈ మార్పులు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్), ఐఆర్ సిటిసి వెబ్ సైట్‌లో మారిన ప్రయాణ వేళలు చూసుకోవచ్చని తెలిపింది.

# పదోనెలలో కూడా పెరిగిన జిఎస్టీ వసూళ్లు

## డిసెంబరులో రూ.1.77 లక్షలకోట్ల రాబడి



**న్యూఢిల్లీ, జనవరి 1:** జీఎస్టీ వసూళ్లు వరుసగా పదోనెలలో కూడా 1.7లక్షల కోట్లను దాటేసాయి. డిసెంబరు నెలలో జీఎస్టీ రూపేణా మొత్తం 1.77 లక్షలకోట్ల రూపాయలు వసూలయినట్లు ప్రభుత్వం ప్రకటించింది. గత ఏడాది డిసెంబరునెలలో వసూళ్లు 7.3శాతం వృద్ధిని నమోదుచేసాయి. గతఅంతకుముందు ఏడాది అంటే 2023 డిసెంబరునెలలో 1.65 లక్షల కోట్లు మాత్రమే వసూలుకాగా నాటి డిసెంబరు గత ఏడాది డిసెంబరుమధ్య 7.3శాతం వృద్ధి కనిపించింది. అయితే 2024 ఏప్రిల్‌లో నమోదయిన 2.1 లక్షలకోట్ల గరిష్ట వసూళ్లకంటే తక్కువగానే ఉన్నాయి. అలాగే గత ఏడాది నవంబరునెలలో కూడా 1.82 లక్షలకోట్ల జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. అయితే 1.70 లక్షలకోట్లు దాటిన నెల మాత్రం వరుసగా పదోనెలగా డిసెంబరును నమోదుచేసారు. సిజిఎస్టీ వసూళ్లు 32,836 కోట్లుకాగా ఎస్జీఎస్టీ వసూళ్లు, ఐజిఎస్టీ వసూళ్లు వరుసగా 40,499 కోట్లు, రూ.47,783 కోట్లుగా ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. అలాగే సెస్‌లు సుంకాలపేరిట 11,471 కోట్లరూపాయలు వసూలయినట్లు తేలింది. దేశీయ లావాదేవీలపరంగా చూస్తే డిసెంబరునెలలో 1.32 లక్షలకోట్లుగా ఉన్నాయి. 8.4శాతం పెరిగాయి. ఇక దిగుమతులద్వారా జీఎస్టీకూడా నాలుగుశాతం వార్షికవృద్ధిని సాధించి 44268 కోట్లు వసూలుచేసారు. ఇక డిసెంబరునెలకు సంబంధించి రీఫండ్‌లు 22,490 కోట్లు చేసినట్లు తేలింది. 2023 డిసెంబరుతోపోలిస్తే 31శాతంపెరిగాయి. ఇక రీఫండ్ల సర్దుబాటు తర్వాత నికర జీఎస్టీ వసూళ్లు 3.3శాతం వార్షికవృద్ధితో 1.54 లక్షలకోట్లుగా ఉన్నట్లు కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించింది. నవంబరునెలలో జీఎస్టీ వసూళ్లు పటిష్టమైన రాబడుల వృద్ధితో పెరిగాయి. దేశీయ లావాదేవీల్లోనే 9.4శాతం వృద్ధిని నమోదుచేసి 1.40 లక్షలకోట్లు రూపాయలు వసూళ్లు జరిగాయి. ఇక దిగుమతుల సంబంధిత విభాగంలో జీఎస్టీ రాబడులు ఆరుశాతంపెరిగి 42,591 కోట్లవరకూ వసూళ్లు ఉన్నట్లు కేంద్ర పరోక్షపన్నులశాఖ ప్రకటించింది. కేంద్ర జీఎస్టీ 34,141 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ., ఐజిఎస్టీలు 43,047 కోట్లు,రూ.91,828 కోట్లు చొప్పున వసూళ్లయ్యాయి. సుంకాలతో కూడా రాబడులు 13,253కోట్లవరకూ ఉన్నాయి. నవంబరులో రీఫండ్స్‌కూడా 19,259 కోట్లుగా ఉన్నాయి. అంతకు ముందు ఏడాది రీఫండ్‌లతోపోలిస్తే 8.9శాతం తగ్గినట్లు తేలింది. జీఎస్టీ రాబడులు ఆర్థికవృద్ధికి సంకేతాలుగా నిలుస్తాయి.

# వేడుకల సందర్భంగా ముంబయిలో భారీగా ట్రాఫిక్ ఉల్లంఘనలు..

**ముంబయి, జనవరి 1:** కొత్త సంవత్సరం వేళ భారీ సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి సంబరాలు చేసుకునే విషయం తెలిసిందే. అయితే అదే సమయంలో వారు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. ఇలా దేశ ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో కొత్త యేడాది సంబరాల వేళ పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయి. ఒక్క రాత్రిలోనే 17,800 వాహనాదారులు నిబంధనలు ఉల్లంఘించినట్లు పోలీసులు పేర్కొన్నారు. న్యూఇయర్ వేడుకల సందర్భంగా నగరంలో పోలీసులు తెల్లవారుఝాము వరకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి వద్ద నుంచి మొత్తం రూ.89.19 లక్షలను జరిమానాల రూపంలో విధించినట్లు చెప్పారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, సిగ్నళ్లు జంప్ చేయడం, డ్రంకన్ డ్రైవ్ కేసులు వీటిల్లో ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నగరంలో 8 మంది అదనపు కమిషనర్లు, 29 మంది డిప్యూటీ కమిషనర్లు, 53 మంది అసిస్టెంట్ కమిషనర్లు, 2,184 మంది ఇన్‌స్పెక్టర్లు, 12 వేలకుపైగా కానిస్టేబుళ్లు రోడ్లపై విధులు నిర్వర్తించారని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

# సైబర్ నేరాలకు అడ్డాగా మారిన వాట్సప్

## కేంద్ర హోం శాఖ నివేదిక

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** సైబర్ నేరాలకు వాట్సప్ గ్రూపులు అడ్డాగా మారాయని కేంద్ర హోం శాఖ పేర్కొంది. ముఖ్యంగా మేసేజింగ్ యాప్ వాట్సప్ లోనే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆయా రాష్ట్రాలలో జరిగిన నేరాలపై విచారించిన హోం శాఖ ఈ మేరకు ఒక నివేదికను తయారు చేయడంతో పాటు దీనిపై అన్ని రాష్ట్రాలు అప్రమత్తంగా వుండాలని హెచ్చరించింది. సైబర్ నేరాలు పెరగడానికి ఇంటర్నెట్ వినియోగం కూడా ఒక కారణమని తేల్చిన హోం శాఖ దీనిని అరికట్టడం లేదా తక్కువగా వాడడం జరిగేది కాదని పేర్కొంది. ఈ క్రమంలోనే ఇంటర్నెట్‌లోని లొసుగులను ఆధారంగా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పంథాలో రెచ్చిపోతున్నారని, ఒక కోణంలో జరిగే నేరాలపై విచారణ కొలిక్కి వచ్చేలోగా మరో కోణంలో నేరాలు సాగుతున్నాయని హోం శాఖ అంతర్గత విచారణ తేల్చింది. ట్రేడింగ్ ఇన్వెస్ట్‌మెంట్, బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్, డిజిటల్ అరెస్టు ఈ తరహాలోనే పుట్టుకొచ్చాయని హోంశాఖ తన నివేదికలో తెలిపింది. ఇటీవలకాలంలో డిజిటల్ అరెస్టు పేరుతో దేశ వ్యాప్తంగా వందలాది మందిని భయపెట్టి వందల కోట్ల రూపాయలను సైబర్ నేరగాళ్ల దోచుకున్న విషయాన్ని ఈ సంద ర్భంగా హోం శాఖ ఉదహరించింది. ఈ తరహా మోసాలకు సైబర్ నేరగాళ్లు ఎక్కువగా మెసేజింగ్ ప్లాట్‌ఫాట్ వాట్సప్‌ను వాడుతున్నారని సైబర్ నిపుణులు తేల్చినట్లు హోం శాఖ వెల్లడించింది. వాట్సప్ వేదికగా నేరగాళ్లు ఎక్కువగా ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారని, దీని తరువాత ఈ జాబితాలో టెలిగ్రాం, ఇన్‌స్టాగ్రాం వున్నట్లు హోం శాఖ వెల్లడించింది. 2023..2024 ఏడాదిలో సైబర్ నేరాల జాబితాను హోం శాఖ తాజాగా వెల్లడించింది. 2024 మొదటి మూడు నెలల కాలంలో వాట్సప్ వేదికగా జరిగిన మోసాలకు సంబంధించి 43,797 ఫిర్యాదులు అందాయని ఆ నివేదికలోవుంది. టెలిగ్రాం మోసాలకు సంబంధించి 22,680, ఇన్‌స్టాగ్రాం వేదికగా జరిగే నేరాలకు సంబంధించి 19,800 ఫిర్యాదులు అందాయని హోంశాఖ వెల్లడించింది. కాగా ఈ నేరాలకోసం గూగుల్ సర్వీసెస్ ప్లాట్‌ఫాంలను మోస గాళ్లు ఉపయోగిసున్నట్లు హోం శాఖ తెలిపింది. కొంతమందిని లక్ష్యం చేసుకుని ప్రకటనలు ఇచ్చేందుకు గూగుల్ అడ్వర్టైజ్‌మెంట్ ప్లాట్ ఫాంను వినియోగిస్తున్నట్లు హోంశాఖ విచారణలో తేలింది. ఈతరహామోసాలు, నేరాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. డిజిటల్ లెండింగ్ యాప్‌ల గురించి ఎప్పటికప్పుడు తెలు సుకునేందుకు ఆయా సామాజిక మాధ్యమాలతో కలిసి పనిచేస్తున్నట్లు హోం శాఖ పేర్కొంది.




# ఎయిరిండియా విమానాల్లో వైఫై సేవలు!

**న్యూఢిల్లీ, జనవరి 1:** టాటాసన్స్ ధీనంలోని ఎయిర్ ఇండియా కీలకమైన నిర్ణయాన్ని కొత్త ఏడాది ప్రకటించింది. తన దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల్లో వైఫై ఇంటర్నెట్ కెనెక్టివిటీ సర్వీసులు అందించనున్నట్లు బుధవారం వెల్లడించింది. ఎయిర్‌బస్ ఎ 350, బోయింగ్ 787-9, సెలెక్ట్ ఎయిర్ బస్ ఎ 321 నియో విమానాల్లో వైఫై కనెక్టివిటీ అందిస్తున్నట్లు వివరించింది. దేశీయంగా విమానాల్లో ఇన్‌ఫ్లైట్, వైఫై ఇంటర్నెట్ కనెక్టివిటీ ఆఫర్‌చేస్తున్న తొలి సంస్థగా టాటాసన్స్ ఎయిర్ ఇండియా నిలిచింది. గత ఏడాదిజులైలో అంతర్జాతీయ రూట్లలోనడిచే విమానాల్లో వైఫై సర్వీస్ ఆఫర్‌చేసింది విస్తారా ఎయిర్‌లైన్స్. అయితే నవంబరులో ఎయిర్ ఇండియాలో విలీనం అయింది. విమానప్రయాణీకులకు మొబైల్‌ఫోన్లు, లాప్‌టాప్‌లవంటి పరికరాల్లో వైఫైద్వారా ఇంటర్నెట్ సేవలు వినియోగించుకునేందుకు వెసులుబాటు కల్పించాలని టెలికాం గత నవంబరునెలలోనే ప్రకటించింది. పదివేల అడుగుల ఎత్తున ప్రయాణిస్తున్న విమానాల్లో ఈ వైఫై సేవలు అందుబాటులోకి తీసుకురావాలని వెల్లడించింది. ఈక్రమంలోనే దేశీయ రూట్లలోని విమానసర్వీసుల్లో వైఫై కనెక్టివిటీ తెస్తామని ఎయిర్ ఇండియా తెలిపింది. న్యూయార్క్, అండన్, పారిస్, సింగపూర్‌వంటి అంతర్జాతీయ రూట్లలోనడిచే ఎయిర్‌బస్, ఎ350, సెలెక్ట్ ఎయిర్‌బస్ ఎ 321 నియో, బోయింగ్ బి 787-9విమానాల్లో ఎయిర్ ఇండియా వైఫై సేవలుంటాయని తెలిపింది. పరిచయ కాలంలోభాగంగా దేశీయ సర్వీసుల్లో వైఫై సేవలు కాంప్లిమెంటరీ సేవలుగా అందిస్తారు. ప్రయాణీకులు విమానంలో ఉంటే ఒకటికంటే ఎక్కువ పరికరాలతో ఇంటర్నెట్‌తో కనెక్ట్ కావచ్చు. నెట్‌బ్రౌజింగ్; సోషల్‌మీడియా చాటింగ్ చేయవచ్చు. బంధు మిత్రులకు టెక్స్ట్ మెసేజ్‌లు పంపించవచ్చని ఎయిర్‌ఇండియా వెల్లడించింది.

# భారత్-పాకిస్థాన్ మధ్య ఖైదీల అప్పగింతకు సంప్రదింపులు

**న్యూఢిల్లీ, జనవరి 1:** భారత్ పాకిస్థాన్‌లు రెండుదేశాలు కూడా ఖైదీలుగా చిక్కిన అమాయక పౌరులను విడిపించి పరస్పరం మార్చుకునేందుకు సంప్రదింపులు ప్రారంభించాయి. భారత్ మొత్తం 381 మంది పాక్‌లో ఖైదీలుగా ఉన్నారని, వారిలో 81 మంది మత్స్యకారులున్నట్లు తెలిపింది. అదే క్రమంలో పాకిస్థాన్‌కూడా 49 మంది ఖైదీలు, 217 మంది మత్స్యకారులు భారత్ జైళ్లలో ఉన్నట్లు వెల్లడించింది. తమ ఖైదీలు, మత్స్యకారులను సత్వరమే విడుదలకు సహకరించాలని భారత్ పాకిస్థాన్‌ను కోరింది. 2014నుంచి మొత్తం 2639 మంది మత్స్యకారులు, 71 మంది ఖైదీలను పాకిస్థాన్ భారత్‌కు అప్పగించింది. ద్వైవార్షిక పద్ధతిలో ఇలా పరస్పరం ఖైదీలను అప్పగించుకునే ప్రక్రియకు ఒప్పందం ఉంది. ఇప్పటికే భారత్ తమజాబితాను పాక్ విదేశాంగశాఖకు అందచేసింది. అలాగేపాకిస్థాన్‌కూడా 49 మంది పౌర ఖైదీలు, 217 మంది మత్స్యకారులు భారత్‌లో ఉన్నారని జాబితాను భారత్‌కు అంద చేసింది. మత్స్యకారులతోపాటు వారి పడవలు, ఆచూకీ గల్లంతయినట్లు చెపుతున్న రక్షణ సిబ్బంది వివరాలను కూడా అందించాలనికోరింది. ఇప్పటికే 183 మంది భారతజాతీయులు వారి శిక్షలను పూర్తిచేసుకున్నారని, అదనంగా భారత్ మరో 18 మంది భారత జాతీయులకు కాన్సులర్ కార్యాలయంతో సంప్రదించేందుకు వారిని అనుమతించాలని విజ్ఞప్తిచేసింది. వీరంతా ఇప్పటికీ పాక్ అధీనం లోనే ఉన్నారు. పాకిస్థాన్‌కూడా తమ ఖైదీల సంక్షేమం భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని కోరింది. భారత్ ఇప్పటికే వీరి పౌరసత్వ వివరాలను పరిశీలనచేస్తోంది. 76 మంది పాకిస్థానీలు ఖైదీలుగా ఉంటే మరికొందరు మత్స్యకారులు కూడా ఉన్నట్లు తెలిపింది. వారి జాతీయత ధృవీకరణ జరిగిన వెంటనే అప్పగింత కార్యక్రమం ప్రారంభం అవుతుంది. 2014 నుంచి 2639 మంది మత్స్యకారులు, 71 మంది పౌరులు కూడా పాకిస్థాన్‌నుంచి భారత్‌కు వచ్చేసారు. ప్రభుత్వం సంప్రదింపులు ఇతర చర్యల ద్వారానే వీరంతా రాగలిగారు. అలాగే 2023 సంవత్సరంలోనే 478 మంది మత్స్యకారులు, 13 మంది పౌర ఖైదీలను పాకిస్థాన్ భారత్‌కు అప్పగించింది.

2-1pg10.qxd:2-1pg10.qxd 01/01/01 8:57 AM Page 1



# రోహిత్, కోహ్లీలపై వేటు

## ఆస్ట్రేలియాతోనే ఆఖరి టెస్టు



**ఢిల్లీ:** అద్భుత బ్యా టింగ్‌తో జట్టును ముందుకు నడిపించాల్సిన ఈఇద్దరు అగ్రశేణి ఆటగాళ్లు వరుసగా విఫలమవడం, అదీ ఆస్ట్రేలియా వంటి కీలకమైన సిరీస్‌లో మరీ పేలవంగా ఆడటంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సిడ్నీలో జరగనున్న ఆఖరిదైన ఐదో టెస్టులో వారిని కొనసాగిస్తారా లేదా అనేది సందిగ్ధం నెలకొంది. భారత్ జట్టును తమ భుజస్కంధాలపై నడిపించిన ఇద్దరు బ్యాటింగ్ అతిరథుల టెస్ట్ క్రికెట్ జీవితానికి త్వరలో తెరపడే అవకాశం ఉంది. ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సిరీస్ లో కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీల బ్యాటింగ్ ప్రదర్శన చూస్తే అది నిజమే అనిపిస్తుంది. పెర్త్‌లో జగిన తొలి టెస్టులోని రెండో ఇన్నింగ్స్ సెంచరీతో అజేయంగా నిలిచిన 36 ఏళ్ళ కోహ్లీ, ఆ తర్వాత చెప్పుకో దగ్గ రీతిలో రాణించలేకపోయాడు. ఇక వ్యక్తిగత కారణాల వల్ల తొలి టెస్టుకి దూరమైన రోహిత్ శర్మ ఈ సిరీస్‌లో దారుణంగా విఫలమవుతున్నాడు. నిజానికి కోహ్లీ, రోహిత్ దశాబ్దానికిపైగా భారత బ్యాటింగ్‌ను తమ భుజాలపైమోస్తున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే ఈ ఇద్దరు సూపర్ స్టార్లు టెస్టుల్లో ఆడటం ఇక కష్టమే అనిపిస్తోంది. ఇక సోమవారం మెల్బోర్న్లో జరిగిన నాలుగో టెస్టులో ఓటమితో భారత్ వచ్చే ఏడాది లార్డ్స్‌లో జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అర్హత సాధించడం కష్టంగానేక నిపిస్తోంది. ఏదో అద్భుతం జరిగితేనే తప్ప ప్రపంచ టెస్ట్ ఛాంపి యన్‌షిప్ ఫైనల్స్‌కు భారత్ అర్హత సాధించడం దాదాపు లేనట్టే. నాలుగో టెస్టులో ఓటమితో భారత్ అవ కాశాలు దాదాపు మృగ్య మయ్యాయనే చెప్పాలి. ఈ నేపథ్యంలో రోహిత్, కోహ్లీలను జట్టులో కొనసాగించడం జట్టు మేనేజెమెంట్‌కు తలకు మించిన భారం కావచ్చు. కనీసం చివరి టెస్టులో విజయం సాధిస్తే, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అర్హత సాధించడానికి భారత్‌కి కొద్దిపాటి అవకాశమన్నా ఉంటుంది. మెల్‌బోర్న్లో రెండో ఇన్నింగ్స్ లో 40 బంతుల్లో 9 పరుగులు చేసిన రోహిత్, ఈ సిరీస్‌లో మొత్తం ఐదు ఇన్నింగ్స్‌లో 6.20 సగటుతో మొత్తం 31 పరుగులు మాత్రమే సాధించాడు. ఈ నేపథ్యంలో రోహిత్‌పై వేటు తప్పనిసరిగా కనిపిస్తోంది.

## మహిళల వన్డే ర్యాంక్‌ల్లో

# దీప్తి నం.5



**ఢిల్లీ:** టీమిండియా ఆఫ్‌స్పిన్నర్ దీప్తి శర్మ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) విమెన్స్ వన్డే ర్యాంక్‌ను మెరుగుపరుచుకుంది. ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకుల్లో దీప్తి 665 పాయింట్లతో ఒక స్థానం మెరుగుపరచుకుని ఐదో ర్యాంక్‌లో నిలిచింది. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్ల సిరీస్‌లో దీప్తి 8 వికెట్లు తీయడం ర్యాంక్ మెరుగుపరచుకునేందుకు దోహదం చేసింది. ఇక బ్యాటింగ్ విభాగంలో స్మృతి మంధాన 720 పాయింట్లతో గతంలో ఉన్న ర్యాంక్ కంటే ఒకటి కిందకు పడి మూడో స్థానంలో నిలిచింది. కాగా లారా వోల్‌వర్త్ 733 పాయింట్లు, చామిరి ఆటపట్టు 733 పాయింట్లుతో వరుసగా తొలి రెండు ర్యాంక్‌ల్లో ఉన్నారు. జెమీమా రొడ్రిగ్స్ 537 పాయింట్లతో 22వ ర్యాంక్‌లోకి దూసుకురాగా, రిచా ఘోష్ 448 పాయింట్లతో ఏడు స్థానాలు పైకి ఎగబాకి 41వ ర్యాంక్‌ను సాధించింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ మూడు స్థానాలు దిగజారి 13వ ర్యాంక్‌లో నిలిచింది.

## ఇయర్ ఆఫ్ ది బెస్ట్ ఉమెన్ క్రికెటర్స్..

# భారత్‌కు దక్కని చోటు

### నామినేషన్లను ప్రకటించిన ఐసిసి

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) 2024 సంవత్సరానికి సంబంధించి బెస్ట్ వుమెన్స్ క్రికెటర్స్ నామినేషన్ జాబితాను విడుదల చేసింది. అయితే, ఈ జాబితాలో ఒక్క ఇండియన్ వుమెన్ క్రికెటర్ సైతం చోటు దక్కించుకోలేకపోయింది. ఈ జాబితాలో శ్రీలంక కెప్టెన్ చమరి అటపట్టు, న్యూజిలాండ్ క్రికెటర్ అమేలియా కెర్, ఆస్ట్రేలియాకు చెందిన అన్నాబెల్ సదర్లాండ్, దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ పేర్లు ఉన్నాయి. కాగా టీమిండియా తరఫున స్మృతిమంధాన ఈఏడాది అత్యుత్తమ ప్రదర్శన కనబరి




చింది. అయినా బెస్ట్ ప్లేయర్‌గా అవార్డుకు నామినేట్ కాలేకపోయింది. శ్రీలంక కెప్టెన్ చమరి అటపట్టు చాలాకాలంగా బ్యాట్‌తో అద్భుతాలు చేస్తుందని ఐసీసీ పేర్కొంది. ఐసీసీ వుమెన్స్ ర్యాకింగ్స్ లో వన్డేలతోపాటు, టీ20ల్లోనూ బ్యాట్స్ వుమెన్, ఆల్ రౌండర్స్‌లో టాప్10 ప్లేయర్లలో చమరి కొనసాగుతున్నది. ఆమె ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో 1000 కంటే ఎక్కువ పరుగులు చేయడంతో పాటు, 30 వికెట్లు పడగొట్టింది. ఈ ఏడాది మహిళా క్రికెట్‌లో అత్యంత ప్రభావవంతమైన క్రీడాకారిణిగా చమరి తన స్థానాన్ని నిలుపుకున్నది. చమరి తొమ్మిది వన్డేల్లో 65.42 సగటుతో 458 పరుగులు చేసి, తొమ్మిది వికెట్లు పడగొట్టింది. 21 టీ20 ఇంటర్నేషనల్స్‌లో 720 పరుగులు చేసి.. 21 వికెట్లు తీసింది. అమేలియా కెర్ తన అద్భుతమైన ఆటతీరుతో ఇక న్యూజిలాండ్ వుమెన్స్ టీమ్‌ను టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలుపవడంతో కీలకపాత్ర పోషించింది. దక్షిణాఫ్రికా క్రికెటర్ లారా వోల్వార్డ్ వన్డేలతో పాటు, టీ20 ప్రపంచకప్‌లో అత్యధికంగా పనులు చేసి బెస్ట్ క్రికెటర్ అవార్డు రేసులో నిలిచింది. వోల్వార్డ్ 12 వన్డేల్లో 87.12 సగటుతో 697 పరుగులు చేసింది. అత్యధిక స్కోరు 184 నాటౌట్. మూడు టెస్టుల్లో 223 పరుగులు చేసింది. 9 టీ20 మ్యాచ్‌లలో 39.58 సగటుతో 673 పరుగులు చేయగా, బెస్ట్ స్కోర్ 102. అలాగే, ఆస్ట్రేలియా క్రికెటర్ అన్నాబెల్ సదర్లాండ్ సైతం అవార్డు రేసులో నిలిచింది. ఈ ఏడాది 12 వన్డేల్లో 369 పరుగులు, 13 వికెట్లు తీసి ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది.




# చెస్ ఛాంపియన్‌షిప్‌లో.. వైశాలికి కాంస్యం

### కోనేరు హంపికి చేజారిన అవకాశం

### క్వార్టర్స్‌కు చేరకుండానే వెనుకబడిన అర్జున్

**ఢిల్లీ:** భారత గ్రాండ్మాస్టర్ అర్ వైశాలి ఫిడ్లే వరల్డ్ బ్లిట్జ్ చెస్ చాంపియన్‌షిప్‌లో సత్తా చూపి కాంస్య పతకాన్ని సాధించింది. క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టిన అమె మహిళల విభాగంలో చైనాకు చెందిన జు జినార్‌తో బుధవారం న్యూయార్క్‌లో జరిగిన టోర్నీలో తలపడగా, 2,5-1,5 తేడాతో గెలిచింది. ఇక తొలి రోజు క్వాలిఫయింగ్ దశలో 11 గేమ్‌లలో కలిపి ఆమెకు మొత్తం 9.5 పాయింట్లతో అగ్ర స్థానంలో నిలిచింది. 8 గేముల్లో గెలిచిన వైశాలి 3 గేమ్‌లను డ్రా చేసుకుంది. తొలి నాలుగు గేమ్‌లను వరుసగా గెలుచుకొని 23 ఏళ్ల వైశాలి శుభారంభం చేసింది. ఐదో గేమ్‌లో ఆమెకు రష్యాకు చెందిన మాజీ బ్లిట్జ్ వరల్డ్ చాంపియన్ కేటరీనా లాగ్నోతో గట్టిపోటీ ఎదురైంది. హోరాహోరీ సమరం తర్వాత ఈ గేమ్ డ్రాగా ముగిసింది. ఆ తర్వాత వైశాలి వరుసగా ఆరు, ఏడు, ఎనిమిదో గేమ్‌ల్లో విజయాలు సొంతం చేసుకుంది. ఎనిమిదో రౌండ్లో ప్రస్తుత వరల్డ్ బ్లిట్జ్ చాంపియన్ వలెంటినా గునీనా (రష్యా) పైగెలవడం ఆమె ముందంజ వేయడంలో కీలకంగా మారింది. 9వ రౌండ్‌ను డ్రా గా ముగించుకున్న అనంతరం, 10వ గేమ్‌లో పొలినా షువలోవా (రష్యా)ను ఓడించడంతో వైశాలికి అగ్ర స్థానం ఖాయమైంది. దాంతో అమెరికాకు చెందిన కారిసా ఇపోత్ జరిగిన 11వ గేమ్‌ను చకచకా 9 ఎత్తుల్లోనే డ్రా చేసుకొని వైశాలి క్వాలిఫయింగ్ దశలో నంబర్ వన్‌గా నిలిచింది. కాగా వరల్డ్ ర్యాపిడ్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన కోనేరు హంపి నాకౌట్‌కు చేరలేకపోయింది. 11 రౌండ్ల తర్వాత మొత్తం 8 పాయింట్లతో ఆమె 9వ స్థానంతో ముగించింది. 8 గేమ్‌లను గెలిచిన హంపి మరో 3 గేమ్‌ల్లో పరాజయం పాలైంది. ఎనిమిదో రౌండ్‌లో మరో భారత ప్లేయర్ దివ్య దేశ్ముఖ్ చేతిలో అనూహ్యంగా ఓడటం హంపి అవకాశాలను దెబ్బ తీసింది. ఇతర భారత క్రీడాకారిణులు దివ్య దేశ్ముఖ్ (7 పాయింట్లు) 18వ ర్యాంక్‌లో, వంతిక అగర్వాల్ (7 పాయింట్లు) 19వ ర్యాంక్‌లో, ద్రోణవల్లి హారిక (7 పాయింట్లు) 22వ ర్యాంక్‌లో, నూతక్కి ప్రియాంక (5 పా యింట్లు) 70వ ర్యాంక్‌లో, పద్మిని రౌత్ (5 పాయింట్లు) 71వ ర్యాంక్‌లో, సాహితి వర్షిణి (4.5 పాయింట్లు) 76వ ర్యాంక్‌లో నిలిచారు. కాగా పురుషుల (ఓపెన్) విభాగంలో భారత ఆటగాళ్లలో ఎవరూ క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించలేకపోయారు. మొత్తం 13 రౌండ్ల తర్వాత భారత్ నుంచి అత్యుత్తమంగా ప్రజ్ఞానందమ 8.5 పాయింట్లతో 23వ స్థానంతో ముగించగా, రౌనక్ సాధ్వానికి 35వ స్థానం (8 పాయింట్లు) దక్కింది. ఇరిగేశి అర్జున్ 7 పాయింట్లు మాత్రమే సాధించి 64వ స్థానంతో సరిపెట్టుకున్నాడు. తొలి 5 గేమ్‌లో గెలిచి అగ్ర స్థానంతో ముందుకు దూసుకుపోయిన అర్జున్‌కు ఆ తర్వాత 5 రౌండ్లలో 2 ఓడి, 2 డ్రా చేసుకున్న అతను ఒకటే గేమ్ గెలవగలిగాడు. ఆఖరి 3 రౌండ్లలో వరుసగా అనీశ్ గిరి (నెదర్లాండ్స్), డెనిస్ లజావిక్ (రష్యా), కజీబెక్ నొగర్బెక్ (కజకిస్తాన్)ల చేతుల్లో ఓడటంతో రేసులో అర్జున్ పూర్తిగా వెనుకబడిపోయాడు.

## టెస్ట్ ర్యాంకింగ్స్‌లో

# బుమ్రాదే అగ్ర స్థానం

### 907 రేటింగ్ పాయింట్లతో భారత్ బౌలర్‌గా రికార్డు



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ టెస్టుర్యాకింగ్‌లో (ఐసీసీ) టీమిండియా పేసుగుర్రం జస్ప్రిత్ బుమ్రా సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్ట్ ర్యాంకింగ్స్ లో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన భారత బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. తాజాగావిడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్ లో బుమ్రా 907 రేటింగ్ పాయింట్లు సాధించి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. బుమ్రాకు ముందు అత్యధిక రేటింగ్ పాయింఉట్ల కలిగిన భారత్ బౌలర్‌గా రవిచంద్రన్ అశ్విన్ ఉన్నాడు. యాష్ 2016లో 904 రేటింగ్ పాయింట్లు సాధించాడు. తాజాగా బుమ్రా అశ్విన్ రికార్డును బద్దలు కొట్టి భారత్ తరఫున అల్ టైమ్ గ్రేట్ రికార్డును నెలకొల్పాడు. బుమ్రా తర్వాత స్థానంలో జోష్ హాజిల్ వుడ్ 843 పాయింట్లతో ఉన్నాడు. వీరిద్దరికి మధ్య 64 రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం ఉంది. వీరిద్దరి తర్వాత 837 పాయింట్లతో కమిన్స్, 832 పాయింట్లతో రబాడ, 803 పాయింట్లతో మార్కో జెన్సెన్, 782 పాయింట్లతో మ్యాట్ హెన్రీ, 772 పాయింట్లతో నాథన్ లియోన్, 768 పాయింట్లతో ప్రభాత్ జయసూర్య, 751 పాయింట్లతో నౌమన్ అలీ, 750 పాయింట్లతో రవీంద్ర జడేజా ఉన్నారు. ఇక మొత్తంగా టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన బౌలర్ల జాబితాలో ఇంగ్లండ్ సీమర్లు సిడ్నీ బార్న్స్ 932 పాయింట్లు, జార్జ్ లోమన్ 931 పాయింట్లు, పాక్ మాజీ పేసర్ ఇమ్రాన్ ఖాన్ 922 పాయింట్లు, శ్రీలంక స్పిన్ దిగ్గజం ముత్తయ్య మురళీధరన్ 920 పాయింట్లతో మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నారు. కాగా బ్యాటింగ్ విభాగంలో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన భారత్ బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ కొనసాగుతున్నాడు. గతంలో 937 పాయింట్లు సాధించి, భారత్ తరఫున ఏ ఇతర బ్యాటర్ ఇన్ని పాయింట్లు సాధించ లేదు. ఇక భారత్ స్టార్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ 4వ స్థానానికి ఎగబాకాడు. ఆస్ట్రేలియాతో నాలుగో టెస్టులో రెండు భారీ అర్థ సెంచరీలు చేసిన జైస్వాల్ తన రేటింగ్ పాయింట్లను 854కు పెంచుకున్నాడు. అలాగే ఇంగ్లండ్ స్టార్ జో రూట్ 895 పాయింట్లతో నంబర్ వన్ టెస్ట్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. 876 పాయింట్లతో హ్యారీ బ్రూక్, 867 పాయింట్లతో కేన్ విలియమ్సన్, 780 పాయింట్లతో జైస్వాల్, ట్రవిస్ హెడ్ టాప్-5 టెస్ట్ బ్యాటర్లుగ ఖకొనసాగుతున్నారు.

# వాణిజ్యం

# కొత్త యేడాది లాభాలతో బోణీ



**ముంబై, జనవరి 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు 2025 జనవరి 1న మంచి లాభాలు నమోదు చేశాయి. ముంబై స్టాక్ ఎక్స్ఛేంజీ సూచి సెన్సెక్స్ 368 పాయింట్లు పెరిగి 78,507.41 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచి నిఫ్టీ 98 పాయింట్లు పుంజుకొని 23,742.90 వద్ద సెషన్ ముగించింది. ఈక్రమంలోనే ప్రముఖ రియాల్టీ స్టాక్ ప్రోజోన్ రియాల్టీ లిమిటెడ్ ఇన్వెస్టర్లకు కాసుల పంట పండించింది. ఒక్క సెషన్లోనే 20 శాతం దూసుకెళ్లింది. ముందటి సెషన్లో అంటే 2024, డిసెంబర్ 31న రూ.27.71 వద్ద ముగియగా బుధవారం మంచి లాభాలతోనే రూ.29.85 వద్ద ఓపెన్అయింది. తర్వాత కాసేపటికే 20శాతం అప్పర్ సర్క్యూట్ కొట్టింది. చివరకు 19.99 శాతం లాభంతో రూ.33.25 వద్ద సెషన్ ముగించింది. ఇక కంపెనీ మార్కెట్ విలువ ఈ క్రమంలోనే రూ. 507.40 కోట్లకు చేరింది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 44.80 వద్ద ఉండగా.. 52 వారాల కనిష్టధర రూ.20.91గా ఉంది. కంపెనీ ఇప్పుడు చేసిన ఒక్క ప్రకటనతోనే భారీగా దూసుకెళ్లింది. దాదాపు 3.96 కోట్ల ఈక్విటీ షేర్లను ఓపెన్ ఆఫర్లో కొనుగోలు చేసేందుకు ప్రకటించింది. కంపెనీ మొత్తం ఈక్విటీలో ఇది 26 శాతం వాటాకు సమానం. ఇక్కడ ఒక్కో షేరు ధరను రూ. 25గా ప్రకటించింది. ఇక ఇందులో భాగంగా మొత్తం రూ. 99.19 కోట్లు వస్తాయని తెలుస్తోంది. అయితే ఈ స్టాక్ ఇప్పటికీ 52 వారాల గరిష్ట ధర అయిన రూ.44.90కి 26 శాతం దూరంలోనే ఉంది. 2024 ఫిబ్రవరిలో ఇలా ఆల్ టైమ్ హైని తాకిందని చెప్పొచ్చు. ఇక గత 5 రోజుల్లో ఈ షేరు 32 శాతం పుంజుకుంది. నెల రోజుల్లో 37 శాతం పుంజుకుంది. 6 నెలల్లో చూస్తే 10 శాతానికిపైగా పెరిగింది. ఏడాదిలో చూస్తే ఒక శాతానికిపైగా పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరం సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఈ కంపెనీ రూ.1.33 కోట్ల నికర నష్టం ప్రకటించింది. ఇక ఇదే అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ.1.39 కోట్ల లాభం ఉండేది.

## అదానీ స్మార్ట్ మీటర్ల ప్రాజెక్ట్ రద్దు




**చెన్నై, జనవరి 1:** అదానీ గ్రూప్‌నకు తమిళ నాడు ప్రభుత్వం షాకిచ్చింది. స్మార్ట్‌మీటర్ల కొనుగోలుకు సంబంధించిన గ్లోబల్ టెండర్లను రద్దు చేసింది. అందరికంటే తక్కువ ధరకు అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ కోట్ చేసినప్పటికీ, అధిక ధర ఉందన్న కారణంతో టెండర్లను తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ ఈ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే కొత్త టెండరును ఆహ్వానించనున్నారు. చెన్నై సహా తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టుతో పాటు ఎనిమిదిలో ప్యాకేజీ1లో భాగంగా 82 లక్షల స్మార్ట్ మీటర్ల కొనుగోలుకు టెండరు ఆహ్వానించారు. సెంటర్ ఫండెడ్ రివామ్స్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ పథకం కింద రూ.18వేల కోట్లతో డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఓన్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో స్మార్ట్ మీటర్లను టార్గెట్లో ఏర్పాటు చేయనుంది. ఏప్రిల్, ఆగస్టులో టెండర్లు ఆహ్వానించగా.. ఏఈఎస్ఎల్ తక్కువధరతో టెండరు వేసింది. ధర తగ్గింపుపై ఏఈఎస్ఎల్ సంస్థతో మంతనాలు కూడా జరిగాయి. సంస్థ ఆమోద యోగ్యంగా లేకపోవడంతో టెండరును రద్దు చేసింది. మొదటి ప్యాకేజీతో ఇతర మూడు ప్యాకేజీల టెండరు రద్దుచేశారు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాల విషయంలో అదానీ గ్రూప్ గౌతమ్అదానీపై ఆరోపణలు వచ్చినవేళ తమిళనాడు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ ఖండించింది.

## అమల్లోకి వచ్చిన మార్పులు ఇవే..

**న్యూఢిల్లీ, జనవరి 1:** విధానాల మెరుగుదల, సేవలవిస్తరణ, సులభతరం చేయడంలో భాగంగా పలు ప్రభుత్వ విభాగాలు చేపట్టిన ఆర్థిక సంబంధమైన కొన్ని మార్పులు (జనవరి 1, 2025) నుంచి అమల్లోకి వచ్చాయి. సామాన్యుల నుంచి పన్ను చెల్లింపుదార్ల వరకు ప్రభావితం కానున్న ఆ రూల్స్‌పై అవగాహన పొందడం ప్రయోజనకరం. మరి, ఆ వివరాలు మీరూ తెలుసుకోండి. **ఈపీఎఫ్‌వో కొత్త రూల్** కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థలో (సీపీపీఎస్) భాగంగా పెన్షన్ ఉపసంహరణను ఈపీఎఫ్‌వో క్రమబద్ధీకరించిది. దీంతో, పెన్షన్ ఉపసంహరణ మరింత సులభంగా మారింది. పెన్షనర్లు ఇకపై దేశంలోని ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్‌ను ఉపసంహరించుకోవచ్చు. అదనపు ధ్రువీకరణ ఇబ్బందులు కూడా తొలగిపోనున్నాయి. మరోవైపు, ఈపీఎఫ్‌వో త్వరలోనే ఏటీఎం కార్డులను జారీ చేయనుంది. ఈ విధానం అందుబాటులోకి వస్తే ఈపీఎఫ్‌వో చందాదారులు 24 గంటలపాటు డబ్బును విత్‌డ్రా చేసుకునే అవకాశం దక్కుతుంది. అంతేకాదు, ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్ పరిమితిని కూడా ప్రభుత్వం ఈ ఏడాది తొలగించే అవకాశాలు ఉన్నాయి. **జీఎస్టీ విధానంలో కీలక మార్పులు** జీఎస్టీ పోర్టల్‌లో మెరుగైన భద్రత కోసం పన్ను చెల్లింపుదారులు జనవరి 1 నుంచి మల్టీఫ్యాక్టర్ అథెంటికేషన్‌ను పాటించడం తప్పనిసరి అని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. మరోవైపు, 180 రోజుల కంటే పాత బేస్ డాక్యుమెంట్లకు ఈవే బిల్లులు (ఈడబ్ల్యూబీలు) జనరేట్ కావు. **ఫీచర్ ఫోన్లలో యూపీఐ పేమెంట్స్ పరిమితి పెంపు** యూపీఐ 123పే ద్వారా ఫీచర్ ఫోన్లలో పేమెంట్లు చేస్తున్నవారు రోజుకు గరిష్ఠంగా రూ.10,000వరకు చెల్లింపులు చేసుకోవచ్చు. ఇందుకుఅనుగుణంగా మునుపటి రూ.5,000 పరిమితిని ఆర్బీఐ పెంచింది. ఇటీవలే సర్క్యులర్‌ను కూడా జారీ చేసింది. **రూ.2 లక్షల వరకు హామీ లేని రైతు రుణం** దేశంలోని రైతులు ఇకపై రూ.2లక్షల వరకు హామీలేని బ్యాంక్ రుణాన్ని పొందవచ్చు. ఈ మేరకు మునుపటి రూ.1.60 లక్షల పరిమితిని ఆర్బీఐ పెంచింది. ఈ కొత్తనిబంధన రైతులకు మరింత ఉపశమనం కల్పించనుంది. రైతుపెట్టుబడికి ఈవిధానం మరింత దోహదపడనుంది. **హెచ్1బీ వీసా ప్రక్రియలో మార్పులు** భారతదేశంలోని నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా దరఖాస్తుదారులు తమ వీసా అపాయింట్‌మెంట్‌ను ఉచిత రీషెడ్యూల్ చేసుకోవచ్చు. అయితే, రెండవ సారి రీషెడ్యూల్ చేయాలనుకుంటే కొత్త దరఖాస్తుతో పాటు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం ఉంటుంది. అపాయింట్‌మెంట్ షెడ్యూలింగ్ ప్రక్రియను సజావుగా కొనసాగించేందుకు ఈ విధానాన్ని తీసుకొచ్చారు. మరోవైపు, జనవరి 17నుంచి హెచ్1 వీసా ప్రక్రియ అప్‌డేట్ కానుంది.




## ఈజ్‌మై ట్రిప్ సిఇఒ నిశాంత్ పిట్టి గుడ్‌బై




**ముంబై, డిసెంబరు 1:** దేశీయ ప్రయాణ సంస్థ ఈజ్ మైట్రిప్ మాతృసంస్థ అయిన ఈజ్ మై ట్రిప్ ప్లానర్స్ లిమిటెడ్ సీఈఓ నిశాంత్ పిట్టి తన పదవికి రాజీనామా చేశారు. కో- ప్రమోటర్లలో ఒకరైన నిశాంత్.. వ్యక్తిగత కారణాల రీత్యా జనవరి 1 పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు (జనవరి 1) రాజీనామా చేశారు. దీంతో తన సోదరుడు రికాంత్ పిట్టిని సీఈఓగా కంపెనీ నియమించింది. ఈ విషయాన్ని తన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ సంస్థలో ప్రదర్శించింది. నిశాంత్ పిట్టి 2008లో కంపెనీ బోర్డులో చేరారు. గతేడాది మేలో ఐదేళ్ల కాలానికిగానూ ఆయన్ని తిరిగి బోర్డులోకి తీసుకున్నారు. పిట్టి డిసెంబరు 31న 1.4 శాతం వాటాను ఓపెన్ మార్కెట్ ద్వారా విక్రయించారు. వాటాను తగ్గించుకున్న మరుసటి రోజే పదవికి రాజీనామా చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు నష్టాల్లో జారుకున్నాయి. ప్రస్తుతం కంపెనీ షేర్ విలువ 15.77రూపాయలుగా ట్రేడయింది.

## దిగివచ్చిన వంట గ్యాస్ ధరలు

**ముంబై, జనవరి 1:** వంటింటి మహిళలకు కొత్త ఏడాది 2025 మొదటి రోజున కేంద్ర ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. దీంతో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర ఇప్పుడు తగ్గింది. ఏంటంటే ప్రభుత్వ చమురు కంపెనీలు జనవరి 1 తేదీ నుంచి ఎల్పీజీ సిలిండర్ల ధరలను రూ.14.50 తగ్గించాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో ఎల్పీజీ సిలిండర్ కొత్త ధర రూ.1818.50 నుంచి రూ.1804కి చేరింది. అయితే డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్ల ధరలో ఎలాంటి మార్పు లేదు. తక్కువ ధరకే ఎల్పీజీ సిలిండర్ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రతి నెలా ఒకటో తేదీన 19 కిలోల ఎల్పిజి సిలిండర్ల ధరలను సమీక్షించి కొత్త ధరను ప్రకటిస్తాయి. అలాగే కొత్త సంవత్సరం సందర్భంగా గ్యాస్ కస్టమర్లకు రిలీఫ్ ఇస్తూ ఆయిల్ కంపెనీలు 19 కిలోల ఎల్పిజి సిలిండర్ల ధరలను తగ్గించాలని నిర్ణయించాయి. దింతో 1 జనవరి 2025 నుండి ఢిల్లీలో 19 కిలోల ఎల్పిజి సిలిండర్ రీఫిల్ ధర ఇప్పుడు రూ. 1804, అయితే అంతకుముందు మీరు రూ. 1818.50 చెల్లించాల్సి ఉండేది. కోల్‌కతాలో కూడా ధరలు తగ్గి రూ.1911కి చేరాయి, దీనికి ముందుగా రూ.1927గా ఉంది. దేశ రాజధాని ముంబైలో సిలిండర్ ధర రూ.1756 కి తగ్గింది, ఇంతకుముందుగా రూ.1771గా ఉండేది. చెన్నైలో సిలిండర్ ధర రూ. 1966 చేరింది, దీనికి ముందు మీరు రూ.1980.50గా ఉంది. బీహార్ రాజధాని పాట్నాలో 19 కిలోల ఎల్పిజి సిలిండర్ ధర రూ.2095. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో రూ.1925, నోయిడా అంటే గౌతమ్‌బుద్ధనగర్‌లో రూ.1802.50 చెల్లించాల్సి ఉంటుంది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో 19 కిలోల ఎల్పిజి సిలిండర్ ను ధర రూ.2073, జార్ఖండ్ రాజధాని రాంచీలో రూ. 1962.50. హైదరాబాద్‌లో దేశీయ ఎల్పిజి (14.2 కిలోలు) ధర రూ.855.00గా ఉంది. కమర్షియల్ 19 కేజీల సిలిండర్ ధర రూ.16 తగ్గి రూ.2,028గా ఉంది. ఇప్పుడు హోటల్ రెస్టారెంట్లలో ఫుడ్ తింటే మీజేబుపై బిల్లు భారంగా ఉండదు.



## యూరప్‌కు ఆగిన గ్యాస్ ఎగుమతులు

**మాస్కో, జనవరి 1:** రష్యా నుంచి ఉక్రెయిన్ మీదుగా యూరప్‌కు పైప్‌లైన్ ద్వారా జరిగే సహజవాయువు (నేచురల్ గ్యాస్) ఎగుమతులు కొత్త సంవత్సరం వేళ నిలిచి పోయాయి. రష్యా, ఉక్రెయిన్ల మధ్య ప్రస్తుతం యుద్ధం జరుగుతుండడంతో రెండు దేశాల మధ్య కొత్త ఒప్పందం కుదరలేదు. ఐదు సంవత్సరాల గ్యాస్ సరఫరా ఒప్పంద కాలపరిమితి బుధవారం (జనవరి1) ఉదయం ముగిసింది. దీంతో రష్యాఉక్రెయిన్ రూట్‌లో గ్యాస్ ఎగుమతులు నిలిచిపోయాయి. రష్యా నుంచి మా దేశం ద్వారా యూరప్కు సహజవాయువు సరఫరాను ఆపివేశాం. దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాం. దీనితో రష్యాకు భారీ నష్టం రావచ్చు. అయినా రష్యా గ్యాస్ వాడకాన్ని చాలా వరకు యూరప్ దేశాలు తగ్గించాయి అని ఉక్రెయిన్ ఇంధన శాఖ మంత్రి తెలిపారు. అయితే రష్యా యూరప్‌లోని తన మిగిలిన కస్టమర్లకు టర్కీ మీదుగా పైప్లైన ద్వారా గ్యాస్ ఎగుమతులు కొనసాగుతున్నాయి. గ్యాస్ సరఫరా నిలిపివేయడం వల్ల ఉక్రెయిన్‌కు ఏడాదికి రూ.7వేల కోట్ల వరకు పైప్‌లైన్ ఫీజు నష్టం రానుండగా రష్యాకు రూ.45వేల కోట్ల వరకు నష్టం రావచ్చని అంచనా వేస్తున్నారు. 2022 ఫిబ్రవరి నుంచి రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14